RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 91, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 05 - జూలై - 2025 , వెల రూ.5/-

## పుణేలో 'ఆపరేషన్ సిందూర్'ను గుర్తుచేసిన కేంద్ర హోంమంత్రి

పూణెలో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో మాట్లాడిన అమిత్ షా

'ఆపరేషన్ సిందూర్'తో దేశ సత్తా చాటామన్న హోంమంత్రి



పహల్గామ్ దాడికి ప్రతీకారంగా పాక్ ఉగ్రశిబిరాల ధ్వంసం

దేశ రక్షణలో ప్రభుత్వ నిబద్ధతకు ఇదే నిదర్శనమని వ్యాఖ్య

పీష్వా బాజీరావ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అమిత్ షా

## నౌకాదళ చరిత్రలో నారీశక్తి.. తొలి మహిళా ఫైటర్ పైలట్‌గా ఆస్థా పూనియా



భారత నౌకాదళంలో ఫైటర్ పైలట్‌గా శిక్షణ పొందిన తొలి మహిళగా ఆస్థా పూనియా ఐఎన్ఎస్ డేగాలో విజయవంతంగా శిక్షణ పూర్తి

## కమలం పార్టీకి మహిళా సారథి.. రేసులో పురందేశ్వరి, నిర్మల!

బీజేపీ జాతీయ అధ్యక్ష పదవికి తొలిసారి మహిళను నియమించే అవకాశం

రేసులో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, పురందేశ్వరి, వానతి శ్రీనివాసన్



మహిళా నేతృత్వానికి ఆర్ఎస్ఎస్ సానుకూలం!

జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో కొత్త అధ్యక్షుడిపై కసరత్తు



## ఎప్పటికైనా సీఎం అవుతా... బీఆర్ఎస్ లో అవమానాలు ఎదుర్కొంటున్నా: కవిత

- ★ కొత్త పార్టీ పెట్టేది లేదు, బీఆర్ఎస్ తనదేనని కవిత స్పష్టీకరణ
- ★ కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలను ఏరివేస్తేనే పార్టీకి మనుగడ అని వ్యాఖ్య
- ★ కేటీఆర్‌తో రాజకీయంగా కొంత గ్యాప్ వచ్చిందన్న కవిత

## ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి

- ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని జగన్ ఆరోపణ
- గుంటూరు జిల్లా దళిత సర్పంచ్‌పై దాడిని ప్రస్తావించిన జగన్
- వైసీపీ శ్రేణులపై పథకం ప్రకారమే దాడులు జరుగుతున్నాయని వ్యాఖ్య
- సీఎం చంద్రబాబుకు పదవిలో కొనసాగే అర్హత లేదంటూ విమర్శ

వివరాలు 2లో..



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులకు, సాధారణ పౌరులకు రక్షణ కరువైందని, ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడలేని ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేదని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. "ఏపీలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది. రెడ్‌బుక్, పొలిటికల్ గవర్నన్స్‌లతో

# మేం మద్దతిచ్చినా..

# పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మోదీ ఆపేశారు

- ★ హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభ
- ★ ప్రధాని మోదీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు
- ★ మణిపూర్‌కు వెళ్లని ప్రధాని 42 దేశాలు తిరిగారని ఎద్దేవా
- ★ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకుంటోందని వెల్లడి
- ★ దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని స్పష్టీకరణ



- ★ దేశం కోసం గాంధీ కుటుంబం ప్రాణత్యాగం చేసిందని గుర్తుచేశారు

హైదరాబాద్: ఆపరేషన్ సిందూర్‌కు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిందని, అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మధ్యలోనే నిలిపివేశారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. పాకిస్థాన్‌తో యుద్ధానికి తాము మద్దతు ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 'కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఖర్గే ప్రసంగిస్తూ, ఇప్పటివరకు 42 దేశాల్లో పర్యటించిన ప్రధానమంత్రికి మంటల్లో కాలుతున్న మణిపూర్‌ను సందర్శించడానికి సమయం లేకపోవడం విచారకరమని అన్నారు. మణిపూర్ మన దేశంలో భాగం కాదా అని ప్రశ్నించిన ఆయన, అక్కడి ప్రజల బాధలను విన్న తర్వాతనే విదేశీ వ్యవహారాలపై దృష్టి సారించాలని మోదీకి సూచించారు. గతంలో అమెరికా బెదిరించినా ఇందిరా గాంధీ భయపడలేదని, కానీ ట్రంప్ ఫోన్ చేయగానే పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మోదీ ఆపేశారని ఖర్గే ఆరోపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణ త్యాగం చేశారని,

## అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది: రాజ్‌నాథ్ సింగ్

- అల్లూరి జయంతి వేడుకల్లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- హనుమంతుడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామని వెల్లడి
- పాకిస్థాన్‌కు, ప్రపంచానికి మన బలమేంటో తెలిసిందన్న కేంద్ర మంత్రి



ఢిల్లీ: హనుమంతుడి స్ఫూర్తితోనే పాకిస్థాన్‌పై 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్‌తో పాటు యావత్ ప్రపంచానికి భారత్ బలమేంటో స్పష్టంగా చూపించామని ఆయన అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల సందర్భంగా



## తమిళనాట సీఎం అభ్యర్థిగా హీరో విజయ్

విజయ్ ని సీఎం అభ్యర్థిగా ఎంపిక చేసిన తమిళగ వెట్రి కళగం పార్టీ

తమ పార్టీదే గెలుపంటూ పార్టీ నేతల ధీమా

ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్న విజయ్

## యశోద ఆసుపత్రిలో కేసీఆర్.. ఆరోగ్యంపై కేటీఆర్ కీలక ప్రకటన



- అస్వస్థతతో యశోద ఆసుపత్రిలో చేరిన మాజీ సీఎం కేసీఆర్
- ఆరోగ్యం నిలకడగానే ఉందని వెల్లడించిన వైద్యులు
- అధిక షుగర్, తక్కువ సోడియం స్థాయిలు ఉన్నట్టు నిర్ధారణ
- కొన్ని రోజుల పాటు ఆసుపత్రిలోనే వైద్యుల పర్యవేక్షణ
- ఆందోళన చెందవద్దని 'ఎక్స్' వేదికగా తెలిపిన కేటీఆర్

## 'ఈ ప్రభుత్వంలో అసలు పవన్‌కు భాగస్వామ్యం ఉందా?'



తాడేపల్లి : డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న పవన్ కళ్యాణ్‌కు హెలికాప్టర్‌లో సీటు, స్పెషల్ ఫ్లైట్ తప్ప ఈ ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉందా? అని ప్రశ్నించారు మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు. జగన్‌ని అధికారంలోకి రానివ్వనని చెప్పడం కన్నా.. చంద్రబాబును మోస్తూ ఉంటానని చెప్తే మంచిదని అంబటి రాంబాబు చురకలంటిచారు. జగన? మళ్లీ అధికారంలోకి వస్తాడని చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు భయం పట్టుకుందని విమర్శించారు.






## భూ సమస్యలపై చంద్రబాబు ఆగ్రహం.. రెవెన్యూ శాఖ పనితీరుపై అసంతృప్తి

రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష

అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం

గత ప్రభుత్వం వల్లే భూ వివాదాలు పెరిగాయని విమర్శ

తహసీల్దార్ కార్యాలయాల్లో అర్జీల పెండింగ్‌పై సీరియస్

శాఖలో భారీ మార్పులు, టెక్నాలజీ వాడకంపై దృష్టి

అమరావతి: రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ సమస్యల పరిష్కారంలో

# 2029లో అధికారంలోకి ఎలా వస్తారో మేమూ చూస్తాం"

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 2.0 చూపిస్తున్నారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర అభివృద్ధి, సనాతన ధర్మం అంటూ ఆ విషయాల పైనే ఎక్కువ ఫోకస్ పెట్టిన పవన్..ఇప్పుడు రూట్ మార్చినట్టు కనిపిస్తుంది. ఓ వైపు రాజకీయాలు.. మరోవైపు ఫినిష్ చేయాల్సిన సినిమాలతో బిజీగా ఉన్నారు. అయితే ఛాన్స్ దొరికినప్పుడు మాత్రం తగ్గేదే లే అంటూ వైసీపీపై నిప్పులు చెరుగుతున్నారు.

పుష్ప డైలాగ్స్ ఇష్యూ..

అంతకు ముందు పుష్ప 2 సినిమాలోని డైలాగ్ విషయంలో జగన్ చేసిన వ్యాఖ్యల పట్ల పవన్ తీవ్రంగా స్పందించారు. సినిమాలో చెప్పే డైలాగులు సినిమా హాలు వరకే బాగుంటాయని.. వాటిని అనుసరిస్తామంటే ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. ఎవరైనా చట్టం, నియమ నిబంధనలను పాటించాల్సిందేనని హెచ్చరించారు. అలానే ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాల్సిందేనని చెప్పారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని.. ఇప్పటికే పోలీసులకు తగిన దిశానిర్దేశం ఇచ్చామని అన్నారు. జగన్ వ్యాఖ్యల వెనుక దాగి ఉన్న రాజకీయ ఉద్దేశం ఏమిటో ప్రజలు గుర్తించాలని పవన్ పేర్కొన్నారు. అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమేనని.. అసాంఘిక



శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమేనని.. ఇది ఎవ్వరూ మరచిపోవద్దని పవన్ అన్నారు. చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తామని బహిరంగంగా ప్రదర్శనలు చేసేవారిని కట్టడి చేయాలని పవన్ పిలుపునిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని వదిలిపెట్టమని.. అలాంటి వారిపై కచ్చితంగా రౌడీ షీట్లు తెరుస్తామని స్పష్టం చేశారు. ఇక ఇప్పుడు.. ప్రకాశం జిల్లా నరసింహపురంలో రూ.1,290 కోట్లతో ఏర్పాటు చేయనున్న రక్షిత తాగునీటి పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సగటు మనిషిని భయపెట్టడం వల్లే వైసీపీకి ఈ పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వైసీపీ పాలనపై పవన్ కళ్యాణ్ విమర్శలు :

2029లో అధికారంలోకి వస్తే మా అంతు చూస్తామని వైసీపీ నేతలు అంటున్నారు. మీరు అధికారంలోకి రావాలి కదా? ఎలా అధికారంలోకి వస్తారో మేమూ చూస్తాం" అని పవన్ సవాల్ విసిరారు. తనకు వ్యక్తిగతంగా ఎవరిపైనా కక్ష లేదని, అయితే గత ప్రభుత్వం రౌడీయిజం, గూండాయిజంతో ప్రజలను భయపెట్టి వేధించిందని ఆరోపించారు. మంచినీరు అందించాలన్న ధ్యాస కూడా గత పాలకులకు లేదని ఆయన విమర్శించారు. అయితే గత పాలకులకు రౌడీయిజం, గుండాయిజం చేయాలనే భావన ఉంది. రౌడీలకు, గుండాలకు భయపడితే మనం రాజకీయాలు చేయలేము. మీకు 151 సీట్లు వచ్చి.. నేను రెండుచోట్ల ఓడిపోయినప్పుడే కదా మిమ్మల్ని ఎదుర్కొంది. మీలాంటి వాళ్ళని తట్టుకోవాలంటే.. నా గుండెల్లో ఎంత దమ్ము ఉండాలి, రక్తంలో ఎంత వేడి ఉండాలి. నేను సినిమా నుంచి వచ్చిన వాడినే కానీ.. సినిమా డైలాగులు చెప్పను. కుతికలు కోసేస్తాం... మెడకాయలు కోసేస్తాం అంటే మేమైనా చొక్కా విప్పి చూపిస్తామా. తాటాకు చప్పుళ్ళకి మేం భయపడమని ఫైర్ అయ్యారు. సినిమాలో డైలాగులు చెప్పడానికి కూడా ఇబ్బంది పడుతుంటా. సింహం గడ్డం గీసుకుంది..

# మోదీయే నాకు స్ఫూర్తి... ఐటీ దిగ్గజ సంస్థలకు బంపర్ ఆఫర్

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని లోకేశ్ అన్నారు. ఇందులో భాగంగా, ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ కాగ్నిజెంట్‌కు కేవలం ఒక్క రూపాయి లీజుపై 21.31 ఎకరాల భూమిని కేటాయించామని తెలిపారు. ఈ సంస్థ విశాఖపట్నంలో రూ. 1,582.98 కోట్ల పెట్టుబడితో క్యాంపస్ ఏర్పాటు చేసి, 8,000 ఉద్యోగాలు కల్పించనుంది. అదేవిధంగా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)కు కేవలం 99 పైసలకే 21.16 ఎకరాలు కేటాయించగా, ఆ సంస్థ రూ. 1,370 కోట్ల పెట్టుబడితో 12,000 ఉద్యోగాలు సృష్టించనుందని వివరించారు. ప్రపంచంలోని టాప్ 100 ఐటీ కంపెనీలకు సైతం ఈ ఆఫర్ వర్తిస్తుందని, ఇది రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

మూడు రాజధానులపై స్పష్టత

గత ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు రాజధానుల ప్రణాళికపై మంత్రి లోకేశ్ స్పష్టత ఇచ్చారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు మూడు రాజధానుల విధానానికి వ్యతిరేకమని ఆయన అన్నారు. ముఖ్యంగా విశాఖపట్నం ప్రాంతంలో వైఎస్సార్సీపీ ఒక్క



సీటు కూడా గెలవకపోవడమే ఇందుకు నిదర్శనమని, ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. విశాఖను ఐటీ హబ్‌గా, గ్లోబల్ కెమికల్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు, కొత్త విమానాశ్రయం, దేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

పొరుగు రాష్ట్రాలతో సఖ్యతకే ప్రాధాన్యం

తెలంగాణతో నీటి వివాదాలపైనా లోకేశ్ మాట్లాడారు. తమ ప్రభుత్వం తెలంగాణ నుంచి ఏదీ దొంగిలించడానికి రాలేదని, రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని స్పష్టం చేశారు. నీటి వృధాను అరికట్టి, ప్రతి చుక్కను సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టులు నిర్మించడం ముఖ్యమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏపీకి ఎలాంటి అభ్యంతరం లేదని పునరుద్ఘాటించారు.

'రెడ్ బుక్'.. దోషులపై కఠిన చర్యలు

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై తన వద్ద ఉన్న 'రెడ్ బుక్' గురించి లోకేశ్ ప్రస్తావించారు. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులను ఇప్పటికే సస్పెండ్ చేశామని, దోషులు ఎవరైనా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సిందేనని హెచ్చరించారు. కాకినాడ పోర్టు వంటి ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకోవడం, భూకబ్జాలు వంటి ఉదంతాలను ఆయన ఉదహరించారు. తమ పార్టీ ఎన్నడూ వ్యక్తిగత దూషణలకు పాల్పడలేదని, కానీ జగన్ రెడ్డి మాత్రం హింసను ప్రోత్సహించారని ఆరోపించారు. అందుకే ప్రజలు 2024 ఎన్నికల్లో తమకు 94 శాతం సీట్లు ఇచ్చి, జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేశారని లోకేశ్ వ్యాఖ్యానించారు.

## పుణేలో 'ఆపరేషన్ సిందూర్'ను గుర్తుచేసిన కేంద్ర హోంమంత్రి

ఢిల్లీ: దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం, భారత సాయుధ దళాలు ఎంత నిబద్ధతతో ఉన్నాయో చెప్పడానికి 'ఆపరేషన్ సిందూర్' ఒక గొప్ప ఉదాహరణ అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను మన సైన్యం ధ్వంసం చేసిందని ఆయన గుర్తు చేశారు. పుణెలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ)లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఎన్‌డీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పీష్వా బాజీరావ్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, సైనిక నాయకత్వాన్ని తీర్చిదిద్దే ఎన్‌డీఏ ప్రాంగణంలో పీష్వా బాజీరావ్ స్మారకాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సముచితమని అభిప్రాయపడ్డారు. "భారత స్వాతంత్ర్య సంగ్రామం ఛత్రపతి శివాజీ మహారాజ్‌తో ప్రారంభమైంది. ఆ పోరాట స్ఫూర్తిని పీష్వాలు మరో వందేళ్లపాటు ముందుకు నడిపించారు. వారు లేకపోయి ఉంటే మన దేశ ప్రాథమిక స్వరూపం నిలిచిపోయేదే కాదు" అని అమిత్ షా పేర్కొన్నారు. కేవలం 40 ఏళ్ల వయసులోనే బాజీరావ్ ఎవరూ సాధించలేని విధంగా చరిత్ర సృష్టించారని ఆయన కొనియాడారు. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా నగరంలో జైరాజ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్‌ను కూడా ప్రారంభించారు.

## నౌకాదళ చరిత్రలో నారీశక్తి.. తొలి మహిళా ఫైటర్ పైలట్‌గా ఆస్థా పూనియా

ఢిల్లీ: భారత నౌకాదళ చరిత్రలో ఓ సరికొత్త అధ్యాయం లిఖితమైంది. సబ్ లెఫ్టినెంట్ ఆస్థా పూనియా, నేవీ ఫైటర్ పైలట్ గా శిక్షణ పొందిన మొట్టమొదటి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. లింగ సమానత్వం దిశగా నౌకాదళం వేసిన ఈ కీలక అడుగు, భవిష్యత్తులో మరింత మంది మహిళలు సాయుధ దళాల్లో ఉన్నత బాధ్యతలు చేపట్టేందుకు స్ఫూర్తినివ్వనుంది. ఐఎన్ఎస్ డేగాలో జులై 3న జరిగిన సెకండ్ బేసిక్ హాక్ కన్వర్షన్ కోర్సు స్నాతకోత్సవంలో ఆస్థా పూనియా ఈ అరుదైన ఘనతను సాధించారు. ఈ కార్యక్రమంలో ఆమె, లెఫ్టినెంట్ అతుల్ కుమార్ ధుల్‌తో కలిసి ఏసీఎన్ఎస్ (ఎయిర్), రియర్ అడ్మిరల్ జనక్ బేవలీ చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక 'వింగ్స్ ఆఫ్ గోల్డ్' పురస్కారాన్ని అందుకున్నారు. ఈ విషయాన్ని భారత నౌకాదళం ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఇప్పటికే మహిళా అధికారులు పైలట్లుగా, నేవల్ ఎయిర్ ఆపరేషన్స్ ఆఫీసర్లుగా హెలికాప్టర్లు, నిఘా విమానాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే, అత్యంత కీలకమైన ఫైటర్ స్ట్రీమ్‌లోకి ఓ మహిళా పైలట్‌ను తీసుకోవడం ఇదే ప్రథమం. 'నారీశక్తి'ని ప్రోత్సహిస్తూ, నౌకాదళ వైమానిక విభాగంలో (నేవల్ ఏవియేషన్) మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలనే నిబద్ధతకు ఈ చారిత్రక ఘట్టం నిదర్శనమని నేవీ పేర్కొంది. ఆస్థా పూనియా విజయం అడ్డంకులను అధిగమించి, ఓ నూతన శకానికి నాంది పలికిందని ప్రశంసించింది.

## కమలం పార్టీకి మహిళా సారథి.. రేసులో పురందేశ్వరి, నిర్మల!

ఢిల్లీ: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఒక చారిత్రక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. పార్టీ జాతీయ అధ్యక్ష పదవిని తొలిసారిగా ఒక మహిళకు అప్పగించేందుకు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ ప్రతిపాదనకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) కూడా మద్దతు తెలపడం ఈ వార్తకు మరింత బలాన్నిస్తోంది. ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం 2024 జూన్‌తో ముగిసిన నేపథ్యంలో, కొత్త అధ్యక్షుడి ఎంపికపై పార్టీలో విస్తృత స్థాయి చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పార్టీ అగ్రనాయకత్వం మహిళా నేత వైపే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ కీలక పదవి కోసం పలువురి పేర్లు పరిశీలనలో ఉండగా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆంధ్రప్రదేశ్ బీజేపీ మాజీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, తమిళనాడుకు చెందిన బీజేపీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వానతి శ్రీనివాసన్ ప్రధానంగా రేసులో ఉన్నట్లు ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. నిర్మలా సీతారామన్‌కు కేంద్ర మంత్రిగా, పార్టీలో సీనియర్ నేతగా అపారమైన అనుభవం ఉంది. మరోవైపు, బహుభాషా కోవిదురాలైన పురందేశ్వరి నియామకం ద్వారా దక్షిణాదిలో, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేయవచ్చని అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. తమిళనాడులో క్షేత్రస్థాయి నుంచి ఎదిగిన వానతి శ్రీనివాసన్ పేరును కూడా పార్టీ పెద్దలు పరిశీలిస్తున్నారు. ఇటీవలి ఎన్నికల్లో మహిళా ఓటర్లు బీజేపీ విజయంలో కీలకపాత్ర పోషిస్తుండటం, మహిళా రిజర్వేషన్ బిల్లును చట్టబద్ధం చేసిన నేపథ్యంలో, పార్టీ అత్యున్నత పదవిని మహిళకు ఇవ్వడం ద్వారా స్పష్టమైన సందేశం పంపాలని బీజేపీ వ్యూహాత్మకంగా యోచిస్తోంది. ఒకవేళ ఇదే జరిగితే, బీజేపీ చరిత్రలో ఒక మహిళ జాతీయ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టడం ఇదే ప్రథమం అవుతుంది.

## ఎప్పటికైనా సీఎం అవుతా... బీఆర్ఎస్ లో అవమానాలు ఎదుర్కొంటున్నా: కవిత

హైదరాబాద్: రాజకీయాల్లో తన అంతిమ లక్ష్యం ముఖ్యమంత్రి కావడమేనని, పదేళ్లు పట్టినా, ఇరవై ఏళ్లు పట్టినా ఆ ఆశయాన్ని నెరవేర్చుకుంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు కీలక విషయాలు వెల్లడించారు. తాను కొత్త పార్టీ పెట్టబోనని, బీఆర్ఎస్ తన పార్టీ అని స్పష్టం చేస్తూనే, పార్టీ అంతర్గత వ్యవహారాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే ఆసక్తిని కూడా ఆమె కనబరిచారు. పార్టీలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై కవిత తీవ్రంగా స్పందించారు. తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ చుట్టూ కొందరు దెయ్యాలు చేరాయని, వారిని పార్టీ నుంచి పంపేస్తేనే బీఆర్ఎస్‌కు మనుగడ ఉంటుందని ఆమె వ్యాఖ్యానించారు. కొందరి వల్లే పార్టీ ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చిందని ఆరోపించారు. నిజామాబాద్ ఎంపీగా తన ఓటమికి సొంత పార్టీ ఎమ్మెల్యేల సహకార లోపమే కారణమని కవిత ఆరోపించారు. కష్టకాలంలో, ముఖ్యంగా ఈడీ కేసు సమయంలో పార్టీ నుంచి తనకు తగినంత మద్దతు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు, సోదరుడు కేటీఆర్‌కు మధ్య వ్యక్తిగతంగా ఎలాంటి విభేదాలు లేవని, కానీ రాజకీయంగా కొంత గ్యాప్ వచ్చిందని కవిత అంగీకరించారు. తాను కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ కావడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని వివరించారు. తన ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉండొచ్చన్న ఆరోపణలపై మాట్లాడుతూ, కేసీఆర్ అలాంటివి చేయించరని, కింది స్థాయి అధికారులు చేసి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ తప్పక అధికారంలోకి వస్తుందని కవిత ధీమా వ్యక్తం చేశారు. తన సామాజిక సంస్థ 'జాగృతి'ని మళ్లీ అన్ని నియోజకవర్గాల్లో బలోపేతం చేస్తానని, దాని కార్యక్రమాలను ఉధృతం చేస్తానని ఆమె తెలిపారు.

## ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి



మొదటి పేజీ తరువాయి

"ఏపీలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది. రెడ్‌బుక్, పొలిటికల్ గవర్నెన్స్‌తో ఆంధ్రప్రదేశ్ రక్తమోడుతోంది. వైఎస్సార్సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై ఒక పథకం ప్రకారం తప్పుడు కేసులు పెడుతూ అరెస్టులు చేయిస్తున్నారు. అదీ వీలుకాకపోతే, తమవాళ్లని ప్రోత్సహించి మరీ దాడులు చేయిస్తున్నారు. గుంటూరు జిల్లా మన్నవ గ్రామ దళిత సర్పంచ్ నాగమల్లేశ్వరరావును పట్టపగలే కొట్టి చంపేప్రయత్నంచేశారు. దీనికి సంబంధించిన వైరల్ అయిన వీడియో రాష్ట్రంలో మాఫియా, దుర్మార్గపు పాలనను తెలియజేస్తోంది. నాగమల్లేశ్వరరావు కుటుంబం మొదటినుంచి వైసీపీలో ఉండడం, ప్రజల్లో వారికి మంచి గుర్తింపు ఉండడం టీడీపీ వారికి కంటగింపుగా మారింది. పలుమార్లు బెదిరించినా, భయపడకుండా వెనకడుగు వేయకపోవడంతో, రాజకీయంగా అడ్డు, ఆ ప్రాంతంలో వైసీపీ ప్రాబల్యాన్ని తట్టుకోలేక స్థానిక ఎమ్మెల్యే తన కార్యకర్తలను పురిగొల్పి ఈ దాడులు చేయించారు. ఆ వీడియోలు చూస్తే, జరిగిన దాడి ఎంత అన్యాయమో, ఎంత హేయమో కనిపిస్తుంది. చంద్రబాబు గారు స్వయంగా ప్రోత్సహిస్తూ, తన వ్యాఖ్యలతో ఇలాంటి దారుణాలకు, వరుసగా జరుగుతున్న ఘటనల నేపథ్యంలో, రాష్ట్రంలో ఎవ్వరికీ రక్షణలేని పరిస్థితులు నెలకొన్నాయి. మాఫియా తరహాలో రాష్ట్రాన్ని నడుపుతున్న చంద్రబాబుకు అసలు పదవిలో ఉండే అర్హత ఉందా? రాజకీయ నాయకులకు, పౌరులకు రక్షణ లేని ఈ రాష్ట్రంలో, రాజ్యాంగాన్ని, చట్టాన్ని ఉల్లంఘిస్తూ, లా అండ్ ఆర్డర్ కాపాడలేని పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన ఎందుకు పెట్టకూడదని ప్రశ్నిస్తున్నాను" అంటూ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## మేం మద్దతిచ్చినా.. పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మోదీ ఆపేశారు



మొదటి పేజీ తరువాయి

దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణ త్యాగం చేశారని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ నుంచి ఒక్కరైనా దేశం కోసం ప్రాణాలను అర్పించారా అని ఆయన ప్రశ్నించారు. ప్రధాని మోదీ, అమిత్ షా అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషితోనే అధికారంలోకి వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమిష్టిగా పనిచేసి బీఆర్ఎస్‌ను ఓడించారని ప్రశంసించారు. కేసీఆర్ తన పాలనలో రైతులను, మహిళలను, నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందని ఖర్గే తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ. 8,200 కోట్లు జమ చేయడం, పేదలకు సన్న బియ్యం వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. దేశంలోనే తొలిసారిగా కుల గణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు. గిగ్ వర్కర్ల హక్కుల కోసం చట్టం తీసుకువస్తున్నామని ఆయన వెల్లడించారు.

## తమిళనాట సీఎం అభ్యర్థిగా హీరో విజయ్

ఢిల్లీ: తమిళనాడు రాజకీయాల్లో ప్రముఖ సినీ నటుడు దళపతి విజయ్ తన తన జోరు పెంచారు. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ఆయన స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ కీలక ప్రకటన చేసింది. పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా వ్యవస్థాపక అధ్యక్షుడు అయిన విజయ్‌ను ఎన్నుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు పార్టీ కార్యనిర్వాహక మండలి సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించినట్లు వెల్లడించింది. ఇటీవలే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్, టీవీకే పార్టీని స్థాపించి తొలి మహానాడు ద్వారా తన సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల ముందుంచారు. 2026 ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని గతంలోనే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజయ్ గతంలో చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాజకీయాలు సినిమాల్లా కాదని, ఇది చాలా సీరియస్ వ్యవహారమని ఆయన అన్నారు. తనకు రాజకీయ అనుభవం లేకపోయినా, భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ప్రజల సంక్షేమం కోసమే తన సినీ జీవితాన్ని వదులుకుని రాజకీయాల్లోకి వచ్చానని, వారి కోసమే తన పోరాటం ఉంటుందని విజయ్ స్పష్టం చేశారు. తాజా ప్రకటనతో తమిళనాడు రాజకీయాల్లో విజయ్ తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు.

## యశోద ఆసుపత్రిలో కేసీఆర్.. ఆరోగ్యంపై కేటీఆర్ కీలక ప్రకటన

హైదరాబాద్: తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వల్ప అస్వస్థతతో హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యశోద ఆసుపత్రి వర్గాలు, ఆయన కుమారుడు కేటీఆర్ వేర్వేరుగా స్పష్టం చేశారు. గత రెండు రోజులుగా నీరసంగా ఉండటంతో కేసీఆర్‌ను గురువారం సాయంత్రం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఆయన వ్యక్తిగత వైద్యుడు డాక్టర్ ఎంవీ రావు సూచన మేరకు ఆసుపత్రిలో చేర్పించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రాథమిక పరీక్షల్లో కేసీఆర్ రక్తంలో చక్కెర (షుగర్) స్థాయిలు అధికంగా, సోడియం స్థాయిలు తక్కువగా ఉన్నట్లు తేలిందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ మేరకు గురువారం రాత్రి హెల్త్ బులెటిన్‌ను విడుదల చేశాయి. చక్కెర, సోడియం స్థాయిలు సాధారణ స్థితికి వచ్చే వరకు కేసీఆర్ వైద్యుల పర్యవేక్షణలో ఆసుపత్రిలోనే చికిత్స పొందుతారని డాక్టర్ ఎంవీ రావు బులెటిన్‌లో పేర్కొన్నారు. ఈ విషయంపై కేసీఆర్ తనయుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. సాధారణ వైద్య పరీక్షల కోసమే తన తండ్రి ఆసుపత్రిలో చేరారని తెలిపారు. ఆయన ఆరోగ్య సూచికలన్నీ (వైటల్స్) సాధారణంగానే ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ ఆరోగ్యం గురించి ఆరా తీస్తున్న శ్రేయోభిలాషులు, పార్టీ కార్యకర్తలకు కేటీఆర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## 'ఈ ప్రభుత్వంలో అసలు పవన్‌కు భాగస్వామ్యం ఉందా?'

శుక్రవారం, జూలై 4వ తేదీ తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన అంబటి రాంబాబు.. కూటమి నేతల తాటాకు చప్పుళ్లకు భయపడమని హెచ్చరించారు. 'పుష్ప సినిమా అన్నా, ఆ సినిమాలోని హీరో అన్నా పవన్ కళ్యాణ్‌కు నచ్చదు. అందుకే ఆ సినిమాలోని డైలాగులు పోస్టర్ వేసిన యువకుడిపై కేసులు పెట్టి అరెస్టు చేయించారు. సినిమా షూటింగులు చేసుకుంటూ రాష్ట్రంలో ఏం జరుగుతుందో పవన్ తెలుసుకోలేక పోతున్నారు. చంద్రబాబు ఇచ్చిన డబ్బులు తీసుకొని, ఆయన ఇచ్చిన స్క్రిప్టులు చదవటమే పనిగా పెట్టుకున్నారు. పవన్‌కి ఇల్లు, ఆఫీసు కట్టిస్తున్నది చంద్రబాబు కాదా?, హరిహర వీరమల్లు సినిమా రిలీజ్ పేరుతో దియేటర్ల యాజమాన్యాలను బెదిరించారు. నాగబాబుని మంత్రి పదవిలోకి తీసుకుంటానని చంద్రబాబు లెటర్ రాసిచ్చి మోసం చేశాడు. మరి పదవి ఇవ్వలేదని చంద్రబాబును ఎందుకు అడగటం లేదు?' అని అంబటి ప్రశ్నించారు.

### మూడు దాడులు.. ఆరు కేసుల మాదిరి పరిపాలన

ఏపీలో చంద్రబాబు నేతృత్వంలో పరిపాలన మూడు దాడులు.. ఆరు కేసుల మాదిరిగా ఉందని అంబటి స్పష్టం చేశారు. ప్రతిరోజూ వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై దాడులు చేస్తూనే ఉన్నారు. మన్నవ సర్పంచ్ నాగమల్లేశ్వరరావును చంపేందుకు ప్రయత్నించారు. పొన్నూరు ఎమ్మెల్యేకి తెలియకుండానే ఈ హత్యాయత్నం జరిగిందా?, ఆ నిందితులను ఎమ్మెల్యేనే రక్షించి ఊరు దాటించేశారు. రెడ్‌బుక్‌ని కొనసాగించేందుకు కొందరు అధికారులు, రిటైర్డ్ అయినవారు కలిసి అజ్ఞాతంగా పని చేస్తున్నారు. పోలీసులు ఈ దాడులను ఆపాలని చూడటం లేదు. ఆ అజ్ఞాత వ్యక్తులు మాకు తెలుసు. సమయం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెప్తాం. పల్నాడులోని గుండ్లపాడులో టీడీపీలోని రెండు వర్గాలు గొడవ పడి చంపుకుంటే మా నేతలపై కేసులు పెట్టారు. సింగయ్యను ప్రయివేటు కారు ఢీకొట్టి చనిపోయాడని తొలుత ఎస్పీ చెప్పారు తర్వాత మాట మార్చారు. ఆ తర్వాత జగన్ కారే ఢీకొట్టిందంటూ ఆయన మీద కూడా కేసు పెట్టారు. సింగయ్యను ఆస్పత్రికి తరలించటానికి 40 నిమిషాలు ఎందుకు ఆలస్యం చేశారు?, అంబులెన్స్ లో ఎక్కకముందు చక్కగా మాట్లాడిన వ్యక్తి ఆ తర్వాత ఎలా చనిపోయారు?అని అంబటి నిలదీశారు.

## భూ సమస్యలపై చంద్రబాబు ఆగ్రహం.. రెవెన్యూ శాఖ పనితీరుపై అసంతృప్తి

అమరావతి: రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతుండటంపై అధికారుల తీరును ఆయన తప్పుబట్టారు. శుక్రవారం సచివాలయంలో రెవెన్యూ శాఖపై నిర్వహించిన కీలక సమీక్ష సమావేశంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. శాఖ పనితీరు పట్ల సీఎం ఏమాత్రం సంతృప్తిగా లేరని సమాచారం. గత పాలకుల వైఫల్యాల కారణంగానే రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో భూ వివాదాలు, సర్వే సమస్యలు తీవ్రమయ్యాయని చంద్రబాబు ధ్వజమెత్తారు. తహసీల్దార్ కార్యాలయాల్లో వేల సంఖ్యలో అర్జీలు పరిష్కారానికి నోచుకోకుండా పేరుకుపోవడంపై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూలత రావాలంటే భూ సమస్యలను వేగంగా పరిష్కరించడం, సేవలను సులభతరం చేయడం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. మహానాడులో ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదిలోగా భూ సమస్యలను పరిష్కరించి తీరుతామని ఈ సందర్భంగా చంద్రబాబు పునరుద్ఘాటించారు. కేవలం పైపైన మార్పులు కాకుండా, క్షేత్రస్థాయి నుంచి రెవెన్యూ శాఖలో సమూల ప్రక్షాళన చేస్తే తప్ప ఫలితాలు రావని ఆయన భావిస్తున్నారు. సిబ్బంది కొరత, పనిభారం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటూనే, రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సాంకేతికతను విస్తృతంగా వినియోగించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ సమీక్ష అనంతరం భూ సమస్యల పరిష్కారంపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంది.

## అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది: రాజ్‌నాథ్ సింగ్

మొదటి పేజీ తరువాయి

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "మేము పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నాం తప్ప, అక్కడి సాధారణ పౌరులను కాదు" అని స్పష్టం చేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. "భారతదేశం కోసం అల్లూరి వంటి గొప్ప వీరుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది. అడవి నుంచి విప్లవ జ్వాలను రగిలించి, గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన ధీశాలి ఆయన" అని గుర్తుచేశారు. గిరిజనుల హక్కుల కోసం, వారి ఆత్మగౌరవం కోసం అల్లూరి వీరోచితంగా పోరాడారని అన్నారు. "బానిసత్వంతో కాకుండా ఆత్మాభిమానంతో బతకాలని అల్లూరి జీవితం మనకు నేర్పుతుంది" అని పేర్కొన్నారు. ఆయన జన్మించిన గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని క్షత్రియ సేవా సమితి (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్), భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సంయుక్తంగా నిర్వహించాయి.

## 'మీలాంటోళ్లను చూసి భయపడం..' టీపీసీసీ భేటీలో ఖర్గే వ్యాఖ్యలు

**గాంధీభవన్‌లో జరిగిన తెలంగాణ కాంగ్రెస్ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ భేటీలో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొందరు ఎమ్మెల్యేల వ్యవహార శైలిని తప్పుబడుతూ ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.**



హైదరాబాద్, సాక్షి: ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కొందరు ఎమ్మెల్యేలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "నలుగురైదుగురు గ్రూపులు కడితే భయపడతాం అనుకుంటున్నారా?. ఇష్టారాజ్యంగా వ్యవహరించే నేతలను నేనూ రాహుల్ అసలు పట్టించుకోం. వాళ్ల సంగతి పార్టీ క్రమశిక్షణా కమిటీ తేలుస్తుంది. అందుకే పార్టీ నేతలు ఇష్టానుసారం మాట్లాడొద్దు. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఒకే తాటిపై నిలవాలి" అని సున్నితంగా హెచ్చరించారు. మరో సీనియర్ నేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా తరచూ వివాదాస్పదంగా వ్యవహరిస్తున్న నేతలకు చురకలంటించారు. "కాంగ్రెస్‌లో కొంత మంది నేతలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. మన ప్రతీ మూమెంట్ ప్రజలు గమనిస్తారు. అందుకే ఆచితూచి వ్యవహరించాలి. మీ వ్యవహార శైలితో పార్టీకి కొత్త నష్టం చేస్తే ఊరుకోం. పార్టీ ఉంటేనే మీరుంటారు. సొంత ఎజెండాతో పనిచేసే వారిపై వేటు తప్పదు. పార్టీ, ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న పోస్టులను వీలైనంత త్వరగా భర్తీ చేయాలి. జిల్లాల వారీగా ఆశావహుల లిస్టును పీసీసీ సిద్ధం చేయాలి అని సూచించారు. ఈ మీటింగ్ వేదికగా.. పార్టీ పదవులు, ప్రభుత్వ పోస్టుల భర్తీకి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే టీపీసీసీకి డెడ్ లైన్ విధించారు. "ఈ నెల 30 లోపు పోస్టులన్నీ భర్తీ చేయాలి. పదవులు భర్తీ కాకుంటే పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ దే బాధ్యత" అని ఖర్గే అన్నారు. ఆ సమయంలో సీఎం రేవంత్ కలగజేసుకుని ఇంచార్జీ మంత్రులు బాధ్యత తీసుకొని పదవుల భర్తీ కోసం లిస్టులు టీపీసీసీ చీఫ్‌కు పంపాలని చెప్పారు. ఆ వెంటనే ఖర్గే మరోసారి 'పార్టీలో పనిచేసిన వారికి.. అర్హత ఉన్నవాళ్లకే పదవులు ఇవ్వాలి" అని సూచించారు. టీపీసీసీ విస్తృత స్థాయి, కార్యవర్గ సమావేశాల్లోనూ ఖర్గే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశంసలు గుప్పించారు. మేనిఫెస్టో అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ కృషి అభినందనీయం. హామీలను అమలు చేసే ఏకైక పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుంది. తెలంగాణ లో పరిపాలన బావుంది, పార్టీ కార్యకర్తల పనితీరు బావుంది. పార్టీ మీ అందరికీ ఇచ్చిన పదవులను సద్వినియోగం చేసుకోవాలి. 50 ఏళ్ల క్రితం జరిగిన ఎమర్జెన్సీ గురించి మాట్లాడుతున్న బీజేపీ నేతలు.. 11 ఏళ్ల వారి పాలనలోని ఎమర్జెన్సీ పరిస్థితులు గురించి ఎందుకు మాట్లాడటం లేదు? అని ఖర్గే ప్రసంగించారు.

### జడ్చర్ల ఎమ్మెల్యేపై పీసీసీ చీఫ్ ఆగ్రహం

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహంతో ఉన్నారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో షోకాజ్ నోటీసులు ఇవ్వాలని క్రమశిక్షణా కమిటీని పీసీసీ చీఫ్ ఆదేశించారు. సోమవారం జరగబోయే క్రమశిక్షణ కమిటీ సమావేశంలో ఈ నోటీసులు జారీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# చిన్నారుల పాలిట మానవ రూప దైవం డాక్టర్ కూరపాటి

## 10లక్షల చిన్నారుల ప్రాణాలను కాపాడిన దైవ స్వరూపం డాక్టర్ కూరపాటికి టిడబ్లూజేఎఫ్ జిల్లా కమిటీ నేతల అభినందనలు

## డాక్టర్ కూరపాటి కి టిడబ్లూజేఎఫ్ ఘన సత్కారం



ఖమ్మం,(నేటి శుభోదయ): తలసీమియా పిల్లల ఆరోగ్యాలను కాపాడుతూ గత 14 ఏండ్ల నుంచి 10 లక్షల మంది చిన్నారులకు తన వైద్యంతో జీవం పోస్తూ చిన్నారులకు ఆయువు పోస్తూ ఆరోగ్యాలను అందిప జేసిన ప్రముఖ వైద్యులు బాలబంధు, వైద్యరత్న అవార్డు గ్రహీత డాక్టర్ కూరపాటి ప్రదీప్ కు టిడబ్లూజేఎఫ్ జిల్లా కమిటీ ప్రత్యేక అభినందనలు తెలిపింది. కూరపాటి వైద్యశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా సీనియర్ నాయకుల నేతృత్వంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్ కు శాలువ, జ్ఞాపికలతో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిడబ్లూజేఎఫ్ జిల్లా నాయకులు సయ్యద్ ఖదీర్ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న తలసీమియా చిన్నారుల ప్రాణాలను నిలుపుతూ అనేకమంది చిన్నారుల జబ్బులను నయం చేస్తూ వారికి ఆయువు పోస్తున్న మానవ రూపంలో ఉన్న దైవ స్వరూపం డాక్టర్ కూరపాటి ప్రదీప్ అని సయ్యద్ ఖదీర్ ఆయన సేవలను కొనియాడారు. నవజాత శిశువుల వద్ద నుంచి మొదలుకొని అనేక మంది చిన్నారుల నాడిని పట్టుకొని వారి ఆరోగ్యాలకు నేనున్నానంటూ భరోసానిచ్చే వారే డైనమిక్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ అని ఆయన అన్నారు. 14 సంవత్సరాలుగా 10 లక్షల మంది చిన్నారుల ప్రాణాలు నిలుపుతున్న డాక్టర్ కూరపాటి ప్రదీప్ రాబోవు రోజుల్లో వైద్య సేవల అంశంలో మరింత పురోగతి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఓవైపు వైద్యం, మరోవైపు సామాజిక సేవలలో ముందుకు సాగుతున్న డాక్టర్ కూరపాటి ప్రదీప్ కు తాను ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. అనంతరం సీనియర్ నాయకులు దువ్వా సాగర్, కూరాకుల గోపి, యెగినాటి మాధవరావు, రవి కిరణ్, జానిపాషా లు మాట్లాడుతూ డాక్టర్ కూరపాటి ప్రదీప్ సేవలు యావత్ సమాజం హర్షిస్తుందని, రాబోవు రోజుల్లో తన వైద్య సేవలను మరింత విస్తరింప చేసి ప్రజల మన్ననలు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి : వైరా ఎస్సై పి రామారావు




వైరా,(నేటి శుభోదయ): సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరు వగాహన పెంచుకుని జాగ్రత్త పడాలని ,స్థానిక వైరా పట్టణ ఎస్ఐ పి రామారావు తెలిపారు. వైరా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ జ్యోతి అధ్యక్షతన జరిగిన "సైబర్నేరాలు-అవగాహన" సదస్సులో ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ సులభంగా డబ్బులు సంపాదించడానికి కొంతమంది సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని, మన పర్సనల్ నెంబర్లకు ఫోన్ చేసి భయపెట్టి, మోసంచేసిడబ్బులు సంపాదించడానికి, సైబర్ మోసాలకి పాల్పడడానికి అనేక అప్లికేషన్స్ తయారుచేసి వాట్సప్ లో పెడుతున్నారని తెలుపుతూ, వీటి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త పడాలని ,తెలియని నెంబర్ నుంచి ఫోన్ చేసిన, వీడియో కాల్ చేసిన వాటికి స్పందించకుండా, వాటిని లిఫ్ట్ చేయవద్దని తెలిపారు. తెలియని అప్లికేషన్ లింకులు ఓపెన్ చేయద్దు అని తెలిపారు. ఏదైనా మోసం జరిగినట్టు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులు ను సంప్రదించవలసిందిగా తెలుపుతూ, వెంటనే 1930 ఫోన్ చేసి కంప్లైంట్ చేయవలసిందిగా తెలిపారు. సిబిఐ ,సిఐడి, పోలీస్ శాఖ అని చెబుతూ, ఎవరైనా ఫోన్ చేసి బెదిరిస్తే కంగారు పడకుండా, స్థానిక పోలీసులు దృష్టికి తీసుకు రావలసిందిగా తెలిపారు. డిజిటల్అరెస్టులు ఉండవని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు.

# ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు

## రోశయ్య జయంతి అధికారికంగా నిర్వహించడం అభినందనీయం

## రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియజేసిన ఆర్యవైశ్య నాయకులు



వైరా,(నేటి శుభోదయ): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య 92 వ జయంతి సందర్భంగా స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రోశయ్య జయంతివేడుకలుఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసినివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని 50 ఏళ్ల క్రియాశీల రాజకీయాల్లో చురుగ్గా ఉన్న వివాదహితుడుగా పేరు పొందారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజీనామా చేసి తర్వాత తమిళనాడు గవర్నర్ గా సేవలు అందించారని గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వం 450 కిలోలరోజువిగ్రహాన్ని హైదరాబాదులో లకిడికాపూల్ చౌరస్తాలో నిర్మించడం అభినందనీయమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు కొణిజేటి రోశయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్లహర్షం ప్రకటించారు కార్యక్రమంఅనంతరకొత్తూరివెంకటరమణకుమారుడు జ్ఞాపకార్థం నిరుపేద ముగ్గురు కుటుంబాలకి చెందిన మహిళలకు కుట్టు మిషను మరియు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రథమ ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, మిట్టపల్లి సత్యంబాబు, మిట్టపల్లివెంకటరమణ,మిట్టపల్లి నాగేశ్వరరావు, నూకల ప్రసాద రావు, కొమిరిశెట్టి శ్రీధర్, నాళ్ల గంగాధర్, వెంకట సుబ్బారావు, కొత్తూరు వెంకటరమణ, దొడ్డ సుధాకర్, గజ్జల కృష్ణమూర్తి, నంబూరి వెంకటేశ్వర్లు వజనేపల్లి చక్రధరరావు కాటేపల్లి ఉపేందర్, రాయల జగదీష్, గ్రంధి విశ్వేశ్వరరావు, పెనుగొండ రామారావు రంగా సింహాద్రి, అనుమోలు భాస్కరరావు, పట్టణ అధ్యక్షుడు ధారావెంకటకృష్ణ, కొల్లావెంకట రాంబాబు, యంద్రపూడి శివశంకర్, కొప్పురావూరి శబరినాథ్ వజనేపల్లి రవి ,మిట్టపల్లినాగేంద్రబాబు, సముద్రాల మురళీకృష్ణ,మిట్టపల్లి విజయ్ కుమార్ తెల్లాకుల సందీప్, వేముల కిషోర్, కటకం శివకృష్ణ, గజ్జల భాస్కర్, మిట్టపల్లి భాస్కర్, బండారు భాస్కరరావు, కాజా కృష్ణమూర్తి, జల్లా అవినాష్, గోండేలా శరణ్, డోకుపర్తి మోహన్ కృష్ణ,అనుమోలురాజేష్,గ్రంధి లక్ష్మీ నరసయ్య భువనగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్ట్ తేళ్ల శ్రీనివాస్ ను పరామర్శించిన టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు



కారేపల్లి, (నేటి శుభోదయ): కారేపల్లి మండల పరిధిలోని గెట్ కారేపల్లి గ్రామానికి చెందిన ప్రజాజ్యోతి జర్నలిస్ట్ తేళ్ల శ్రీనివాస్ ను, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ నేతలు పరామర్శించారు. మూడు రోజులక్రితం వారి తండ్రి తేళ్ల వెంకటేశ్వర్లు మరణించడంతో, కుటుంబ సభ్యులను, టీడబ్ల్యూజేఎఫ్ నేతలు శుక్రవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, మాధవరావు యెగినాటి , షేక్ జానీపాష, రవికిరణ్ మండల సీనియర్ జర్నలిస్ట్ అజ్మీర వీరన్న, భూక్య రాంకిషోర్, అదేర్ల నాగరాజు, భయ్యా నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# వరద విపత్తుల నిర్వహణకు పూర్తిస్థాయి లో సన్నద్ధం

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- విపత్తుల నష్టాల తగ్గింపుకు మనమంతా కృషి చేయాలి
- వరద ఉధృతిని సమర్థవంతంగా అంచనా వేయాలి
- భారీ వర్షాలు కురిసే సమయంలో రైతులు పొలాల వైపు వెళ్లకుండా చూడాలి
- నీటి వనరుల్లో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలి
- ఎన్.డి.ఎం.ఏ. అధికారులతో కలిసి జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం,(నేటి శుభోదయ): వరద విపత్తుల నిర్వహణకు పూర్తి స్థాయి లో సన్నద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఎన్.డి.ఎం.ఏ. జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్, అడ్మినిస్ట్రేషన్ అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, డి.ఎం. కన్సల్టెంట్ డాక్టర్ వజీం ఇక్బాల్, తెలంగాణ రాష్ట్ర డిస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ కన్సల్టెంట్ గౌతం కృష్ణ తేజ, బి.




అనుపమ, టి.జె. సంద్ర, సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీ సమావేశం నిర్వహించారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదలు, విపత్తుల నిర్వహణ కోసం జిల్లాలో చేసిన ఏర్పాట్లు, ప్రణాళిక తదితర అంశాలను కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విపత్తుల సమయంలో రెవెన్యూ, నీటి పారుదల, మున్సిపల్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య, పశు సంవర్ధక శాఖలు వారి పరిధిలో చేపట్టిన పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత ఏడాది 24 గంటల వ్యవధిలో ఖమ్మం నగర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు వచ్చాయని, మున్నేరు నదీ పరివాహక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని, తిరుమలాయపాలెం మండలంలో రాకాసితండా, అజ్మీరా తండలో 150 మందిని ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు సంరక్షించాల్సి వచ్చిందని అన్నారు. గత ఏడాది వరదలలో ఆరుగురు చని పోయారని కలెక్టర్ తెలిపారు. ఆస్తి నష్టం జరిగిందని, ప్రభుత్వం ఇంటికి 10 వేల రూపాయల చొప్పున సహాయం అందించిందని, భారీ ఎత్తున పశు సంపద కూడా నష్టం జరిగిందని అన్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం వరద విపత్తు నిర్వహణకు మరింత పకడ్బందీగా సన్నద్ధం అయ్యామని, నీటి వనరుల, వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తున్నామని, వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా తెలుసుకుంటూ, విపత్కర పరిస్థితుల్లో ముంపు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వేగవంతంగా తరలించేందుకు రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు, ఆపద మిత్ర వాలంటీర్లను సన్నద్ధం చేశామని అన్నారు. విపత్తు సమయంలో రెస్క్యూ ఆపరేషన్ ఆస్కారం లేకుండా ముందుగానే ప్రజలను తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. వరదల ఉధృతి ఆధారంగా ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తూ, ఏ స్థాయిలో నీరు వస్తే ఏ ప్రాంతాల ప్రజలను తరలించాలో ఎస్.ఓ.పి. తయారు




చేసుకున్నామని తెలిపారు. ప్రజల నివాస సమీపంలోనే సురక్షిత ప్రాంతాలను రెస్క్యూ కేంద్రాలుగా ఏర్పాటు చేస్తున్నామని, రిలీఫ్ సెంటర్ లలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రజలకు విపత్తు నిర్వహణ పట్ల అవగాహన కల్పించామని అన్నారు. వరద విపత్తు సమయంలో సహాయం కోసం ప్రజలు నేరుగా సంప్రదించేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 300 పైగా ఆపద మిత్రలకు, స్థానిక కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులకు డిజాస్టర్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించామని అన్నారు. వరద రాకముందే యుద్ధ ప్రాతిపదికన లోతట్టు ప్రాంతాల



ప్రజల తరలింపుకు చర్యలు చేపట్టామని, వరద ప్రభావిత ప్రాంతాలలో ఆపద మిత్రలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. జిల్లాలో నీటి వనరుల్లో 75 శాతం మాత్రమే నిండి ఉండేలా చూస్తున్నామని, ఎక్కడా చెరువు కట్టలు కొట్టుకొని పోకుండా చూస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలోని వాతావరణ పరిస్థితులను అంచనా వేయడంతో పాటు వరంగల్, మహబూబాబాద్ జిల్లాలో వరద పరిస్థితులు, నీటి వనరుల నీటి నిల్వలు, మున్నేరు నది ప్రవాహం నిరంతరం మానిటరింగ్ చేయడం చాలా ముఖ్యమని అన్నారు. వరదల సమయంలో ప్రజలు సెల్ఫీ కోసం బయటకు రాకుండా అవగాహన కల్పిస్తున్నామని, విపత్తుల సంఘంలో సాధారణంగా కనిపించే పరిస్థితులు అన్ని నిమిషాల కాలంలో భయంకరంగా తయారు అవుతాయని అన్నారు. వరదల తర్వాత సాధారణ పరిస్థితులను వేగవంతంగా పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపారు. ఆకేరు, మున్నేరు నదులలో వాటర్ గేజ్ లను ఏర్పాటు చేసి నిరంతరం మానిటరింగ్ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎన్.డి.ఎం.ఏ. జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ మాట్లాడుతూ నీటి వనరులు, చెరువులు, చెక్ డ్యాంల వద్ద అవసరమైన చోట పూడికతీత పనులు చేపట్టాలని అన్నారు. పిడుగులు పడినప్పుడు రైతులు చెట్ల కింద ఉండి మరణించకుండా వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. వరదల సమయంలో పాఠ్య పుస్తకాలు కోల్పోయిన పిల్లలకు తప్పనిసరిగా మళ్ళీ నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు అందించాలని అన్నారు. వరద బాధితులకు విద్యా సర్టిఫికెట్లతో పాటు రేషన్ కార్డ్,



గ్యాస్ కార్డు వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లు కూడా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విపత్తుల నష్టాల తగ్గింపునకు మనమంతా కృషి చేయాలని అన్నారు. నాలాలు, నదీ ప్రవాహాల మార్గంలో ఏవైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయా, నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నాయ అని చెక్ చేసుకోవాలని అన్నారు. విపత్తుల వల్ల ఆర్థికంగా ఎంత నష్టం అవుతుందో అంచనా వేసేందుకు వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. విపత్తుల గురించి ప్రజలకు ముందుగానే సమాచారం అందేలా చూడాలని అన్నారు. జూన్ 16న కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా స్థాయిలో విపత్తుల నిర్వహణ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారని అన్నారు. జిల్లాలో అన్ని రకాల ప్రమాదాలకు ఒకే వేదిక నుంచి సమాచారం అందించేలా చూడాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నగరంలో మురికి కాల్వల, నాలాలను పూర్తి స్థాయిలో పూడిక తీత తీశామని అన్నారు. ప్రకాష్ నగర్ చెక్ డాం ఎత్తు తగ్గింపుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ వరదల సమయంలో అంటువ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకున్నామని అన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎప్పటి కప్పుడు అధ్యయనం చేస్తూ రైతులను సన్నద్ధం చేస్తున్నామని అన్నారు. గత ఏడాది వరదల్లో దెబ్బతిన్న 66 విద్యా సంస్థలను పూర్తి స్థాయిలో పునరుద్దరించామని అన్నారు. చెరువు దగ్గర ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను తరలించడం జరుగుతుందని అన్నారు. పిల్లలకు మళ్ళీ పుస్తకాలు, ఏక రూప దుస్తులను పంపిణీ చేశామని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి కోల్పోయిన సర్టిఫికెట్లను అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిజాస్టర్ సర్వైవర్ గైడ్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, ఇరిగేషన్ ఎస్.ఈ. ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడివో లు, ఆపద మిత్రలు, తదితరులు పాల్గొన్నారు.

# సానబోయిన శ్రీనివాస్ గౌడ్ మృతి : మాజీ ఎంపీ నామ సంతాపం





ఖమ్మం,(నేటి శుభోదయ): తెలుగుదేశం పార్టీ ఖమ్మం రూరల్ మండల కన్వీనర్ సానబోయిన శ్రీనివాస్ గౌడ్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటకు చెందిన శ్రీనివాస్ గౌడ్ గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిన వెంటనే నామ వారి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి ఈ విషాద సమయంలో ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ శ్రీనివాస్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని నామ ప్రార్థించారు. పలువురు నివాళి బిఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, కూసుమంచి మండల నాయకులు మల్లీడి వెంకన్న, నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు వాకదాని కోటేశ్వరరావు, సంజీవ రెడ్డి, నామ వ్యక్తిగత కార్యదర్శి జి నాగరాజు, స్థానిక నాయకులు నారపాటి రమేష్, అట్లూరి వీరబాబు, వెంపటి ఉపేందర్, గనపారపు శ్రీను,గోనెనాగిరెడ్డి, పల్లెబోయిన వెంకటేశ్వర్లు, దాట్ల ప్రసాద్, మామిళ్ళ సాంబి రెడ్డి తదితరులు ఖమ్మం రూరల్ మండలం, నాయుడుపేట గ్రామం వెళ్లి సానబోయిన శ్రీనివాస్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అంతిమ యాత్రలో పెద్ద ఎత్తున శ్రీనివాస్ బంధువులు, శ్రేయోభిలాషులు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య, స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేపడుదాం

## సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి నిర్వహణ

## పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. సుదర్శన్ రావు




ఖమ్మం,(నేటి శుభోదయ): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సభ, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనం లో జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. సుదర్శన్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాం నవాబు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, విస్నూరు దేశముఖ్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నేటి ప్రభుత్వాలు వివిధ రకాల పన్నుల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా కొమరయ్య స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్యను స్మరించుకొవడమంటే నాటి ఆంధ్ర మహాసభ ఏర్పాటు, దానికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టులు, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ, వేల గ్రామాలు వెట్టి, దోపిడీ నుండి విముక్తి, 4వేల మంది అమరుల ప్రాణ త్యాగాలు స్మరించుకొవడమే అని పేర్కొన్నారు. ప్రపంచ చరిత్రలో లిఖించదగిన పోరాటంగా, దేశంలో జరిగిన అనేక పోరాటాలకు స్ఫూర్తినిచ్చి, దేశంలో భూ సంస్కరణల (భూ పంపిణీ) చట్టం ఏర్పాటుకు, భూ సీలింగ్ చట్టం ఏర్పాటుకు పునాదిగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిలిచిందన్నారు. భవిష్యత్తులో వివిధ కార్మిక, వ్యవసాయ చట్టాల మార్పుల ద్వారా కేంద్రం తెరలేపుతున్న దోపిడీకి వ్యతిరేకంగా అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, వై.విక్రమ్, బండి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, బషీరుద్దీన్, దొంగల తిరుపతిరావు, శీలం నరసింహారావు, మద్దాల ప్రభాకర్, తాళ్లపల్లి కృష్ణ, టి.విష్ణువర్ధన్, పారుపల్లి ఝాన్సీ, పిన్నింటి రమ్య, శీలం సత్యనారాయణ రెడ్డి, చల్లమల విటల్, మాచర్ల గోపాల్, మెరుగు రమణ, మరియు వివిధ ప్రజాసంఘాలకు చెందిన బాధ్యులు పాల్గొన్నారు.



# 9న సార్వత్రిక సమ్మెకు సహకరించండి

## ప్రభుత్వరంగ సంస్థలను తాకట్టుపెట్టే కేంద్రం చర్యలను ప్రతిఘటిద్దాం

## కార్మికచట్టాల పరిరక్షణకోసం సమ్మెను జయప్రదం చేయండి

## కార్మికసంఘాల జిల్లా నేతలు

## పెడరేషన్లు, అసోసియేషన్ల ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ర్యాలీ



**కొత్తగూడెం,(నేటి శుభోదయ):** ప్రభుత్వ రంగ సంస్థలు, జాతీయ సహజ వనరుల రక్షణ, కార్మిక చట్టాల పరిరక్షణకోసం జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. సమ్మెను జయప్రదం చేయాలనీ కోరుతూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్ల, అసోసియేషన్ల పిలుపుమేరకు శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన సెంటర్ల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని పాలకేంద్రం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎంజి రోడ్డు, పెద్దబజార్, బస్టాండ్, పోస్టాఫీసు మీదుగా బైపాస్ రోడ్డువరకు చేరింది. ర్యాలీ ప్రారంభ, ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, సిఐటియు జిల్లా నాయకులూ ఏజె రమేష్, ఐఎన్టియుసి జిల్లా నాయకులు జలీల్, ఐఎఫ్టియు, టియుఎల్ఈ జిల్లా నాయకులు సంజీవ్ ఏడుకొండలు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని, జాతీయ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తుందని ఆరోపించారు. డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్, నిత్యావసరాల ధరలను పెంచి పేద, మధ్యతరగతివర్గాలపై పెనుభారం మోపుతోందని విమర్శించారు. కార్మిక చట్టాలను సవరించి శ్రామికుల శ్రమను యాజమాన్యాలు దోచుకునే విధంగా కేంద్రం కుట్రలు చేస్తుందన్నారు. ఈ పరిస్థితిలో జరుగుతున్న సమ్మెను విజయవంతం చేయడం ద్వారా కేంద్రానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, ఎస్ వి రమణమూర్తి, గెడ్డాడు నగేష్, బందారు మల్లయ్య, భూక్యా శ్రీనివాస్, సిఐటియు నాయకులు భూక్యా రమేష్, బాలకృష్ణ, బాలరాజు, ఐఎన్టియుసి నాయకులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



# పేదలను ఇబ్బంది పెడుతున్న ధరల పెరుగుదల సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం

## వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య

**ఖమ్మం, కొణిజర్ల,(నేటి శుభోదయ):** కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా వచ్చిన జాతీ ఉపాధి హామీ పథకాన్ని బిజెపి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొలికొండ కాంతయ్య ఆరోపించారు. శుక్రవారం కొణిజర్ల లో సిద్ధి వెంకటేశ్వర్లు, వెంపటి సూర్యనారాయణ నగర్ లో పగిడిపల్లి ఏసు అధ్యక్షతన జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం



జిల్లా 26వ మహాసభ కు హాజరైన కాంతయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని దీంతో వ్యవసాయ కార్మికుల పరిస్థితి దీనంగా మారిందని ఆయన ఆవేదన

# ఉపాధి హామీ పనికి బీజేపీ తూట్లు



వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పరం చేసేందుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, తద్వారా వ్యవసాయ రంగం నుండి గ్రామీణ వ్యవసాయ కార్మికులు వైదలకక తప్పని స్థితులు ఏర్పడుతుందన్నారు. వ్యవసాయ కార్మికులు ప్రత్యామ్నాయ రంగాలపై జీవన ఉపాధి కోసం వెళుతున్నారని తెలిపారు. ధరలు పెరుగుదల పేద మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఇబ్బందులుగా మారిందని, ధరల పెరుగుదల పాలకుల వైఫల్యమైనని అయన తెలిపారు. మోడీ ఆర్థిక అంతరంగాలు పెరిగి సంపద కొంతమంది చేతుల్లోకి కేంద్రీకృతం అవుతుందని దీనితో పేదలు మరింత పేదలుగా మారుతున్నారని విద్యా, వైద్యం సంక్షేమం ఆశించిన స్థాయిలో పేదలకు దరిచేరటలేదని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమల్లో తీవ్ర జాప్యం జరుగుతుందని ఇందిరమ్మ భరోసా పథకం వ్యవసాయ కార్మికులకు బేసిక్ గా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే పేదల అకౌంట్లో 12 వేల రూపాయలు చొప్పున జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక లకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయడంతో పాటు జాతీయ ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచి రోజుక ఆరు వందల రూపాయలు గిట్టుబాటు అయ్యే విధంగా సవరించాలని డిమాండ్ చేశారు. దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు వెనుక కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు త్యాగాలు ఉన్నాయని పోరాటాలు లేకుండా సమస్యలు పరిష్కారం కావని పోరాటాలకు సమయుత్వం కావాలని కాంతయ్య పిలుపునిచ్చారు. మహాసభల ప్రారంభం సూచక వ్యవసాయ కార్మిక సంఘం పతాకాన్ని కాంతయ్య ఆవిష్కరించారు. ఈ మహాసభ లో జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి దండి సురేష్, వ్యవసాయ కారం సంగం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పగిడిపల్లి ఏసు, తాటి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు, జిల్లా రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి, దండు ఆదినారాయణ, సిద్దినేని కరుణ కుమార్, ఏపూర్ లతా దేవి, మందడపు రాణి, వాటి నిర్మల, స్వర్ణ రమేష్, తొటపల్లి సీతారాములు, పిట్ట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**ఖమ్మం,(నేటి శుభోదయ):** జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా ఈ.వి.ఎం. గోడౌన్ ను తనిఖీ చేసి, గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో కే. శ్రీనివాసరావు, ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఏపీ సీఎం చంద్రబాబుపై

# వైసీపీ నేతలు ఫిర్యాదు





జిల్లా గుంటూరు సెంటరు తాడేపల్లి.:రాష్ట్ర వ్యాప్త ఫిర్యాదుల్లో భాగంగా... తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఏపీ సీఎం చంద్రబాబుపై వైసీపీ నేతలు ఫిర్యాదు ఇటీవల మృతిచెందిన వైసీపీ కార్యకర్త చెంగయ్య కేసులో ఆయనను కుక్కలా లాగి పక్కనపడేసారని సీఎం చేసిన వ్యాఖ్యలతో దళిత వర్గాలను అవమానపరచారని ముఖ్యంగా ఎస్సీ మాది వర్గాలను కించపరిచే విధంగా ఉన్నాయంటూ కుల ప్రాతిపదికన తక్కువ చేసి మాట్లాడటాన్ని ఖండిస్తూ తెనాలికి చెందిన సురేంద్ర తాడేపల్లి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు. పాల్గొన్న వై సి పి నేతలు.

# పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి

## నేడు విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన



యాడికి జూలై 04 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): విద్యుత్ సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర వ్యాప్త నిరసన పిలుపుమేరకు యాడికి మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేయనున్నట్లు యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ ఆయన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,485 కోట్ల భారం ప్రజలపై మోపింది. అంతేకాకుండా గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి విద్యుత్ చార్జీల భారాలను మోపటం ప్రజలను దారుణంగా మోసగించడమే అన్నారు.గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని సూచించారు. ఆదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకివస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కాని రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపారు. గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారు. గత జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్లపాటు దాదాపు ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందన్నారు. ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్షగాని, కనీసం నోరు మెదపడం గాని చేయడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలనిబీ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నది. ప్రజలపై విద్యుత్ పెనుభారాలను వ్యతిరేకిస్తూ జులై 5వ తేదీన శనివారం రాష్ట్రవ్యాప్త నిరసనలకు సిపిఐ పిలుపు మేరకు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుళాయి రెడ్డి, సిపిఐ నాయకులు వెంకటస్వామి, పల్లా రమేష్, రాజేష్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు..

# మున్నేరు లోతట్టు ప్రాంతాల్లో నష్ట నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## అన్ని శాఖల యంత్రాంగం సమన్వయంతో కలిసి పని చేయాలి

## గత అనుభవాలను దృష్టా మరిన్ని పునరావాస కేంద్రాల ఏర్పాటు

## మున్నేరు లోతట్టు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం,(నేటి శుభోదయ):** మున్నేరు వరదలలో లోతట్టు ప్రాంతాలలో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని మున్నేరు లోతట్టు ప్రాంతాలను జిల్లా



కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పర్యటించారు. కాల్వ ఒడ్డు మున్నేరు బ్రిడ్జి, బొక్కలగడ్డ, వినాయక నిమజ్జన ఘాట్ ప్రాంతం, ప్రకాష్ నగర్, జలగంనగర్ తదితర ప్రాంతాలను రాబోయే వరద ప్రభావం విపత్తు నిర్వహణపై ఎస్డీఆర్ఫ్ బృందాలు, రెవెన్యూ, ఇర్రిగేషన్, పంచాయతీ రాజ్, పోలీస్, మునిసిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు,



ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను నియమించినట్లు, ప్రజలకు వారి సేవలు అందించాలని సూచించారు. అధికారులు, ఆపదమిత్ర, ఫిషర్ మెన్, ఈతగాళ్లతో





సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదకర మేజర్ రోడ్లను ముందస్తుగా ఆర్టీసీ బస్సులతో బ్లాక్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పర్యాటకులను ప్రమాదకర ప్రదేశాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంతాల్లో ఉన్న మేజర్ టవర్ లకు ఏమైనా ఇబ్బందులు కలిగే సూచనలు ఉన్నచోట ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్ లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని అన్నారు. వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు, జేసిబి, క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, సహాయ మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దారు సైదులు, రాంప్రసాద్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఎంపీడివో కుమార్, ఎన్డిఆర్ఎఫ్ బృందం సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత న్యాయ సేవలను పొందాలి : చంద్రశేఖర్ రావు




**ఖమ్మం లీగల్,(నేటి శుభోదయ):** స్థానిక మానేరు లా కాలేజీ లో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ, ఖమ్మం వారు నిర్వహించిన అవగాహన సదస్సు లో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి కె వి చంద్రశేఖర్ రావు, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ గురించి, ఆర్థికంగా వెనుకబడి, న్యాయ సహాయం కొరకు ధనం నీ వెచ్చించ లేని వారు న్యాయ సేవాధికర సంస్థ ఖమ్మం వారు అందించే ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు అని తెలియజేశారు. పారా లీగల్ వాలంటీర్ యొక్క బాధ్యతలను వివరించి ఆసక్తి ఉన్న న్యాయ విద్యార్థులను పారా లీగల్ వాలంటీర్ గా నమోదు చేసుకోమని తెలిపారు. సీనియర్ న్యాయ వాది పి. సంధ్య రాణి మాట్లాడుతూ జాతీయ సేవాధికర సంస్థ ప్రవేశ పెట్టిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నంద చిరంజీవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైరా నియోజకవర్గంలో అర్హులకు దక్కని ఇందిరమ్మ ఇల్లు

## కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ మంజూరి పత్రాలు

## వైరా మున్సిపాలిటీ ఒకటో వార్డులో నిరుపేద మహిళకు దక్కని ఇందిరమ్మ ఇల్లు

## ఏకపక్షంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకులు, ఆరోపిస్తున్న స్థానిక మహిళలు

**వైరా,(నేటి శుభోదయ):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని ఆరోపిస్తూ వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో స్థానిక హనుమాన్ బజార్ బీసీ కాలనీలో నిరుపేద మహిళ తమ్మిశెట్టి లక్ష్మి ఇంటిముందు నిల్చోని వినూత్న నిరసన చేపట్టారు ఒకటో వార్డుకు చెందిన తమ్మిశెట్టి లక్ష్మి గత 25సంవత్సరాలుగా గుడిసెలో నివసిస్తుంది స్థానికంగా దరఖాస్తు చేసుకున్న మహిళ మున్సిపల్ అధికారులు అర్హురాలిగా ప్రకటించి



ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేశారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి పత్రాలను అందజేశారు కాంగ్రెస్ నాయకుల ప్రోత్బలంతో అర్హులైన నిరుపేద మహిళకు కేటాయించిన ఇల్లును రద్దు చేయడంతో మహిళ బోరున విలపిస్తూ స్థానికులకు తెలపడంతో స్పందించిన స్థానిక మహిళలు లక్ష్మి గుడిసె ముందు నుంచొని నిరుపేద మహిళకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు ఇలాంటి రాజకీయాలు చేయకూడదని తక్షణమే స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇందిరమ్మ ఇల్లు తమ్మిశెట్టి లక్ష్మికి కేటాయించాలని కోరారు గత మూడు సంవత్సరాల క్రితం లక్ష్మీ భర్త వెంకన్న అనారోగ్యంతో మృతి చెందడంతో అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మికి పింఛను కూడా రావడం లేదు తక్షణమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించాలని స్థానిక మహిళలు కోరుతున్నారు.



# గ్రామాల్లో ఆధునిక పెట్టుబడిదారీ భూస్వామ్య వ్యవస్థ బలపడుతుంది

## సామాజిక ఆర్థిక సమానత్వం కోసం ఉద్యమం

## ఘనంగా దొడ్డి కొమురయ్య 79 వర్ధంతి



**వైరా,(నేటి శుభోదయ):** గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక పెట్టుబడిదారీ భూస్వామ్య వ్యవస్థ బలపడుతుంది అని ఆర్థిక, సామాజిక అసమానతలు పెరుగుతున్న నేపథ్యంలో సమానత్వం కోసం ఉద్యమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం వైరా పట్టణ కార్యదర్శి గుమ్మా నరిసింహరావు అన్నారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడు లో తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79 వర్ధంతి ఘనంగా నిర్వహించారు . దొడ్డి కొమురయ్య చిత్రపటానికి ఇమ్మడి వీరభద్రం, పల్లె బోయిన కృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గుమ్మా నరిసింహరావు మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానంలో నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా దున్నే వాడికి భూమి, భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విసునూరు దేశ్ ముఖ్ ప్రాబల్యం ఉన్న ప్రాంతంలో కడివెండి గ్రామం లో ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన చైతన్యం తో తిరుగుబాటు లో భూస్వామ్య గుండాల కాల్పుల్లో అమరుడైన వీరుడు కొమురయ్య అని అన్నారు, దొడ్డి కొమురయ్య అమరత్వం స్ఫూర్తితో నయా భూ కేంద్రీకరణ కి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, సన్న, చిన్న కారు రైతులు సమిష్టిగా పోరాటం చేయాలని కోరారు, ఇంటి స్థలాలు, గృహ నివాసం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం గ్రామ కార్యదర్శి కామినేని రవి,పాపగంటి రాంబాబు,చిత్తారు మురళి, చిత్తారు కృష్ణ, పల్లె బోయిన వెంకటేశ్వరరావు, నరేంద్ర,మల్లేల మహేష్,దుద్దకూరి కొండలరావు, ఇల్లప్రోలు రాధాకృష్ణ, చేబ్రోలు హరి,పల్లె బోయిన లింగయ్య పాల్గొన్నారు.

# పాలేరు టెన్నల్ పనుల్లో అవకతవకలు

## శాకాంబరీ దేవి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు





యాడికి జూలై 04 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ **(నేటి శుభోదయ):** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య వీధిలో గల శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ పూజారులు తెలియజేశారు. ఆషాడమాసం రెండవ శుక్రవారం సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, శాకాంబరీ దేవి అలంకారం, సాయంత్రం లలితా సహస్రనామావళి, కుంకుమార్చన, మణిద్వీప వర్ణన, రథోత్సవం మహిళలచే కోలాట ప్రదర్శన చిన్నారులచే భక్తి పాటల కచేరి తీర్థ ప్రసాదాల పంపిణీ మొదలైన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆర్యవైశ్య సంఘ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆర్యవైశ్య యోజన సంఘం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు...

## తెలంగాణ వేగు చుక్క దొడ్డి కొమురయ్య వర్ధంతి జరిపారు

**బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ**



ఇబ్రహీంపట్నం జూలై 4 (నేటి శుభోదయ): బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీకమిటీ ఉపాధ్యక్షులు లపంగి రాజు అధ్యక్షతన తుర్కయాంజాల్ అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ ముఖ్య అతిథి గా పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి మాట్లాడుతూ గడీల పాలనపై గర్జించి రజాకార్ల వెన్నులో వణుకు పుట్టించిన బహుజన వీరుడు, తెలంగాణ పోరాటంలో తొలి సమిధ, నిజాం పై అలుపెరగని పోరాటం చేసిన వీర యోధుడు దొడ్డి కొమురయ్య అని కొమురయ్య గారిని ఆదర్శంగా తీసుకొని బహుజన రాజ్యాధికారం వైపు అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మల్లెల రఘు, మాజీ కార్యదర్శి జంతుక సైదులు, కోహెడ సెక్టార్ అధ్యక్షులు శీలం అంగద్ కుమార్, రాజు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు..

## మా వై.సి.పి,పార్టీ నుండి ఎవ్వరూ వేరే పార్టీల్లోకి వెళ్లలేదు

**వై.సి.పి,పార్టీకార్యకర్తలు, నాయకులు**



వి.ఆర్.పురం,జులై4(నేటి శుభోదయ ప్రతినిధి): అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం,వి.ఆర్.పురం, మండలం రేఖపల్లి పంచాయతీ అంబేద్కర్ కాలనీలో మా వై.సి.పి,కుటుంబాలు,వేరే పార్టీల్లోకి వస్తున్నారని కొంతమంది చెప్పు కుంటున్నారు.ప్రచారం చేసుకుంటున్నారు తప్ప మా అంబేద్కర్ కాలనీ,నుంచి ఒక్క కుటుంబం కూడా వేరేపార్టీల్లోకి వెళ్లలేదని, అంబేద్కర్ కాలనీ వాసులు, వై.సి.పి, నాయకులు తెలిపారు.శుక్రవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ,మేము ఏఇతరపార్టీల్లోకి వెళ్ళే ప్రసక్తే లేదని చెప్పారు. గ్రామంమొత్తం సమావేశం ఏర్పాటు చేసుకొని కొంతమంది మనమధ్యలో చిచ్చుపెట్టాలని చూస్తున్నారని వాళ్ళ ట్రాప్ లో పడొద్దన్నారు.ఈకార్యక్రమ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య,చీమల కాంతారావు,మాచర్ల వెంగళరావు,చీమల వెంకన్న,చీమలవెంకటేశ్వర్లు, మాచర్ల రాములు,గోలి కన్నయ్య,చీమల చిన్నబాబు,వరక వెంకటేశ్వర్లు, అంబేద్కర్ కాలనీ యూత్ మాచర్ల రిషి కుమార్,వరక రాజేంద్ర,చీమల భవాని శంకర్,నూనె రవీంద్ర,వరక రాహుల్,చీమల రంజిత్,చలికాని వీరబాబు,నాగు,మహిళ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సెల్ సిగ్నల్స్ అన్నాఇవ్వండి లేదా టవర్లన్నా పీకేయండి

**సి.పి.ఎం,పార్టీ**



వి.ఆర్.పురం,జులై 4(నేటి శుభోదయ ప్రతినిధి): మండల పరిధిలో దాదాపు ఏడు బి.ఎస్.ఎన్.ఎల్,సిగ్నల్ టవర్లు. ఒక ఎయిర్టెల్ టవర్ దానిలో జియోఉన్నా, సిగ్నల్స్ లేక మండల ప్రజలునా నా ఇబ్బందులు పడుతున్నారని, సి.పి.ఎం,పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ,అసలే గోదావరి వరదలు వచ్చేసమయం, ఈసమయంలో గోదావరివరదనీటి పెరుగుదల,తరుగుదలవిషయాలపై ప్రజలుఆందోళనలో ఉంటారు. ఈసమయంలోఈప్రాంతం మొత్తం సెల్ సిగ్నల్స్ ఫుల్లుగా కనబడుతున్నాయి.కానీ ఫోను వినబడదు.వాయిస్ కట్!కట్!నెట్ అయితే పొద్దాక తిరుగుడే,తిరుగుడు.ఫోన్ పే, గూగుల్ పే,ఏవీపనిచేయవు.ఇలాంటి సమయంలో ఈవిధంగా ఫోన్ సిగ్నల్స్ పనిచేయకపోవడంవల్ల మండలప్రజలు అయోమయంలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం సెల్ టవర్ క్రింద కూర్చున్నా సిగ్నల్స్ పనిచేసే పరిస్థితి లేదని ఆయన అసహనం వ్యక్తంచేశారు.ప్రభుత్వ కార్యాలయాలు సైతం నెట్ పనిచేయక ఉద్యోగస్తులు నా నా అవస్థలుపడుతున్నారు.టవర్లు పెట్టిన కంపెనీలు వాటికి బాధ్యులను ఇక్కడ నియమించకపోవడం ఏంటని దీనికిఎవరు బాధ్యతవహిస్తారని ఆయన ప్రశ్నించారు..సెల్ సిగ్నల్స్అన్నా ఇవ్వండి.లేదా టవర్లుఅన్నా తీసివేయండి. పనిచేయని సెల్ ఫోన్ టవర్లతో ప్రజలజేబులకు నెల,నెలా బిల్లు తప్పటం లేదని ఆయన విమర్శించారు.సిగ్నల్స్ ఇవ్వకపోతే త్వరలోనే అన్ని టవర్ల వద్ద భారీ ఎత్తునమండల వ్యాప్తంగా ఆందోళనచేస్తామని హెచ్చరించారు.ఈసమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు,ఎం.పి.టి.సి, పూనెం.ప్రదీప్ కుమార్,మండల కమిటీ సభ్యులు పొడియం శ్రీరామమూర్తి,పంకు సత్తిబాబు , గుండుపూడి లక్ష్మణరావు,వడ్లది రమేష్ ,పులి బొజ్జి,తొండం రాజు,సీరపు తాతబాబురెడ్డి,కమ్మ చిచ్చు సత్యనారాయణ,కారం సుందరయ్య,తుర్రం బాబురావు, కారం సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో హక్కుల కోసం పోరాటం చేద్దాం

**గిరిజన సంఘం నాయకులు పులి సంతోష్ కుమార్**



వి.ఆర్.పురం,జులై4(నేటి శుభోదయ ప్రతినిధి): అల్లూరి సీతారామరాజును, స్ఫూర్తిగా తీసుకొని మన హక్కులను మనమే కాపాడేవిధంగా,ప్రతీఒక్కరూ కృషి చేయాలని,ఆదివాసీ గిరిజన సంఘంజిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్,కోరారు. శుక్రవారంకూనవరం మండలంలోని టేకులబోర్ సెంటర్ లోని సీతారామరాజు 128 జయంతి పురస్కరించుకొని విగ్రహానికిపూలమాలవేసి,ఆదివాసిగిరిజనసంఘం, ఎస్.ఎఫ్.ఐ,ఆధ్వర్యంలోనివాళులర్పించారు. ఈసందర్భంగా పులి సంతోష్ కుమార్, మాట్లాడుతూ అల్లూరిసీతారామరాజు ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గిరిజనులను ఉద్యమానికిఅందరిని ఏకతాటిపై తీసుకొచ్చితమ హక్కులను కాపాడుకోవడానికి ఉద్యమాలను చేయించిన గొప్ప విప్లవవీరుడని కొనియాడారు. అల్లూరిసీతారామరాజు స్ఫూర్తిగా తీసుకొని మనహక్కులను కాపాడే విధంగా ప్రతిఒక్కరు కృషిచేయాలి అన్నారు.ఈకార్యక్రమంలోపాయం సీతారామయ్య,గిరిజన సంఘం నాయకులుజిల్లాఅధ్యక్షులు పూనెం ప్రదీప్ కుమార్,జిల్లా నాయకులు మడకం నాగమణి,పోడియం శ్రీరాములు,ఎస్.ఎఫ్.ఐ నాయకులు సోడా వినోద్,మేకల నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## టెండర్ ప్రక్రియ లేకుండా పనులు ప్రారంభించడం ఏంటి

## రూ 15 కోట్ల ఖర్చుపై వివరాలు వెల్లడించాలి

## యూ టీ పనులు ఆలస్యమైతే మళ్ళీ రైతులకు నష్టం

## బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు. పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్

## అండర్ టర్నల్ నిర్మాణ పనులు పరిశీలించిన బిజెపి నేతలు



ఖమ్మం, పాలేరు,**(నేటి శుభోదయ):** పాలేరు సాగర్ ఎడమ కాలువ అండర్ టెన్నల్ నిర్మాణ పనులపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, టెండర్ ప్రక్రియకు విరుద్ధంగా కాంట్రాక్టులు అప్పగించారని ప్రభుత్వంపై



ఆరోపణలు గుప్పించారు. శుక్రవారం పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా నాయకుల బృందం పాలేరు వద్ద జరుగుతున్న అండర్ టెన్నల్ పనులను పరిశీలించింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది అకస్మాత్తుగా సంభవించిన భారీ వర్షాలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు అనుసంధానంగా ఉండే అండర్ టెన్నల్ కొట్టుకుపోయిన విషాద ఘటనను వారు గుర్తు చేశారు. కాలువ తెగిపోవడం వల్ల ఆయకట్టు రైతులు పంటలు నష్టపోయారని, సాగు నిష్ప్రయోజనమై రైతులు అప్పుల్లో మునిగిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అనుభవం మరువకముందే ప్రభుత్వం తగిన గమనిక తీసుకోకుండా మరోసారి అదే తప్పిదాన్ని పునరావృతం చేస్తుందన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.15 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు చెబుతూనే, దానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించకుండా మౌనాన్ని పాటిస్తోందని బీజేపీ విమర్శించింది. కాంట్రాక్టు పద్ధతిలో పనులను అప్పగించడంలో అనేక అనుమానాస్పద అంశాలున్నాయని నేతలు తెలిపారు. పారదర్శకత లేకుండా టెండర్లను పక్కనపెట్టి ఇష్టానుసారంగా పనులను అప్పగించడం న్యాయపరంగా కూడా తప్పుపట్టదగిన చర్య అని పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని, వర్షాకాలం ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో ఈ పరిస్థితి రైతులకు మరోసారి చేదు అనుభవాన్ని మిగిల్చే అవకాశముందని హెచ్చరించారు. తక్షణమే పనులను వేగవంతం చేయకపోతే సాగర్ జలాలు ఆయకట్టుకు చేరక మళ్లీ పంటలు నష్టపోవడం అనివార్యమవుతుందన్న భావన రైతుల మధ్య వ్యాపిస్తోంది. పనుల్లో నాణ్యత లేకపోవడం స్పష్టంగా కనిపిస్తున్నందున వాటిపై సాంకేతిక పరిశీలన జరిపించాలని, నిధుల వినియోగంపై సమగ్ర ఆడిట్ చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేసింది. నిర్మాణ ప్రక్రియలో జరుగుతున్న అన్ని ఖర్చుల వివరాలను ప్రభుత్వం తక్షణమే బహిరంగ పరచాలని కోరారు. లేకపోతే ప్రజా సంఘాలతో కలిసి ఆందోళన కార్యాచరణ చేపడతామంటూ బీజేపీ నేతలు స్పష్టంగా హెచ్చరించారు. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదు, రైతుల హక్కులను కాపాడే పోరాటమని వారు స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం స్పందించే వరకు బీజేపీ కార్యకర్తలు కలెక్టరేట్ స్థాయిలో నిరసనలు, మండల కేంద్రాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పాలేరు అండర్ టెన్నల్ పనులు పూర్తవకపోతే, ఖమ్మం జిల్లాలో పలు మండలాలకు సాగర్ జలాల



చేరిక కష్టమవుతుందని బీజేపీ హెచ్చరించింది. రైతుల జీవనాధారమైన కాలువల పనులపై నిర్లక్ష్యం ప్రదర్శించడం క్షమించలేని తప్పు అని బీజేపీ నాయకులు నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నున్నా రవికుమార్, ఈ వి రమేష్, మందడపు సుబ్బారావు, రవి రాథోడ్, కోటమర్తి సుదర్శన్, హట్యా నాయక్ , గుత్తా వెంకటేశ్వరరావు, గడ్డం వెంకటేశ్వర్లు, పుణ్యవతి , పాగర్తి సుధాకర్ , జాటోత్ మధు నాయక్, బజ్జూరి మల్లారెడ్డి, బెల్లం మురళి, గుండా ఉపేందర్ రెడ్డి, మహేందర్ , వీరన్న, రజిని రెడ్డి, మణి,మేకలనాగేందర్,జ్వాలా గౌడ్,రవీందర్, బద్దం వెంకటరెడ్డి,శేఖర్ తదితర భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహనీయుల జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

**జిల్లా రెవెన్యూ అధికారి సంగీత తెలిపారు**



ఇబ్రహీంపట్నం జులై 4 (నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహిచిన కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత పాల్గొని కొణిజెటి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పని చేశారని, ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్ వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని,



వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రిగా కొంత కాలం తన సేవలు అందించారని, అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయుల ఆశయాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి అడ్మినిస్ట్రేషన్ అధికారి సునీల్ కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో లాయర్లకు యూనిఫాం క్లాత్ కిట్ల పంపిణీ

**కొత్తగూడెం బార్ అసోసియేషన్ బాధ్యులకు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది స్వామి రమేష్**



ఖమ్మం,**(నేటి శుభోదయ):** బార్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిద్ధం చేసిన యూనిఫామ్ క్లాత్ కిట్లను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది, ఇండియన్ బాడీ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు స్వామి రమేష్ కుమార్ తో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లాయర్లకు శుక్రవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, ఉద్యోగులకు ఎంపీ ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ బాధ్యులు లక్కినేని సత్యనారాయణ,కోనా చంద్రశేఖర్ గుప్తా, ఖమ్మం బాధ్యులు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో స్వామి వివేకానంద 123 వ వర్ధంతి వేడుకలు

**యువతకు ఆదర్శం స్వామి వివేకానంద - బెజ్జంకి డిగంబర్**



మంథని, జూలై-04 (నేటి శుభోదయ): స్వామి వివేకానంద గారి 123వ వర్ధంతిని పురస్కరించుకొని మంథని పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల స్వామి వివేకానంద గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామి వివేకానంద స్టాచ్యూ ఫౌండర్ అండ్ చైర్మన్ బెజ్జంకి డిగంబర్ మాట్లాడుతూ.... స్వామి వివేకానంద గారిని యువకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భారత దేశ గొప్పతనాన్ని సంస్కృతిని ప్రపంచ వ్యాప్తం చేసింది స్వామి వివేకానంద అని ఆయన పేర్కొన్నారు. చికాగోలో జరిగిన ప్రపంచ మత మహాసభల్లో హిందూ మత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద గారు అని ఆయన తెలిపారు.స్వామి వివేకానంద గారి మాటలు నేటి యువతకు గొప్ప మార్గదర్శకంగా ఉంటాయని ఆయనను ప్రతి ఒక్కరు కూడా ఆదర్శంగా తీసుకోవాలని, మంథని పట్టణంలో నేను ఈ విగ్రహం నెలకొల్పడాన్ని నా అదృష్టంగా భావిస్తున్నానని దీనికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మంథని అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్, సీనియర్ సిటిజన్ తాటి బుచ్చయ్య గౌడ్ ,సిపిఎం నాయకులు బావు రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఏపిలో జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు...!!

**(నేటి శుభోదయ):** జర్నలిస్ట్ లకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం. నేడు రెవిన్యూ శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు ప్రకటన.. ఇందు కోసం ముగ్గురు మంత్రులతో మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు.. మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొలుసుపార్థ సారథి, నారాయణలతో ఉప సంఘం ఏర్పాటు.. త్వరలో ఉపసంఘం భేటీ..

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



తాడేపల్లి **(నేటి శుభోదయ):** ఏపి విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయం లో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మన్యం వీరుడిని స్మరించుకుంటూ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట దీపక్, ఎవో శ్రీధర్ మరియు సిబ్బంది పూలు వేసి నివాళులు అర్పించారు. భారతావనికి స్వేచ్ఛను అందించేందుకు ప్రజలలో చైతన్యం నింపి, స్వాతంత్రోద్యమానికి దివిటీగా మారిన సమరయోధుడని అల్లూరి సీతారామరాజు సేవలను ప్రఖర్ జైన్ కొనియాడారు.

## ఉండవల్లి లో ఘనంగా వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు



తాడేపల్లి **(నేటి శుభోదయ):** మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా 78వ జయంతిని పురస్కరించుకొని ఉండవల్లి-1 గ్రామ సచివాలయం ఎదురుగా ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని మరలా రంగులు వేసి, కొత్త రైలింగ్ తో పాటు మెట్లను జనసేన నాయకులు జొన్న రాజేష్, జనసేన పార్టీ రాష్ట్ర ఐటీ విభాగం కోఆర్డినేటర్ చవ్వాకుల కోటేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ రైలింగును ఎపిఎంఎస్ఐడి చైర్మన్, జనసేన మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ప్రారంభించి, అనంతరం రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రంగా ఆశయాలను సాకారం చేసేందుకు, పేదరిక నిర్మూలనను లక్ష్యంగా పెట్టుకొని కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే దిశగా మేము కృషి చేస్తామన్నారు. రంగా పేదల అభ్యున్నతే లక్ష్యంగా జీవించి, సామాజిక న్యాయం కోసం అహర్నిశలూ పోరాడిన మహానాయకుడు రంగా స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని గడిపారని. ఆ మహనీయునికి ఘనమైన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. అనంతరం ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి మాట్లాడుతూ రంగా అభిమానులు అన్ని రాజకీయ పార్టీలలో ఉన్నారని రాజకీయాలకు అతీతంగా రంగా సేవలు రాష్ట్రంలో అందించారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతిరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ తిరుమలశెట్టి మురళీకృష్ణ, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి శ్రీధర్, తాడేపల్లి మండల కార్యదర్శులు చాముండేశ్వరి దేవి, ఇండ్ల జగదీష్, ఉండవల్లి గ్రామ అధ్యక్షులు రాజా రమేష్, జనసేన పార్టీ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు లతో పాటు నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్లలో మౌలిక వసతులపై నోడల్ అధికారులు దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు




నగర పాలక సంస్థ, గుంటూరు(తేది: 4-7-2025 నేటి శుభోదయ బ్యూరో గుంటూరు/ కృష్ణ/ప్రకాశం): అన్నక్యాంటీన్లలో మౌలిక వసతులపై నోడల్ అధికారులు దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం ఐడి హాస్పిటల్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని అన్న క్యాంటీన్లలో సమగ్ర మౌలిక వసతులు ఉండేలా నోడల్ అధికారులు ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రధానంగా లైట్లు, త్రాగునీరు, పారిశుధ్యంపై దృష్టి సారించాలని ఆదేశించారు. క్యాంటీన్ పరిసరాల్లో సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, వర్కింగ్ కండిషన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా క్యాంటీన్ సిబ్బందికి సహకరిస్తూ, నిర్దేశిత విధానంలో ఆహారం తీసుకోవడం, తిన్న ప్లేట్ లు పెట్టడం చేయాలన్నారు.

# ఆగస్టు నుంచి కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

- పేదలకు ఇళ్ల స్థలాలపై రెవెన్యూ, మునిసిపల్, హౌసింగ్ మంత్రులతో సబ్ కమిటీ
- అభ్యంతరం లేని నివాస స్థలాకు డిసెంబర్ లోగా రెగ్యులరైజేషన్ పూర్తి
- 2027 డిసెంబర్ నాటికి రీ సర్వే 2.0
- భూ వివరాలు దృశ్యరూపంలో కనిపించేలా ప్రత్యేక పోర్టల్
- ఫ్రీ హోల్డ్ భూములపై జీవోఎం సూచనల ఆధారంగా నిర్ణయం
- ప్రోటోకాల్ విధుల నుంచి రెవెన్యూ సిబ్బందికి మినహాయింపు
- ఏ మంత్రి పర్యటన కు వెళితే ఆ శాఖ అధికారులే ప్రోటోకాల్ లో వెళ్లేలా ఆదేశాలు
- సచివాలయంలో నిర్వహించిన రెవెన్యూ శాఖపై రివ్యూలో సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు



అమరావతి:(నేటి శుభోదయ బ్యూరో గుంటూరు/కృష్ణ/ప్రకాశం) ప్రజల సమస్యల పరిష్కారం ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ శాఖ అనునిత్యం పనిచేయాలి, శాఖ పరిధిలో తెచ్చే ప్రతి కార్యక్రమం కూడా ఆ దిశగానే ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రెవెన్యూ శాఖ లో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపితే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని...గత ప్రభుత్వం కారణంగా తలెత్తిన సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రజలకు సాంత్వన చేకూర్చాలని సిఎం అన్నారు. ఈ విషయంలో గ్రామ స్థాయి ఉద్యోగి నుంచి రాష్ట్ర స్థాయి అధికారి వరకు సాంకేతికతను ఉపయోగించుకుని క్షేత్ర స్థాయిలో ఫలితాలు వచ్చేలా చూడాలని సిఎం సూచించారు. శుక్రవారం సచివాయంలో రెవెన్యూ శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు రెండు గంటల పాటు సమీక్ష చేశారు. భూ సమస్యలు, ప్రజల అర్జీలు, రెవెన్యూ శాఖలో సేవలు సులభతరం చేసేందుకు తీసుకుంటున్న చర్యలతో పాటు వివిధ అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ"అక్టోబర్ నాటికి ప్రతి ఒక్కరికీ శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి. ప్రభుత్వం వచ్చిన తరువాత 43.89 లక్షల మందికి కుల ధ్రువీకరణ ప్రతాల అందేజేశారు. మిగిలిన వారికి కూడా వీటిని అందించాలి. ఒకసారి ధృవీకరణ పత్రం పొందితే, వారి కుటుంబ సభ్యులకు ఆటోమేటిక్ గా ఆ డాటా ఆధారంగా కుల ధృవీకరణ పత్రం వచ్చేలా చూడాలి. ఎస్సీలకు స్మశాన వాటికల స్థలాల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలి. 363 హేబిటేషన్స్ కు స్మశాన వాటికలకు స్థలాలు ఇవ్వాలి. దీనికి భూసేకరణ కోసం రూ. 137 కోట్లు అవసరం. వచ్చే రెండు మూడేళ్లలో పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమం పూర్తి చేయాలి అన్నారు.

## జర్నలిస్ట్ లకు ఇళ్ళ స్థలాలు

"జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం గ్రాంట్స్ కింద ఇచ్చే అంశాన్ని పరిశీలించండి. ఈ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ఉండడంతో...ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంలో న్యాయపరమైన సలహాలు తీసుకోండి. రాష్ట్రంలో ఇల్లు, ఇంటి స్థలం లేని వాళ్లు ఉండకూడదు. రెండేళ్లలో అందరికీ ఇంటి స్థలం ఇవ్వాలి. అలాగే మరో రెండేళ్లలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి. అంటే వచ్చే 4 ఏళ్లలో ప్రతి ఒక్కరికి ఇల్లు అనే లక్ష్యాన్ని చేరుకోవాలి. ఇళ్ల స్థలాలకు ఈ ఏడాది కాలంలో ఇప్పటి వరకు 99,390 మంది అప్లై చేశారు. దీని కోసం 2,051 ఎకరాలు అవసరం. మ్యానిఫెస్టో చెప్పినట్లు పట్టణాల్లో 2 సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల కోసం భూ సేకరణ సేకరణ చేసి ఇద్దాం. అర్బన్ లో టిడ్కో ఇళ్లు ఇస్తాం....రూరల్ లో మూడు సెంట్ల తో స్థలాలు ఇద్దాం. దీనిపై క్యాబినెట్ రెవెన్యూ, హౌసింగ్, మునిసిపల్ మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేద్దాం" అని సిఎం అన్నారు. రెవెన్యూ శాఖలో ప్రజల అర్జీపై అధికారులు మాట్లాడుతూ" కూటమి ప్రభుత్వ వచ్చిన తరువాత నిర్వహించిన 17600 రెవెన్యూ సదస్సుల్లో 1.85 లక్షల దరఖాస్తులు ప్రజల నుంచి వస్తే వీటిలో 1,85,049 పరిష్కారం అయ్యాయి. ఇంకా 668 మాత్రమే పెండింగ్ లో ఉన్నాయి. అలాగే ఏడాదిలో రెవెన్యూ శాఖలకు సంబంధించి 4,50,603 గ్రీవియన్స్ వచ్చాయి. వీటిలో 3,99,645 పరిష్కారం చూపాం. ఆటో మ్యూటేషన్స్ లో 1.93 లక్షలు ధరఖాస్తులు వస్తే...వాటిలో 1.77 లక్షలు పరిష్కరించాం. ప్రజల అర్జీల పరిష్కారం విషయంలో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తున్నాం. అధికారుల స్థాయిలో పరిష్కరించలేని సమస్యలు, న్యాయపరమైన చిక్కులు ఉన్న సందర్భాల్లో ప్రజలకు వాటిపై వాస్తవాలు వివరిస్తున్నాం. గత ప్రభుత్వ అక్రమాలకు వేదికగా చేసుకున్న భూముల ఫ్రీ హోల్డ్ వ్యవహారంపై జీవోఎం 10 రకాల సూచనలు చేసింది. దీనిపై ఈ నెల 9వ తేదీన మరో మారు మంత్రుల సబ్ కమిటీ సమావేశం ఉంది అని అధికారులు వివరించారు. జీవోఎం ఇచ్చిన 10 సూచనల్లో 8 సూచనలకు సిఎం కూడా అంగీకారం తెలిపారు. దీనిపై మంత్రుల కమిటీలో మరింత చర్చించి ప్రభుత్వం ముందుకు వెళ్లనుంది. అక్టోబర్ నాటికి ఫ్రీ హోల్డ్ అంశానికి పూర్తి పరిష్కారం చూపాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులకు స్పష్టం చేశారు.

## సర్వే రాళ్లపై బొమ్మల తొలగింపు పూర్తి

ముఖ్యమంత్రి మాట్లాడుతూ "గత ప్రభుత్వంలో జగన్ సర్వే రాళ్లపై తన బొమ్మలు ముద్రించుకున్నాడు. వీటికి సంబంధించి 77.9 లక్షల సర్వే రాళ్లపై పేర్లు, బొమ్మల తొలగింపు పూర్తి చేశారు. అలాగే సర్వే పూర్తయిన భూ యజమానులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను ఆగస్టు నాటికి అందచేయండి. ముద్రణ పూర్తి చేసి 21.86 లక్షల మందికి తొలివిడతగా పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వండి. ప్రతి పట్టా దారు పాసు పుస్తకంపై క్యూఆర్ కోడ్ తో పాటు....ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి భూ యజమాని తమ భూమి వివరాలు వ్యక్తి గతంగా తెలుసుకునే వెసులుబాటు కల్పించాలి. ఆధార్ కార్డు తో సమగ్ర భూ వివరాలు రావాలి. తమ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియాలి. అదే విధంగా ప్రభుత్వం తెచ్చిన కొత్త జీవోలు, పాలసీలకు అనుసరించి....అన్ని ఉత్తర్వులతో కలిపి కొత్త రెవెన్యూ మాన్యువల్ ఆగస్టు నాటికి తేవాలి. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తుల పరిష్కారంపై ప్రైవేటు టీంతో ఆడిటింగ్ చేయాలి. అప్పుడు సమస్యల పరిష్కారం పై ఒక అంచనా వస్తుంది. అలాగే ప్రజలు అనధికారికంగా ఉంటున్న అభ్యంతరం లేని ప్రాంతాల్లో రెగ్యులరైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలి. డిసెంబర్ లోపు ఈ తరహా అన్ని ధరఖాస్తులు పరిశీలించి రెగ్యులరైజేషన్ పూర్తి చేయాలి. వాట్సాప్ గవర్నెన్స్ లో 56 సర్వీసులు ఉన్నాయి. వాడుకలో లేని సర్వీసులను తొలగించాలి. మన మిత్రలో 9 లక్షల మంది సర్వీసులు కోసం రిక్వెస్టులు పెట్టారు. అయితే సర్వీసులు పొందిన వారు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారా లేదా అనేది కూడా చూడాలి. వారసత్వంగా వచ్చే భూములును పంచుకునే విషయంలో రూ.100 చెల్లించి సక్సెషన్ చేసుకోవచ్చు. ఆ భూమి విలువ రూ. 10 లక్షల విలువైన ల్యాండ్ అయితే రూ. 100...ఆ పైన విలువైన ల్యాండ్ అయితే రూ. 1000 చెల్లించి సక్సెషన్ చేసుకోవచ్చు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి గ్రామ వార్డు సిబ్బందికి అవసరమైన అధికారాలు ఇవ్వాలి. అలాగే రీసర్వే 2.0కు ఆర్థిక సమస్య రాకుండా చూడండి. కేంద్రం ఇచ్చే నిధులను రీ సర్వేకే ఇవ్వండి. డిసెంబర్ 2027 రాష్ట్రంలో ప్రతి గ్రామంలో రీ సర్వే 100 శాతం పూర్తి చేయాలి. రీ సర్వే పూర్తి అయ్యేవరకు గ్రామ వార్డు సచివాలయాల్లో సర్వేయర్లను యథావిధిగా కొనసాగించాలి. ప్రతి మూడు నెలలకు దీనిపై సమీక్ష చేస్తాము. అదే విధంగా నాలా చట్టం రద్దుకు అవసరమైన కసరత్తు పూర్తి చేసి క్యాబినెట్ ముందుకు తీసుకురావాలి" అని సిఎం చెప్పారు.

## రెవెన్యూ వాళ్లకు ప్రోటోకాల్ డ్యూటీల నుంచి మినహాయింపు

రెవెన్యూ అధికారులపై తీవ్రమైన పని ఒత్తిడి ఉంటుందని..దీని కారణంగా కూడా సేవల విషయంలో పూర్తి స్థాయి ఫలితాలు రావడం లేదని అధికారులు తెలిపారు. జిల్లాలకు, తమ ప్రాంతానికి ఏ మంత్రి వచ్చినా, మరే అధికారి వచ్చినా ప్రోటోకాల్ విధులు తాసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు చూస్తున్నారని.. దీని కారణంగా వారి అసలు పని మరుగున పడుతుందని సిఎం దృష్టికి తెచ్చారు. దీనిపై సిఎం మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు ప్రోటోకాల్ డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని చెప్పారు. జిల్లాల్లో కూడా జిఏడి తరుపున ప్రోటోకాల్ నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని అన్నారు. దీని కోసం జిల్లా స్థాయిలో అవసరమైన విధంగా ప్రోటోకాల్ విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని సిఎం సూచించారు. మంత్రులు జిల్లాలకు వెళ్లినప్పుడు వాళ్ల శాఖ అధికారులు వెళితే సరిపోతుందని సిఎం అన్నారు. అలాగే డిప్యూటీ కలెక్టర్ పోస్టు అనేది పనిష్మెంట్ పోస్టు కాదని....వాళ్లకు అవసరమైన సదుపాయాలు కల్పించి వారితో పనిచేయించుకోవాలని సిఎం చెప్పారు.

## భూ వివరాలు కనిపించేలా పోర్టల్

రెవెన్యూ శాఖ తీసుకువస్తున్న కొత్త పోర్టల్ గురించి రివ్యూ లో అధికారులు సిఎంకు వివరించారు. రాష్ట్ర పరిధిలో ఏరకమైన ల్యాండ్ ను అయినా ఆ పోర్టల్ ద్వారా ఫిజికల్ గా చూడవచ్చు. పోర్టల్ లో సదరు ల్యాండ్ ను మార్క్ చేయగానే ఆ ల్యాండ్ యజమాని నుంచి సమస్త వివరాలు అక్కడ కనిపిస్తాయి. హద్దులతో సహా ఆ ల్యాండ్ వివరాలు తెలుసుకోవచ్చు. ఆ ప్రాంతంలో ఉన్న అడవులు, ప్రభుత్వ భూములు, రోడ్లు, నీటి ప్రాంతాలు, చెరువులు, ఆక్రమణల్లో ఉన్న స్థలాలు, వివాదాల్లో ఉన్న స్థలాల వివరాలు కూడా స్క్రీన్ మీద కనిపిస్తాయి. ఎవరైనా భూమి అమ్మాలన్నా కొనాలన్నా కూడా పక్కాగా ఆ ల్యాండ్ ఎవరి పేరుతో ఉందో చూడా చూడవచ్చు అని అధికారులు సూచించారు. ఇతర శాఖలతో కూడా సమన్వయం చేసుకుని ఈ పోర్టల్ ను సమగ్రంగా తీసుకురావాలని సిఎం సూచించారు. దీనికి ఆలోచించి మంచి పేరు పెట్టాలని అధికారులకు సిఎం సూచించారు. గతంతో పోల్చుకుంటే రెవెన్యూ శాఖ పనితీరు కొంత గాడిన పడిందన్న సిఎం....ప్రజల సమస్యల పరిష్కారంలో, పూర్తి స్థాయి సంతృప్తి సాధించడంలో మరింత ఎఫెక్టివ్ గా పనిచేయాలని సూచించారు. సమీక్షలో మంత్రి అనగాని సత్య ప్రసాద్, సిసిఎల్ జి.జయలక్ష్మి తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మేం బి.జె.పి,పార్టీలోకి వెళ్ళలేదు....

### వై.సి.పి,పార్టీలోనే వున్నాం.... అన్నవరం గ్రామస్థులు...



వి.ఆర్.పురం,జులై4(నేటిశుభోదయ ప్రతినిధి)రేఖపల్లి గ్రామపంచాయతీపరిధిలోని అన్నవరం,గ్రామంలో బూత్ కన్వీనర్లు కుంజా చిన్నరాముడు, కుంజా రాజు,అధ్యక్షుతన అన్నవరంగ్రామంలో వై.సి.పి, మండల నాయకులు సమావేశం శుక్రవారం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా,జిల్లా అధికార ప్రతినిడి చిక్కాల బాలకృష్ణ (బాలు)మాట్లాడుతూ,బి.జె.పి,కి సంబంధించిన ఒకవ్యక్తి అన్నవరం గ్రామంవెళ్లి టేకులబోరులో స్వచంద సంస్థ మీటింగ్ ఉందని ఆమీటింగ్ కి వచ్చినట్లు అయితే గోదావరివరద సమయంలో మీకునిత్యావసరాలు, టార్పాలిన్ లు,దోమతెరలు, ఇస్తారని చెప్పటం జరిగినదని,నిజమేకదాని నమ్మిన కొంతమంది ఆమీటింగ్ వెళ్ళటం జరిగినదని,అక్కడ బి.జె.పి,పార్టీకి సంబంధించిన నాయకులు కొంతమందిఉంటే వారికీ పోలవరం ముంపులో మాఅన్నవరంగ్రామాన్ని చేర్చాలని,ఒకమొమోరాండం ఇవ్వటంజరిగినదని ఈవిషయం ఆసరాగాచేసుకొని కొంతమంది తప్పుడు ప్రకటన చేశారన్నారు.అంతే గాని!ఎవరు బి.జె.పి,పార్టీలోకి వెళ్లలేదని ఇటువంటి తప్పుడు ప్రకటనలు మానుకోవలని,హితవు పలికారు. మేమంతా వైసి.పి,పార్టీలోనే ఉన్నామని,మాకు తప్పుడు సమాచారం ఇచ్చారని,ఇటువంటి తప్పుడు ప్రకటనలు చేస్తే చూస్తూ ఊరుకోమని జాగ్రత్తగా ఉండాలని వారన్నారు.ఈసమావేశ కార్యక్రమంలో మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు,ఎస్.సి,సెల్ రాష్ట్రా నాయకులు మాచర్ల గంగయ్య,ఆర్.టి.ఐ,విభాగంజిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, ఎస్.సి, సెల్ నాయకులు మాచర్ల వెంగలరవు,మండల నాయకులు మోడెమ్ నరేష్,చీమల కాంతారావు,మడకం కన్నారావు, ముత్యాల జైరాజు,మహిళా కార్యకర్తలు కొవ్వశి వెంకమ్మ, కుంజా బుల్లెమ్మ,మాజీ సర్పంచ్ మడకం జోగామ్మ,బురక లక్ష్మి, బురక దుర్గరావు,బురక నాగయ్య, బురక రమేష్,బురక ముత్తయ్య బేతి సరయ్య,బురక అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



# జులై 07 కు చింతపట్లలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణకు రంగం సిద్ధం

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశించారు

### ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు జరగాలని పిలుపునిచ్చారు

### చింతపట్ల గ్రామంలో జండా దిమ్మను ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు



యాచారం మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో మండల నాయకులు ముత్యాలు మాట్లాడుతూ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయనికే దేశంలో అనేక మతతత్వ పార్టీలు సమాజంలో నడుస్తున్నాయి మాదిగల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు స్వాతంత్రం వచ్చి ఇన్ని రోజులైనా మాదిగలకు స్వేచ్ఛ లేకుండా పోయింది అన్నారు కనుక ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులైన మందకృష్ణ మాదిగ అన్నగారి ఆదేశాల మేరకు చింతపండులో ఉన్నటువంటి మాదిగ సోదరులు అందరు కూడా జులై 7న జెండా ఆవిష్కరణలో పాల్గొనాలని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగల ఐక్యత అయిన ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులు ఎమ్మార్పీఎస్ మండల్ ఇన్చార్జి బోడ ముత్యాలు అలాగే గ్రామ ఎంఎస్పి అధ్యక్షుడు జోగు సత్యం పులగళ్ల బాలరాజ్ కొంద్ర శంకర్ మస్కు శేఖర్ తొట్ట జంగయ్య జోగు మహేష్ గండు బుచ్చయ్య కుంటూరు మల్లేష్ వర్మ నా పేరు పాల్గొనడం జరిగింది

# పీపీపీ... పేద విద్యార్థుల నెత్తిన ప్రభుత్వ టోపీ!!

### వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వినోద్

### 7న నిరసన వీసీకి వినతిపత్రం సమర్పణ




(నేటి శుభోదయ బ్యూరో గుంటూరు/కృష్ణ/ప్రకాశం): పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసే కుట్రలకు కూటమి ప్రభుత్వం తెరతీసిందని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్ ఆరోపించారు. అందులో భాగంగానే ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం పేరిట ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు పూనుకుని పేద విద్యార్థుల నెత్తిన టోపీ పెడుతున్నట్లు ఆయన చెప్పారు. వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య పిలుపు మేరకు దీనికి నిరసన తెలియజేస్తూ సోమవారం విజయవాడలోని ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో వినోద్ మాట్లాడుతూ, నిరుపేద విద్యార్థులను డాక్టర్లుగా తీర్చిదిద్దేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ 8వేల 500 కోట్ల వ్యయంతో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను కొత్తగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసే పన్నాగం పన్నారని విమర్శించారు. దీని వలన కొన్ని వేల మంది మెరిట్ విద్యార్థులకు ఎంబిబిఎస్ విద్య దూరమౌతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో కీలక నేతగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెడికల్ కళాశాలను 100% ప్రభుత్వ కళాశాలలుగా కొనసాగిస్తామని తొలుత విద్యార్థులకు హామీ ఇచ్చారని.. తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారాయణ మెడికల్ కళాశాల వంటి ప్రైవేటు విద్యాసంస్థలకు దోచి పెట్టేందుకే పీపీపీ విధానాన్ని తీసుకువచ్చారన్న వాస్తవం అందరికీ తెలుసునని.. ఆయన ఆరోపించారు. ఫలితంగా వైద్య కళాశాలలు పూర్తిగా కార్పొరేట్ శక్తుల పరమై రాష్ట్రంలో పేద మెరిట్ విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య కలగానే మిగిలిపోతుందన్నారు. దీనివల్ల నష్టపోయేది కేవలం విద్యార్థులు మాత్రమే కాదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలలు ఏర్పడితే కొన్ని వందల పడకలతో కూడిన ప్రభుత్వ ఆసుపత్రి కూడా ఏర్పడుతుందని.. తద్వారా లక్షల మంది పేద వర్గాల ప్రజలకు ఉచిత వైద్యం అందుతుందని.. ఆయన తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం వలన అటు పేద విద్యార్థులు వైద్య విద్యకు, ఇటు పేద ప్రజలు వైద్య సేవకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విలువైన ప్రజాధనం, ప్రభుత్వ ఆస్తులను నిలువు దోపిడి చేయడం కోసం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీపీపీ విధానాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన తెలిపారు. అందుకే సోమవారం దీనికి నిరసనగా విజయవాడలోని ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు వినతిపత్రం సమర్పించాలని నిర్ణయించడం జరిగిందని వినోద్ వివరించారు. విలేకరుల సమావేశంలో విద్యార్థి నాయకులు విఠల్, గంటి, రవి, జగదీష్, అజయ్ తాడికొండ, కోటి, అజయ్, అరుణ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన చిట్టి బాబును సన్మానించిన పిడుగు శ్రీనివాసులు మిత్ర బృందం





నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): ప్రకాశం జిల్లా బహుజన్ సమాజ్ వాది పార్టీ అధ్యక్షులుగా పామూరు పట్టణానికి చెందిన ఒంగోలు చిట్టి బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బహుజన్ సమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి గౌతమ్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా పామూరు పట్టణ ప్రముఖులు ఒంగోలు చిట్టి బాబుని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, పత్తు మస్తాన్, ఆర్ఆర్ రఫీ, తడికమల్ల సుబ్బారావు, వై అస్లీమ్, గుత్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# వేణుగోపాల్ రెడ్డికి అభినందనలు తెలిపారు

### ప్రముఖ సంఘ సేవకులు బజారుభక్షపతి



ఇబ్రహీంపట్నం, జులై 04(నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో 15వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన వెదిరే వేణుగోపాల్ రెడ్డి గారికి ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇబ్రహీంపట్నంలో జరిగిన ఈ కార్యక్రమంలో భిక్షపతి, వేణుగోపాల్ రెడ్డి న్యాయ రంగంలోని అసాధారణ సేవలను, నిబద్ధతను, సమాజం పట్ల ఆయన చూపే సమర్పణ భావాన్ని కొనియాడారు. నిరుపేదలకు న్యాయం అందించి, సమాజంలోని వెనుకబడిన వర్గాలకు సేవలు అందించాలని భిక్షపతి ఈ సందర్భంగా కోరారు. వేణుగోపాల్ రెడ్డి నియామకం న్యాయ వ్యవస్థలో సమర్థవంతమైన సేవలకు, నీతి నిజాయితీలకు ఒక గొప్ప గుర్తింపుగా భావిస్తూ, ఆయన ఈ పదవిలో మరింత ఉన్నతంగా రాణిస్తారని భిక్షపతి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొట్టంల ఆంజనేయులు కూడా పాల్గొని, వేణుగోపాల్ రెడ్డి నిరంతర సామాజిక సేవలను ప్రశంసించారు.

# అల్లూరి జయంతి, పింగళి వెంకయ్య స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా

### లయన్స్ క్లబ్ రాయలచెరువు ఆధ్వర్యంలో ఘన నివాళులు



యాడికి జూలై 4 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన మహానుభావుడు అల్లూరి సీతారామరాజు జయంతి, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతి, భారతీయ యువతకు స్ఫూర్తిగా నిలిచిన స్వామి వివేకానంద వర్ధంతిని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ రాయలచెరువు ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి క్లబ్ ప్రెసిడెంట్ కె. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు.కార్యక్రమం ప్రారంభంలో ఈ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, దీపారాధన చేయడం జరిగింది. అనంతరం దేశభక్తిని చాటే నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా ప్రసంగించిన సభ్యులు పేర్కొంటూ "అల్లూరి సాహసం, పింగళి వెంకయ్య దేశభక్తి, స్వామి వివేకానంద ఆధ్యాత్మిక దృక్పథం ం ఇవన్నీ నేటి యువతకు దిశానిర్దేశం చేస్తాయి. వీరి ఆశయాలను తెలుసుకొని, అనుసరించటం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడవచ్చు" అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ప్రసాద్, ఇస్మాయిల్, సత్యనారాయణ, కులశేఖర్ నాయుడు, సూర్యనారాయణ, మంజు, రవికుమార్ రెడ్డి, రవి ప్రసాద్, మురళి, శేషనంద్ రెడ్డి, ట్రెజరర్ అల్లా బకాష్, సెక్రటరీ రామ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.ఈ నివాళుల కార్యక్రమం ద్వారా లయన్స్ క్లబ్ ఒకవైపు దేశభక్తిని గౌరవించగా, మరోవైపు యువతలో చైతన్యం నింపే ప్రయత్నం చేసింది.

# మాజీ మంత్రి అంబటి రాంబాబు కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక

- చంద్రబాబు కోసం పనిచేస్తున్న అజ్ఞాత పోలీస్ ముఠా
- రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేసేందుకే ఈ ముఠా ఏర్పాటు
- పోలీస్ వ్యవస్థతో ఈ ముఠానే అన్ని తప్పులు చేయిస్తోంది
- ఈ ముఠాలోని ఎవరినీ వదిలిపెట్టేది లేదు
- తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు
- మార్కాపురంలో పవన్ కళ్యాణ్ చెప్పినవన్నీ సినిమా డైలాగులే
- చంద్రబాబు ఇచ్చే స్క్రిప్ట్‌ను చదవడమే పవన్ పని
- చంద్రబాబు, లోకేష్‌ల నుంచి పవన్‌కు డబ్బు మూటలు అందుతున్నాయి
- పాలనలో డిప్యూటీ సీఎంగా పవన్ భాగస్వామ్యం ఏదీ?
- వైయస్ఆర్‌సీపీని అడ్డుకునే సత్తా పవన్, చంద్రబాబులకు లేదు
- మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం



తాడేపల్లి(తాడేపల్లి నేటి శుభోదయ బ్యూరో గుంటూరు కృష్ణ ప్రకాశం) :రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు తనకు అనుకూలమైన రిటైర్డ్, సర్వీస్‌లో ఉన్న ఐపీఎస్‌లతో కలిపి ఒక అజ్ఞాత ముఠాను చంద్రబాబు ఏర్పాటు చేసుకున్నారని వైయస్ఆర్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ అజ్ఞాత ముఠా పర్యవేక్షణలో వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపైన ఎలా తప్పుడు కేసులు బనాయించాలి, ఎలా దాడులు చేసి అరాచకం సృష్టించాలో వ్యూహరచన జరుగుతోందని అన్నారు. ఈ ముఠాలో ఎవరెవరు ఉన్నారో తమకు తెలుసునని, వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇంకా ఆయనేమన్నారంటే... రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై తెలుగుదేశం గూండాలు దాడులు చేస్తున్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఇష్టారాజ్యంగా కేసులు పెడుతున్నారు. మూడు దాడులు - ఆరు తప్పుడు కేసులుగా రాష్ట్రంలో పాలన సాగుతోంది. గుంటూరుజిల్లా పొన్నూరు మండలంలోని మన్నవ గ్రామ సర్పంచ్ నాగమల్లేశ్వరరావు మీద స్థానిక ఎమ్మెల్యే ప్రోత్సాహంతో టీడీపీ గూండాలు తీవ్రస్థాయిలో దాడి చేశారు. ఆయన చావుబతుకుల మధ్య చికిత్స పొందుతున్నారు. ఈ రాష్ట్రంలో చంద్రబాబు, లోకేష్‌లు రెడ్‌బుక్ పాలన, పొలిటికల్ గవర్నెన్స్‌తో భయోత్పాతాన్ని సృష్టిస్తున్నారు. వీటన్నిటి వెనుక ఒక అజ్ఞాత యంత్రాంగాన్ని నడుపుతున్నారు. చంద్రబాబుకు అత్యంత సన్నిహితులైన రిటైర్డ్ ఐపీఎస్‌లు, ఇప్పుడు సర్వీసులో ఉన్న ఐపీఎస్‌లు కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. పోలీస్ వ్యవస్థ ఉన్నది సమాజంలో శాంతిభద్రతలను కాపాడటానికి, కానీ దానికి బదులుగా దాడులు ఎలా చేయాలనే దానికి వ్యూహకర్తలుగా ఉన్నారు. చంద్రబాబు ఆదేశాలు ఇస్తారు, ఈ అజ్ఞాత పోలీస్ అధికారులు కిందిస్థాయి వారితో దానిని ఆచరణలోకి తీసుకువస్తున్నారు. ఈ అజ్ఞాత ముఠాలోని వారందరూ మాకు తెలుసు, సమయం వచ్చినప్పుడు వారి సంగతి చూస్తాం. వైయస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పుడు వారి ఆగడాలను ప్రజల ముందు పెడతాం. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. గూగుల్ టేక్ అవుట్లు మాకూ ఉన్నాయి. ఈ అజ్ఞాత ముఠా ఏం చేస్తుందో పరిశీలిస్తున్నాం. చంద్రబాబును రక్షించడానికి, మమ్మల్ని భక్షించడానికి పనిచేస్తున్న ఈ ముఠాను వదిలిపెట్టే ప్రసక్తే లేదు.

### ఈ కేసులే అజ్ఞాతముఠా అరాచక వ్యూహాలకు నిదర్శనం

పల్నాడు గుండ్లపాడు అనే గ్రామంలో రెండు తెలుగుదేశం వర్గాలు కొట్టుకుని, ఇద్దరు చనిపోయారు. ఈ సంఘటనపై విచారణ జరిపిన పల్నాడు ఎస్పీ దీనిపై మీడియా ముఖంగా మాట్లాడారు. టీడీపీలోని రెండు వర్గాలు కొట్టుకున్నాయి, ఇది టీడీపీ గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణ, దానిలోనే ఈ మరణాలు జరిగాయని ప్రకటించారు. ఈ ఘటన జరిగిన తరువాత చంద్రబాబు కనుసన్నల్లోని అజ్ఞాత పోలీస్ అధికారులతో కూడిన ముఠా పల్నాడు ఎస్పీతో మాట్లాడి, ఆ కేసును ఎలా రాజకీయం చేయాలి, దానిలో ఎవరిని ఇరికించాలి, ఎవరిపైన కేసులు బనాయించాలో సూచించారు. ఆ వెంటనే జిల్లా ఎస్పీ కేసులోని అసలు నిజాలను పక్కకుపెట్టి, రాజకీయంగా వైయస్ఆర్‌సీపీ నేతలపై కేసులు నమోదు చేశారు. దీనిలో భాగంగానే ఈ ఘటనతో ఎటువంటి సంబంధం లేని వైయస్ఆర్‌సీపీ నేతలు పిన్నెల్లి సోదరులపై అక్రమంగా కేసులు బనాయించారు. వైయస్ జగన్ ఇటీవల సత్తెనపల్లిలో పర్యటించినప్పుడు పోలీసులు కనీస రక్షణ కల్పించలేదు. ఆయన వాహనం ప్రయాణించే చోట పోలీస్ సిబ్బంది, రోప్ పార్టీలు లేవు. ఈ పర్యటనలో ఒక కారు ఢీ కొనడంతో సింగయ్య అనే వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటనపై పల్నాడు ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ సింగయ్యను ఢీ కొట్టింది వైయస్ జగన్ కాన్వాయికి చెందిన కారు కాదు, అంతకు ముందుగానే ప్రయాణించిన ఒక ప్రైవేటు కారు అంటూ దాని నంబర్‌తో సహా మీడియాకు వివరించారు. గుంటూరు ఎస్పీ కూడా దానినే ధ్రువీకరించారు. కానీ తరువాత జరిగిన అజ్ఞాతముఠా ఆదేశాలతో పోలీసులు ఈ కేసును మార్చేసి వైయస్ జగన్‌పై నెపాన్ని మోపేందుకు తప్పుడు కేసులు కట్టారు. ఇదే ఘటనపై సాక్షాత్తు సీఎం చంద్రబాబు మాట్లాడుతూ వైయస్ జగన్ కారు కింద పడ్డ సింగయ్యను కుక్కపిల్లను లాగేసినట్లుగా లాగేశారంటూ అత్యంత దారుణమైన భాషతో మాట్లాడారు. సింగయ్యను ఆటోలో ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నిస్తే పోలీసులే అడ్డుకున్నారు. అంబులెన్స్‌లో ఎక్కేప్పుడు సింగయ్య బతికే ఉన్నాడు. అంతకు ముందు ఆయన అందరితోనూ మాట్లాడారు, తన భార్య ఫోన్ నెంబర్ ఇచ్చి, వారితో ఫోన్‌లో కూడా మాట్లాడారు. అంబులెన్స్‌లోకి ఎక్కినప్పుడు ఆయన బతికే ఉన్నారు. తరువాత కిందికి దిగేప్పుడు చనిపోయాడు. సింగయ్యను వైయస్ జగన్ కారు కావాలని మీదికి ఎక్కించి, తొక్కించి చంపారని చంద్రబాబు బుద్ధి లేకుండా మాట్లాడారు. ఇలాంటి మాటలు మాట్లాడుతున్న చంద్రబాబు అన్నం తింటున్నారా? లేక గడ్డి తింటున్నారా? ఏమిటీ ఈ ఆరోపణలు? ఇంత దుర్మార్గంగా పోలీస్ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకుని, అజ్ఞాత పోలీస్ ముఠాతో తప్పుడు కేసులు పెట్టి భయపెట్టాలని అనుకుంటున్నారా? అధికారంలోకి వచ్చినప్పుడు రాజకీయాలు ఎన్నికల వరకే అంటూ మాట్లాడారు. కానీ ఏడాది పాలనలో రాజకీయ కక్షసాధింపులతో తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. సాక్షి చర్చావేదికలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు.

### చంద్రబాబు డబ్బుతోనే జనసేనను నడుపుతున్నాడు

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్కాపురంలో ఏదేదో మాట్లాడారు. ఏపీలో ఏం జరుగుతుందో ఆయనకు తెలుసా? అప్పుడప్పుడూ ఆయన నిద్రలేని, తోచింది మాట్లాడుతుంటారు. సినిమా డైలాగులు చెబితే సహించమంటూ పవన్ కళ్యాణ్ హూంకరిస్తున్నారు. పుష్పా సినిమా డైలాగ్ రప్పా...రప్పాను సహించడు, ఆ సినిమా హీరోనూ పవన్ సహించడు. ఎందుకంటే సూపర్ హిట్ అయిన సినిమా అది. ఆ సినిమా అంటే ఇష్టం లేదు కాబట్టే దానిలోని డైలాగ్‌లను సహించను అంటున్నాడు. డిప్యూటీ సీఎంగా ఉండి తొక్కి నార తీస్తానంటూ ఆయన మాత్రం సినిమా డైలాగులు చెబుతాడు. ఇలా డైలాగులు చెప్పడానికి పవన్‌కు బుద్ధి, జ్ఞానం ఉందా? గతంలో కారు మీద ఎక్కి వీర విహారం చేసిన విషయం మరిచిపోయాడు. జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంలో పవన్ చెప్పినవన్నీ సినిమా డైలాగులే. కాకినాడ జిల్లాలో ధాన్యం విక్రయించిన రైతులు ప్రభుత్వం నుంచి దాదాపు రూ.1000 కోట్లు చెల్లింపులు లేక అల్లాడుతున్న విషయం పవన్ కు తెలుసా? స్పెషల్ ఫ్లైట్లలో హైదరాబాద్‌కు, షూటింగ్‌లకు వెళ్ళడమే పవన్‌కు తెలుసు. చంద్రబాబు స్క్రిప్ట్ ఇస్తే దానిని చదువుతాడు. చంద్రబాబు, లోకేష్‌లు బ్యాగులకు బ్యాగులు డబ్బులు పంపిస్తుంటే తీసుకోవడం లేదా? జనసేన పార్టీని నడపడానికి, ఆయన కార్లకు ఆయిల్ పోసుకోవడానికి, ఆఖరికి ఆయనకు చెందిన బిల్డింగ్ నిర్మించడానికి కూడా వారే డబ్బులు పంపుతున్నారు. కాదు అని గుండెమీద చేయి వేసుకుని చెప్పాలి.

### చంద్రబాబుకు ఊడిగం చేయడమే పవన్ పని

హరిహర వీరమల్లు రిలీజ్ అవుతుంటే ఆపేస్తారా అంటూ సినిమా థియేటర్ల మీద భగ్గుమన్నారు. దానిపై విచారణ అంటూ రంకెలు వేశారు. ఆ విచారణ ఏమయ్యింది? తనకు వ్యతిరేకంగా ఉన్న థియేటర్ల మీద దాడులు చేయించాడు. దాని తరువాత ఏం జరిగిందో ఎవరికీ తెలియదు. వీరమల్లు సినిమా ఎందుకు రిలీజ్ కాకుండా వాయిదా పడింది? తన శాఖ పరిధిలో నరేగాలో కూలీలకు వేతనాలు చెల్లించకుండా ఇన్ని రోజుల పాటు బకాయి పెట్టిన సందర్భం గతంలో ఎప్పుడైనా జరిగిందా? అంతెందుకు పవన్ సోదరుడు నాగబాబును మంత్రివర్గంలో చేర్చుకుంటాను అని చంద్రబాబు సీఎంగా ఒక లేఖను విడుదల చేశారు. దీనిని ఇంత వరకు ఎందుకు అమలు చేయలేదు? దీనిపై చంద్రబాబును అడిగే ధైర్యం పవన్‌కు ఉందా? అప్పుడప్పుడూ గుర్తుకు వచ్చినప్పుడల్లా బయటకు వచ్చి జగన్‌ను అధికారంలోకి రానివ్వనంటూ రంకెలు వేస్తున్నారు. 2019లో జగన్ అధికారంలోకి రారు, రానివ్వను, నాదీ హామీ అంటూ గొప్పలు చెప్పుకున్నారు. ఆయనను అడ్డుకోగలిగారా? ఇటువంటి జరగని విషయాలను కాకుండా చంద్రబాబునే నేను మోస్తాను, ఆయనను అధికారంలో కూర్చోబెట్టడమే నా కర్తవ్యం, చంద్రబాబు నాకు అన్ని సదుపాయాలు చేస్తున్నాడు, ఆయనకు భజన చేస్తాను, నేను సెకండ్ గ్రేడ్ లీడర్ గానే మిగిలిపోతాను అని చెప్పుకోవాలి. చివరికి తనను నమ్ముకున్న జనసేన పార్టీ శ్రేణులను కూడా పవన్ మోసం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో పేరుకే ఉప ముఖ్యమంత్రి తప్ప పాలనలో పవన్ భాగస్వామ్యం ఏదీ? అటువంటి పవన్ వైయస్ఆర్‌సీపీని అధికారంలోకి రానివ్వనంటూ రంకెలు వేయడం హాస్యాస్పదంగా ఉంది. మమ్మల్ని ఆపడం పవన్, చంద్రబాబు వల్ల కాదు. జగన్ గారు ఒంటరిగా పోరాడేతత్వం ఉన్న నాయకుడు. అందుకే నేటికీ వైయస్ జగన్ ఎక్కడికి వెళ్ళినా పెద్ద ఎత్తున జనం ఆయన వెంట నడుస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత, జగన్ పట్ల ఆదరణతో మళ్ళీ మేం అధికారంలోకి వస్తాం. పవన్ కళ్యాణ్ తాటాకు చప్పుళ్ళకు భయపడేదే లేదు. వైయస్ఆర్‌సీపీకి 11 సీట్లు వచ్చినా, 40 శాతం ఓట్లు వచ్చాయి. మూడు పార్టీలు కలిసి, అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నారు. ఏడాది పాలన తరువాత తొలి అడుగు పేరుతో ప్రజల ముందుకు వెడుతుంటే, వారి నుంచి వచ్చే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్నారు. సింగిల్‌గా ఎన్నికల్లో నిలబడి ఓడిపోయిన వ్యక్తి పవన్ కళ్యాణ్. తెలుగుదేశం, బీజేపీల అండతోనే జనసేన గెలిచింది. దానిని ఆయన సొంతబలం అనుకుని భ్రమపడుతున్నారు.

## ఈ నెల 10న రెండో విడత తల్లికి వందనం

### ఒకటో తరగతి, ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు జమ



(నేటి శుభోదయ బ్యూరో గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం) అమరావతి(**నేటి శుభోదయ**): రెండో విడత తల్లికి వందనం నగదును ఈ నెల 10వ తేదీన విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తొలి విడతలో 67.27 లక్షల మంది విద్యార్థులకు పథకం అమలుచేశారు. రెండో విడతలో భాగంగా ఒకటో తరగతిలో, ఇంటర్మీడియట్ ఫస్టియర్‌లో చేరిన వారికి జూలై 5న నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం గతంలో తెలిపింది. కానీ అడ్మిషన్లు ఇంకా జరుగుతున్నందున ఎక్కువ మంది లబ్ధి పొందేందుకు వీలుగా ఈనెల 10న మెగా పేరెంట్-టీచర్స్ సమావేశం జరిగే రోజు రెండో విడత నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. కాగా, ఇప్పటివరకూ ఒకటో తరగతిలో 5.5 లక్షలు, ఇంటర్ ఫస్టియర్‌లో 4.7లక్షల మంది విద్యార్థులు చేరారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

## మన్యం ప్రజలకోసం పోరాడిన వ్యక్తిని అందరూ గుర్తుపెట్టుకోవాలి

### అల్లూరి సీతారామరాజు స్మారక కమిటీ చైర్మన్ సాగిరాజు ఉదయభాస్కరరాజు



గుడివాడ, జులై 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): మన్యం ప్రజల కోసం పోరాడిన వ్యక్తి అల్లూరిసీతారామరాజని అటువంటి వ్యక్తి ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని గుడివాడ అల్లూరి సీతారామరాజు స్మారక కమిటీ అధ్యక్షుడు సాగిరాజు ఉదయభాస్కరరాజు అన్నారు. గుడివాడ క్షత్రియ సేవా సమితి, అల్లూరి సీతారామరాజు స్మారక కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గజ మాలలు వేసి పుష్పాభిషేకం చేశారు . జోహార్ అల్లూరి సీతారామరాజు అని నినదించారు. అనంతరం 750 బిర్యానీ ప్యాకెట్లను పాదచారులకు, మెయిన్ రోడ్ లో చుట్టుపక్కల వారికి పంపిణీ చేశారు. క్షత్రియ సేవా సమితి గుడివాడ అధ్యక్షులు కోసూరి రవిరాజు (కామరాజు ), గౌరవ అధ్యక్షులు గాదిరాజు జగరాజు, కోశాధికారి కొచ్చర్లపాటి శ్రీనివాసరాజు, క్షత్రియ సంఘ నాయకులు రుద్రరాజు విజయ్ కుమార్ రాజు, నాగవర్ధన రాజు, గొట్టుముక్కల ప్రసాద్ రాజు, సాగిరాజు విజయరాజు, సాగిరాజు గజపతిరాజు, గాదిరాజు గోపిరాజు, కోసూరి సంజు వర్మ, నడింపల్లి రవిరాజు, సభ్యులు కోల వెంకటేశ్వరరావు, రాజులపాటి అజయ్, వలవల గోపి, ఫణి కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) హర్యానా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ హర్విందర్ కళ్యాణ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు



ఈరోజు తేది: 4-7-2025 శుక్రవారం (నేటి శుభోదయ బ్యూరో గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం) గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) హర్యానా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ హర్విందర్ కళ్యాణ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 3 మరియు 4 తేదీల్లో హర్యానా రాష్ట్రంలోని గురుగ్రాం నగరం నందు "నేషనల్ లెవెల్ కాన్ఫరెన్స్ ఆఫ్ చైర్పర్సన్స్ ఆఫ్ అర్బన్ లోకల్ బాడీస్" సమావేశానికి హాజరైన గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర హర్యానా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ హర్విందర్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. సదరు కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థలలో రాజ్యాంగ ప్రజాస్వామ్యం మరియు జాతి నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర అనే అంశాల పై రెండు రోజుల పాటు వివిధ రాష్ట్రాల నుండి హాజరైన మేయర్లు డిప్యూటీ మేయర్లకు హర్యానా స్పీకర్ ఆధ్వర్యంలో అవగాహన కలిగించారని తెలిపారు.



## అభివృద్ధి మా నినాదం ..సంక్షేమమే మా విధానం..!

### అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం..!

### ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంతో పార్టీకి ప్రజలకు అనుబంధం..!

### విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో విద్యారంగానికి పెద్ద పీట..!

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): పేదలకు మంచి చేయాలన్న ఏకైక లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గం లోని వరికుంటపాడు మండలం కాకోల్లువారి పల్లెలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని మండల నాయకత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి మహిళలు అపూర్వ స్వాగతం పలికారు.ఎక్కడికెళ్ళినా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. మన ప్రభుత్వం మంచి ప్రభుత్వమని ప్రజలు ప్రశంసిస్తున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందన్నారు. పెన్షన్ల పెంపు, ఉచిత సిలెండర్లు, తల్లికి వందనం పథకాలలబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన విద్యా సంస్కరణలు మంచి ఫలితాలు ఇస్తున్నాయన్నారు. గతంలో నాలుగైదు తరగతులకు ఒకే టీచర్ ఉంటే ఇప్పుడు క్లాస్ కు ఒక టీచర్ నియామకం చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదించేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. నాణ్యమైన భోజనం, మరియు విద్యా కిట్లు అందచేసి ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అన్నదాత సుఖీభవతో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. త్వరలో పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. స్థానిక నాయకులు ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధువన్ గ్రూప్ హెూటల్ అధినేత కాకోల్లు నాగేశ్వరరావు, ఎస్ వి బి టి ట్రావెల్స్ అధినేత నాగరాజు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కాకొల్లు రమణయ్య,మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, జడ్పిటిసి రావెళ్ళ నాగేంద్ర, పేరం సుధాకర్ రెడ్డి, చంద్ర వెంకయ్య, ముజ్జీ లక్ష్మీనారాయణ, ఆరికొండ వెంకటరత్నం,చంద్ర ప్రభాకర్ నాయుడు, కామేపల్లి వెంకటరత్నం, పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, దేవన బోయిన మధు యాదవ్, అంద్రా బాల గురువారెడ్డి,మండల, గ్రామ కూటమి నేతలు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.





## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా...

### ఏపీఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్

### పాత గుంటూరు ఆంజనేయస్వామి గుడి వద్దనున్న రంగా విగ్రహానికి చైర్మన్ దేగల ప్రభాకర్ పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.



(నేటి శుభోదయ బ్యూరో గుంటూరు కృష్ణ ప్రకాశం): ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నాయకుడు వంగవీటి మోహనరంగా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు.రంగా జయంతిని పురస్కరించుకొని పాత గుంటూరు ఆంజనేయస్వామి గుడి వద్దనున్న రంగా విగ్రహానికి చైర్మన్ దేగల ప్రభాకర్ పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏపీఐడిసి చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ రంగా ప్రజల మనిషి, పేదల నాయకుడు అని కొనియాడారు.ఆయన చివరి శ్వాస వరకు పేదలకి అండగా నిలబడ్డారని పేర్కొన్నారు.రంగా ఆశయాల సాధనకు అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. రంగా పేద ప్రజల ఆశాజ్యోతి అని, ఆయన జీవితం అంతా పేదల కోసం అంకితం చేశారన్నారు. అందుకే కులమతాలకు అతీతంగా అందరి మనసుల్లో రంగా నిలిచిపోయారని కొనియాడారు.రంగా కేవలం ఒక సామాజికవర్గానికి చెందిన నేత మాత్రమే కాదని, బడుగు బలహీన వర్గాల వెన్నంటి నిలిచి వారికి అండగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి వేణు,యర్రగోపు నాగేశ్వరావు,యడ్ల నాగమల్లేశ్వరావు,ఇర్రి సాయి,తోట అక్కికోగలని సుబ్బారావు,అల్లం బాజీ,రాగం సదాశివరావు,పొన్నెగంటి శ్రీను,,మానస ప్రభు,చెన్నంశెట్టి చక్రపాణి,జెడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

### ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంతో పార్టీకి ప్రజలకు అనుబంధం

### విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో విద్యారంగానికి పెద్ద పీట

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్న కాకర్ల సురేష్, మధువన్ గ్రూప్ హెూటల్ అధినేత కాకోల్లు నాగేశ్వరరావు, ఎస్ వి బి టి ట్రావెల్స్ అధినేత నాగరాజు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): పేదలకు మంచి చేయాలన్న ఏకైక లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, మధువన్ గ్రూప్ హెూటల్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు, ఎస్ వి బి టి ట్రావెల్స్ అధినేత నాగరాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు కాకొల్లు రమణయ్య లు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గం లోని వరికుంటపాడు మండలం కాకోల్లువారి పల్లెలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని మండల నాయకత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారికి మహిళలు అపూర్వ స్వాగతం పలికారు.ఎక్కడికెళ్ళినా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. మన ప్రభుత్వం మంచి ప్రభుత్వమని ప్రజలు ప్రశంసిస్తున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందన్నారు. పెన్షన్ల పెంపు, ఉచిత సిలెండర్లు, తల్లికి వందనం పథకాలలబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన విద్యా సంస్కరణలు మంచి ఫలితాలు ఇస్తున్నాయన్నారు. గతంలో నాలుగైదు తరగతులకు ఒకే టీచర్ ఉంటే ఇప్పుడు క్లాస్ కు ఒక టీచర్ నియామకం చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదించేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. నాణ్యమైన భోజనం, మరియు విద్యా కిట్లు అందచేసి ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అన్నదాత సుఖీభవతో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత బస్సు సోకార్యం కల్పిస్తున్నామన్నారు. త్వరలో పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. స్థానిక నాయకులు ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, మండల, గ్రామ కూటమి నేతలు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.







## కాకర్లపల్లి లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

### భూమి పంచాలి కూలి పెంచాలి - వ్యకాస జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



మంథని రూరల్ , జూలై - 04, (నేటి శుభోదయ) : మంథని మండలం కాకర్లపల్లిగ్రామంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి పురస్కరించుకొని భూ సమస్య పై సదస్సు నిర్వహించారు .ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ..... భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఆయన మరణంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఉవ్వెత్తున సాగిందని అన్నారు. ఆయన పోరాట వారసత్వ స్ఫూర్తితో మంథని నియోజకవర్గంలో పేదలకు భూములు పంచాలని కూలి పెంచాలని శ్రమజీవుల సమస్యలు పరిష్కరించాలని సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం భూమిలేని నిరుపేదలకు భూములను పంచాలని ఆక్రమణ దారుల నుండి ప్రభుత్వ భూములను రక్షించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏల్పుల సురేష్, గ్రామస్తులు గుండారపు శ్రీనివాస్ ,బూడిద రమేష్, మంథని రామచందర్ ,బోసెల్లి గట్టయ్య ,శంకర్ ,సదానందం, బూడిద శంకర్ ,మంథని రాజశేఖర్, రాజమ్మ లక్ష్మి, నరసమ్మ, సారక్క తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాలేపాటి చైతన్య



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం వరికుంటపాడు మండలం కాకొల్లు వారి పల్లి గ్రామంలో వరికుంటపాడు మండల టిడిపి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరై ఇంటింటికి వెళ్లి గత సంవత్సర కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించిన మాలేపాటి చైతన్య. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట మొదటి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య

దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగిస్తాం

గోరెంకల నర్సింహ్మా జిల్లా కన్వీనర్

రంగారెడ్డి జిల్లా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ.



**(నేటి శుభోదయ):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య గారి 79 వ వర్ధంతి సందర్భంగా ఈరోజు చేతి వృత్తిదారుల రంగారెడ్డి జిల్లా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఆయన విగ్రహానికి వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ గోరెంకల నర్సింహ్మా, కొమురయ్య గారి విగ్రహానికి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం గోరెంకల నరసింహా మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దున్నేవాడికి భూమి కావాలని భూమి భుక్తి కావాలని వెట్టిచాకిరి పోవాలని జరిగిన మహా పోరాటంలో దొడ్డి కొమురయ్య తూటాలకు ఎదురొడ్డి ప్రాణాలు వదిలారని తన బలిదానమే నాటి తెలంగాణ రైతాంగ సైదా పోరాటానికి ఊపిరి పోసిందని అన్నారు. నేటికీ అదే వారసత్వం ఇప్పటికీ వృత్తిదారులలో తెలంగాణ ప్రజలలో ఉందని నాటి నైజాం విష్ణురు దేశముకుల ఆగడాలను అరకట్టే దాంట్లో ఆంధ్ర మహాసభ పిలుపుతో ప్రజలు పోరాటంలో ముందున్నారని ఆయన అన్నారు దొడ్డి కొమురయ్యని నేటి తరం యువతీ యువకులు వృత్తిదారులు ఆయన వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టాలని దానికోసం ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ప్రజలకు చేరువ కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల రాష్ట్ర కార్యదర్శి పల్లపు విగ్నేష్ గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా కార్యదర్శి అమీర్పేట్ మల్లేష్ శౌర్య వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేష్ మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిన్న మౌని శంకర్ జీఎం పిఎస్ జిల్లా అధ్యక్షులు గౌర శ్రీశైలం విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు సుంకోజి యాదగిరి చారి సంఘపు నాయకులు సిహెచ్ వెంకన్న భద్రమోని నరసింహా పోచమోని కృష్ణ జి మల్లేష్ రమేష్ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

## కష్టాల్లో ఉన్న వృద్ధుని పట్ల స్పందించిన కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం జూలై 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : నందివాడ మండలం పుట్టగుంట గ్రామానికి చెందిన వృద్ధులు గొన్నూరు సత్యనారాయణ రెడ్డి తన దివ్యాంగురాలైన కుమార్తె ఝాన్సీ లక్ష్మి సహాయంతో శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని మీకోసం సమావేశ మందిరం వద్ద కలుసుకొని తనపై తన కుమారుడు కాశి విశ్వనాథ వరప్రసాద్ రెడ్డి దాడి చేశారని, తనను ఇంటి నుంచి గెంటేశాడని తనకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి నందివాడ మండల తహసిల్దార్ గురుమూర్తిని, బాధిత సత్యనారాయణ రెడ్డి కుమారుడు విశ్వనాధ వరప్రసాద్ రెడ్డిని కూడా మచిలీపట్నం కలెక్టరేట్ కు పిలిపించారు. భవిష్యత్తులో అతను తన తండ్రి పై మరల దాడి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరించారు. అంతేకాకుండా అతని తండ్రి సంరక్షణ బాధ్యత అతనిదేనని, ఆయన బాగోగులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. బాధిత వృద్ధునిపై ప్రత్యేక దృష్టి సారించి మరలా అలాంటివి జరగకుండా చూడాలని సంబంధిత తహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు

## ఆకు పాటి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన వంగవీటి మోహన్ రంగ జయంతి వేడుకలు





నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): విజయవాడ మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలు ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆకుపాటి క్యాంపు కార్యాలయం నందు వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలక్షణమైన రాజకీయాలకు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకొని తన ప్రత్యేకతను చాటుకుని రాష్ట్ర చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న వంగవీటి మోహనరంగా ఆదర్శవంతమైన నాయకుడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆకుపాటి వెంకటేష్ మిత్రులు పాల్గొన్నారు

## ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలకై మూడో రోజు డిగ్రీ పీజీ కళాశాలల బంద్ విజయవంతం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 4(నేటి శుభోదయ): పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ నిధులు7500 కోట్లు విడుదల కై చేపట్టిన 72 గంటల డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ కళాశాలల బంద్ విజయవంతం అయ్యింది.పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో మూడవ రోజు నిజామాబాద్ నగరంలో ఉమెన్స్ డిగ్రీ,ఉషోదయ డిగ్రీ కళాశాలలో బంద్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ నాయకులు మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం,రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించటం లేదని,సంక్షేమ పథకాలకు వేలకోట్లు కేటాయించుకుంటున్నారు. కానీ విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడం లేదని అన్నారు. డబ్బులు కట్టలేక విద్యార్థుల సర్టిఫికెట్స్ కళాశాలలలో ఉంటున్నాయని పై చదువులకు పేద మధ్య తరగతి విద్యార్థులు దూరం అవుతున్నారని, రియంబర్స్మెంట్ పథకన్నీ ఎత్తివేసే కుట్ర రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు.మూడు రోజుల పాటు బంద్ కి సహకరించిన విద్యార్థులకు, విద్యాసంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు,నిఖిల్,మనోజ్, నగర నాయకులు, సాయికిరణ్,దుర్గాప్రసాద్, వంశీ విద్యార్థులుపాల్గొన్నారు.

# జనహృదయనేత స్వర్గీయ వంగవీటి మోహన రంగా

గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా...

వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలు

రంగా విగ్రహాలకు నివాళు లర్పించి....అన్నదాన,సేవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము

రంగా చేసిన సేవలు భవిష్యత్తు తరాలకు ఆదర్శప్రాయం



గుడివాడ జులై 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ )పేద, బడుగు, బలహీన వర్గాల అండ... జనహృదయనేత స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. నేటితరం రాజకీయ నాయకులకు రంగా చూపిన మార్గాలు ఆదర్శప్రాయమన్నారు. గుడివాడ తెలుగుదేశం మరియు జనసేన పార్టీల ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలను గుడివాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎజికే స్కూల్ సెంటర్, బేతవోలు సెంటర్ లోని స్వర్గీయ రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జయంతి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రాము కూటమి నేతలకు తినిపించారు. వేడుకల్లో భాగంగా బేతవోలు సెంటర్లో పేదలకు పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాము,%ఖుస్రు%% స్కూల్ సెంటర్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, పేదలు, బాటసారులకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల కోసం వంగవీటి మోహన రంగ చివరి శ్వాస వరకు కృషి చేశారని కొనియాడారు. కులమత వర్గాలకు అతీతంగా కష్టాల్లో ఉన్న వారికి అపన్న హస్తం అందిస్తూ రంగా చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు.నాటి రోజుల్లో స్వర్గీయ మోహనరంగా చేసిన మంచి పనులు భవిష్యత్తు తరాలకు కూడా ఆదర్శప్రాయమన్నారు. దశాబ్దాలు గడిచిన నేటికీ ప్రజల గుండెల్లో రంగ సజీవంగా ఉన్నారనడానికి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగుతున్న ఆయన జయంతి వేడుకలు నిదర్శమని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రంగా ఆశయాలకు అనుగుణంగా పేద వర్గాల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన గుడివాడ పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, టిడిపి, జనసేన పార్టీల నాయకులు పంద్రాజు సాంబయ్య, లింగం ప్రసాద్,గోకవరపు సునీల్,జబీన్,గోవాడ శివ,ఇమ్మానియేలు,పాలసీ ఉమయ్య ,నెరుసు కాశీ ,జనసేన రూరల్ మండల అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర, వడ్డే గిరి, కుంచనపల్లి సుబ్రహ్మణ్యం, పల్లె బాట రాజా,షేక్ మీరా షరీఫ్, జబీ ఖాన్, వైయస్సార్, బుదమ వీర్రాజు, కంచనపల్లి సీతారాం, సుంకర వెంకట్, పరుచూరి రాజేష్ ,గునుకుల వినోద్ ,సాయి కృష్ణ ,పడాల పూర్ణ ,సాయి పవన్ ,వెంకటేష్, ఇమ్మిడిశెట్టి భాను, నరేష్, మహేష్, శివ, నాగు, మరియు వీర మహిళలు కళ్యాణి, భవాని, కనకదుర్గ, శిరీష ,పద్మ.... షేక్ మీరా షరీఫ్,బుదమ వీర్రాజు,బోయన పెద్ద బుజ్జి, అడబాల బాబ్జి, చంద్రశేఖర్, సాయి పవన్, వెంకటేష్, సీతారాం, మురళి, చింతాడ సుబ్రహ్మణ్యం, మడమల కిషోర్,కొట్టె శివ, బూరగడ్డ అనిల్, బూరగడ్డ వెంకటేశ్వరరావు, చందన నాగేశ్వరరావు, బోయన నాని, బోయల శీను, బోయిన చంటి, రాయపు రెడ్డి తేజ పలువురు కుటమీ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఏడాది కూటమిపాలనలో ఇంటింటికీ రెట్టింపు సంక్షేమం

గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ 33,34,35 వార్డుల్లో...'సుపరిపాలనలో తొలి అడుగు' ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే రాము



గుడివాడ జులై 4 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఇంటింటికి రెట్టింపు సంక్షేమం అందుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణంలోని 33, 34,35 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు' ఇంటింటి ప్రచారాన్ని ఎమ్మెల్యే రాము శుక్రవారం నిర్వహించారు. ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, పార్టీ నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే రాము ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే వారికి ప్రచార కరపత్రాలను అందచేశారు. వార్డు పర్యటనలో భాగంగా ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. పర్యటనలో భాగంగా వార్డుల్లో ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడారు...రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆర్థిక సమస్యలు తలెత్తిన ఏడాది పాలనలో అనేక సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి చ్చిన ఏడాదిలోనే ఇంటింటికి రెట్టింపు సంక్షేమాలను అందిస్తున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గుడివాడ పట్టణంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇప్పటికే ప్రణాళికల రూపొందించామని, వాటిని ఆచరణలో కూడా పెడుతున్నట్లు ఎమ్మెల్యే రాము తెలియచేశారు. గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, పంద్రాజు సాంబశివరావు, నెరసు కాశి, జోన్స్ దయానంద్, చేకూరు జగన్మోహన్రావు, పోలాసి ఉమా, డాక్టర్ మాగంటి శ్రీనివాస్,రెడ్డి షణ్ముఖ, దేవేంద్రుడు, జబిన్, విజయ్, కోడూరి ప్రభు, మూడేడ్ల శ్రీధర్,కిషోర్, నేరుసు కాశీ విశ్వనాథ్,%జస్త్ర%. పండు, పెద్ది శ్రీను, పెద్ది వెంకటేశ్వరరావు, మెరుగు మాలకుమార్ బాబు, బూరాడ మధుసూదన్, గంటా అజయ్, బడబల్ల హరిబాబు, సురేంద్ర, అన్నమయ్య, చక్రపాణి, కన్న, వెంకటేశ్వరరావు, బాలాజీ , లక్ష్మి, గుండుమెడ వెంకట రాఘవేంద్రరావు, కొత్త మురళీకృష్ణ, నాగేశ్వరరావు, కుందేటి ప్రసాదు, గుమ్మడి కృష్ణ, శేషుబాబు, గుమ్మడి వెంకయ్య, కొత్త సుబ్బారావు, వెంకట సుబ్బారావు, అవీరినేని లలిత, మల్లీశ్వరి...స్థానిక ప్రజలు, టిడిపి అనుబంధ విభాగాల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఎమ్మెల్యే రాము వెంట ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

# 2024-25 రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సభ్యులకు అవార్డులు




ఖమ్మం, **(నేటి శుభోదయ):** 2024-25 రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం ప్రెసిడెంట్ నల్లమోతు రవీంద్రనాథ్ ఇటీవలె హైదరాబాద్ లో జరిగిన డిస్టిక్ అవార్డ్స్ నైట్ 2024-25 కార్యక్రమంలో రోటరీ డిస్టిక్ 3150 కాకతీయ బెస్ట్ ప్రెసిడెంట్ సిల్వర్ అవార్డును అవార్డ్స్ కమిటీ చైర్మన్ ఆర్ టి ఎన్ డాక్టర్ పి విష్ణు బాబు , డిస్ట్రిక్ట్ గవర్నర్ 2024-25 ఆర్ టి ఎన్ కే. శరత్ చౌదరి ల చేతుల మీదుగా ప్రెసిడెంట్ నల్లమోతు రవీంద్రనాథ్ అందుకున్నారు . ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నల్లమోతు రవీంద్రనాథ్ మాట్లాడుతూ మున్నేరు ఫ్లడ్ వరదలు వచ్చిన సందర్భంగా దాతల సహాయంతో 25 లక్షలు విలువ చేసే నిత్యవసర వస్తువులు పంపిణీ , ఆ వరదలు కారణంగా నష్టపోయిన ప్రభుత్వ ఆరు స్కూలు రిపేర్ కి 16 లక్షలు , ఆ ఆరు స్కూళ్లను రిపేర్ చేయించి వారికి కావాల్సిన బెంచిలు , బీరువాలు , టేబుల్స్ , చైర్లు , ట్యాబ్ , వంటసామగ్రి , ఆటవస్తులు , ప్రహరీ గోడ పునర్నిర్మాణం , రంగులు వేయించడం , వాల్ రేటింగ్ , నిరుపేదల మహిళలకు కుట్టు మిషన్లు , స్కూల్ విద్యార్థులకు సైకిల్ లు అందించడం జరిగింది అని



చెప్పారు. ఈ రెండింటికి కలిపి 50వేలు ఖర్చు , గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం అందించడం , రోటరీ లింబ్ సెంటర్ లో 16 లక్షలతో పేదలకు డయాగ్నస్టిక్స్ సెంటర్ ను ఏర్పాటు చేసి మార్కెట్ రేట్ కంటే సగం ధరలకు అందించడం , 40 లక్షల రూపాయల ఖర్చుతో 1000 కృత్రిమ పాదాలను ఏర్పాటు చేసి దివ్యంగులకు అందించడం , వైరా , ఖమ్మం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థిలకు స్కూల్ యూనిఫామ్ కొరకు 2 లక్షల 50 వేలు . మొత్తం ఒక కోటి రూపాయలను వివిధ సంస్థల నుండి తమవంతుగా తీసుకొచ్చి పేద ప్రజలకు ఉపయోగించినందుకు అభినందించి అవార్డు ఇవ్వడం జరిగిందని తెలిపారు . రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం 3150 జిల్లా డిస్టిక్ గవర్నర్ దొడ్డపనేని సాంబశివరావు మాట్లాడుతూ తాను చేసిన పలు సేవలను గుర్తించి అవుట్ స్టాండింగ్ డిప్యూటీ గవర్నర్ ( అత్యుత్తమ డిప్యూటీ గవర్నర్ ) అవార్డును అందుకోవడం జరిగిందని పేర్కొన్నారు . అసిస్టెంట్ గవర్నర్ భూషణ్ రావు కు రోటరీ క్లబ్ కు సర్వీస్ కింద ఒక లక్ష రూపాయలను డొనేట్ చేసినందుకు అప్రిసియేషన్ ఎ యస్ అసిస్టెంట్ గవర్నర్ అవార్డును అందించారు . రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సర్వీస్ కో ఆర్డినేటర్ పసుమర్తి రంగారావు మాట్లాడుతూ ఎన్నారై , ఏకం (యూఎస్ఏ) , వాసవి , తానా ఫౌండేషన్ (యూఎస్ఏ) , టాట్ ఫౌండేషన్ , చేతన ఫౌండేషన్ , డిస్టిక్ ఎన్నారై వంటివి పై అన్ని సంస్థల నుండి క్లబ్ యొక్క నిర్మాణ నిర్వహణలో ఆర్థిక సహాయం కొరకు తమ వంతు ముఖ్యమైన పాత్ర పోషించినందుకు గాను పిల్లర్ ఆఫ్ రోటరీ అవార్డు ను అందుకున్నానని అన్నారు . గవర్నర్ అసిస్టెంట్ రామకృష్ణ ఖమ్మం రివిజన్ లో ఉన్న ఏడు క్లబ్బులకు వచ్చిపోయే అతిథులను రిసీవ్ చేసుకుని అన్ని క్లబ్బుల వారికి పరిచయం చేస్తూ వారు చేసిన సేవ కార్యక్రమాలను గురించి వివరిస్తూ పేదలవాదుడుగా చేదోడు వాదోడుగా ఉండి అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు అప్రెసియేషన్ ఏ యస్ గవర్నర్స్ ఎయిడ్ అందియ్యడం జరిగింది . గవర్నర్ అసిస్టెంట్ రామకృష్ణ ఖమ్మం రివిజన్ లో ఉన్న ఏడు క్లబ్బులకు వచ్చిపోయే అతిథులను రిసీవ్ చేసుకుని అన్ని క్లబ్బుల వారికి పరిచయం చేస్తూ వారు చేసిన సేవ కార్యక్రమాలను గురించి వివరిస్తూ చేదోడు వాదోడుగా ఉండి అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు అప్రెసియేషన్ ఏ యస్ గవర్నర్స్ ఎయిడ్ అందియ్యడం జరిగింది . అలాగే జిల్లాలో అనేక సేవలు చేసినందుకు గాను రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సంస్థకు గోల్డ్ , సిల్వర్ , బ్రానజ్ (కంచు) అవార్డులు అందుకోవడంతో పాటు ప్రాజెక్టుల కింద డయాగ్నస్టిక్స్ సెంటర్ ప్రారంభించినందుకు డయాగ్నస్టిక్స్ అవార్డు , మున్నేరు వరద బాధితులను ఆదుకున్నందుకు ఆపద్బాంధవు ప్రాజెక్ట్ అవార్డు , జిల్లా మీటింగ్ నిర్వహించినందుకు కో హోస్ట్ అవార్డు మరియు పాఠశాల విద్యార్థినులకు సైకిళ్ల ఇచ్చినందుకు ఎంపవరింగ్ సర్టిఫికెట్ , విపత్తు సమయంలో పేదలకు సహాయ చేసినందుకు ఆపద్బంధు సర్టిఫికెట్ , ప్రభుత్వ పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మించినందుకు , ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థి , విద్యార్థినీ లకు యూనిఫాంలు అందించి నందుకు బెస్ట్ సర్వీస్ సర్టిఫికెట్ లను కైవసం చేసుకుంది .






# రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో ఎరువుల నిల్వలు

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**
**ఎరువుల గిడ్డంగి ఆకస్మికంగా తనిఖీ**
**తహసీల్దార్,ఎంపీడీఓ కార్యాలయాల సందర్శన**
**మొక్కల నిర్వహణలో నిర్లక్ష్యం వీడాలని**
**అధికారులకు మందలింపు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 4(నేటి శుభోదయ): జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల విషయంలో ఎవరు కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.మాక్లూర్ మండలం అమ్రాద్ గ్రామంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన మదనపల్లి గ్రామ రైతు పి.ప్రభాకర్ ను కలెక్టర్ పలుకరించి,సరిపడా ఎరువుల అందుతున్నాయా అని ప్రశ్నించారు.తనకు 12 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా,ప్రస్తుత ఖరీఫ్ లో సన్న రకం వరి ధాన్యం సాగు చేస్తున్నానని రైతు తెలిపారు. అవసరానికి సరిపడా పూర్తి స్థాయిలో ఎరువులు లభిస్తున్నాయని,ఎలాంటి కొరత లేదని సంతృప్తి వ్యక్తం చేశారు.కాగా రైతులు ఎవరు కూడా యూరియా సహా ఇతర ఎరువుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,పూర్తి స్థాయిలో స్టాక్ అందుబాటులో ఉందని,జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని,ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత తలెత్తకుండా పర్యవేక్షణ చేస్తున్నామని భరోసా కల్పించారు.అంతకుముందు కలెక్టర్ మాక్లూర్ తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలను సందర్శించారు.భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ, ఆన్లైన్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించి, తహసీల్దార్ శేఖర్ కు పలు సూచనలు చేశారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు,కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన, ఆమోదం తదితర అంశాల గురించి వాకబు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని నివాస ప్రాంతాల్లో ఫాగింగ్ జరిపించాలని,అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ నర్సింహారెడ్డిని ఆదేశించారు.చిన్నాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 35 ఇళ్లను మంజూరు చేయగా,16 మార్కింగ్ చేశామని,వాటిలో 4 బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి అయ్యాయని అధికారులు తెలిపారు.మంజూరీ పొందిన లబ్ధిదారులందరూ ఇళ్లను నిర్మించుకునేలా తోడ్పాటును అందించాలని కలెక్టర్ సూచించారు.కాగా అమ్రాద్ తండా కాలువ గట్టు మీద వన మహోత్సవంలో భాగంగా గత సంవత్సరం నాటిన మొక్కలను కలెక్టర్ పరిశీలించారు.మొక్కల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడాన్ని గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ వన మహోత్సవం కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుంటే,క్షేత్ర స్థాయిలో నిర్వహణను సరిగా పట్టించుకోకపోతే ఎలా అని సంబంధిత అధికారులను మందలించారు.నాటిన ప్రతి మొక్క బ్రతికేలా పక్కాగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## అల్లూరి సీతారామరాజు కి ఘనంగా నివాళి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 4(నేటి శుభోదయ): అల్లూరి సీతారామరాజు జయంతి ని పురస్కరించుకొని న్యాయవాది పరిషత్ ఆధ్వర్యంలో నగరం లోని కోటగల్లి లో గల ఆయన విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళ్ళు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ మన్యం వీరుడు,పోరాట యోధుడు స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ వారిని గడగడలాడించినటువంటి వ్యక్తి,అనేక మందిని యుద్ధంలో నడిపించినటువంటి వ్యక్తి గెరిల్లా పోరాట మార్గాన్ని ఎంచుకొని దెబ్బకు దెబ్బ అనే విధంగా ఆయుధాలను సమకూర్చి స్వతంత్ర పోరాటంలో వీరోచితం గా పోరాడి అసువులు బాసిన మహోన్నతమైన వ్యక్తి అల్లూరి అని తాను వివరిస్తూ చనిపోయే ముందు వందేమాతరం అని నినదించి తన ప్రాణాలు విడిచిపెట్టిన పోరాటయోధుడని తెలిపారు.వారి ఆశయాలను సాధించే దిశగా మనమందరం ముందుకు వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్,పిల్లి శ్రీకాంత్,సుదర్శన్ రావు, అంజలి,రాజు,పద్మావతి, తదితరులు పాల్గొన్నారు

## ఐలాపూర్,మాక్లూర్ జూనియర్ కళాశాలలను ఆకస్మిక తనిఖీలు చేసిన

**జిల్లా ఇంటర్ విద్యా అధికారి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 4(నేటి శుభోదయ):నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ శుక్రవారం ఐలాపూర్,మాక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల లలో అధ్యాపకులు, సిబ్బంది హాజరు,విద్యార్థుల హాజరు పరిశీలించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లు చిన్నయ్య,గంగారామ్ ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి మాట్లాడుతూ కళాశాలలో మరింత మెరుగైనా అడ్మిషన్ల ప్రక్రియను కొనసాగించాలని సూచించారు.పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల అనంతరం కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను మరింతగా పెంచేందుకుగాను అధ్యాపకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు.పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థిని కళాశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే అధ్యాపకులు సమయ పాలన పాటించాలని ఆదేశించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారిని ప్రోత్సహిస్తూ కళాశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేట్లు చూడాలని అన్నారు.రెండవ సంవత్సరం విద్యార్థుల తరగతులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని అన్నారు.కళాశాలలో సిబ్బంది, అధ్యాపకుల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ లతో పాటు సిబ్బంది అధ్యాపకులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు, 50 వేలు జరిమానా

ఖమ్మం,(నేటి శుభోదయ): బాలికపై లైంగిక దాడి కేసు (పోక్సో)లో మామిడి పాపారావు ( 30), 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.50 వేలు జరిమానా విధిస్తూ ఎఫ్ టిసి -2 ఖమ్మం, న్యాయమూర్తి కె. ఉమాదేవి శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. సత్తుపల్లి మండలానికి చెందిన 7 ఏళ్ల బాలిక 2023 ఆగస్టు 13 న ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారిపై సత్తుపల్లిమండలం, కొత్తూరు గ్రామానికి చెందిన మామిడి పాపారావు బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై ఇంటికి వచ్చి తల్లిదండ్రులకు జరిగిన విషయాన్నిచెప్పడంతో 2023 ఆగస్టు 13న స్థానిక సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో బాలికతల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాప రాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ హర్షద్ వాదించారు. విచారణ అధికారులు. అప్పటి ఏసీపీ రామానుజం, ప్రస్తుత ఏసీపీ రఘు, ఇన్స్పెక్టర్, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమా రాణి,కోర్టు కానిస్టేబుల్ ఎం రవి కుమార్ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్, శ్రీకాంత్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## చలోహైదరాబాద్ సభకు బయలుదేరిన మండల కాంగ్రెస్ నాయకులు





ఏన్కూర్,(నేటి శుభోదయ): ఏన్కూరు మండల కేంద్రం నుంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్సులో బయలుదేరి వెళ్లారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర మాట్లాడుతూ.... ఈ సభ ద్వారా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని , పార్టీని గ్రామాల వారుగా మరింతపటిష్టం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, మేడ ధర్మారావు భువనేశ్వర్ రాజు , పంతగాని నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు బయలుదేరి వెళ్లారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ కి మల్లెమడుగు విద్యార్థి సమ్రీన్ ఎంపిక




ఖమ్మం,(నేటి శుభోదయ): ఆదివారం హనుమకొండలో జరుగు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగు విద్యార్థిని షేక్ సమ్రీన్ అండర్ 14 ట్రైఅథ్లిన్ విభాగం నుండి ఎంపికైందని పాఠశాల పిడి బియ్యని కృష్ణయ్య తెలియజేశారు. జిల్లా స్థాయిలో జరిగిన సబ్ జూనియర్ అథ్లెటిక్స్ సెలక్షన్స్ లో సమ్రిన్ ట్రై అథ్లిన్ విభాగంలో 60 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, బ్యాక్ త్రో, ఈవెంట్లలో పాల్గొని జిల్లాలో ద్వితీయ శ్రేణిలో నిలిచి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ కి సెలెక్ట్ అయిందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ షఫీ ప్రకటించారని వారు తెలియజేశారు. ఈ విద్యార్థిని గత సంవత్సరం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఫుట్ బాల్ లో ప్రతిభ చూపిందని వారు తెలియజేశారు. రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్కు ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి కృష్ణవేణి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేలు,59 60 డివిజన్లో కార్పొరేటర్ నిరంజన్, లలితారాణి, గ్రామపెద్దలు కృష్ణ, కృష్ణమూర్తి, సూర్యం,జానీ మియా, శ్రీనివాస్,తిరుపతిరావు,బట్ట పోతుల సతీష్, వైకుంఠ చారి అభినందించారు .





## కొండగారి రాములు సతీమణి ముత్యాలమ్మకు నివాళులర్పించిన సిపిఎం నాయకులు

**జోహార్ కొండగారి ముత్యాలమ్మ కి జోహార్ జోహార్**
**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజల్లో వెలుగునిచ్చిన ముత్యాలమ్మ -సేవలు గణనీయం**
**రెండుసార్లు సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అయినా ఎలాంటి ఆస్తుపాస్తులు ఆశించని గొప్ప కామ్రేడ్**
**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు**



ఇబ్రహీంపట్నం జూలై 4 (నీటి శుభోదయ): ఇబ్రహీంపట్నం కేంద్రంలో రంగారెడ్డి జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం ఎమ్మెల్యేగా రెండుసార్లు సేవలందించిన కొండ గారు రాములు సతీమణి ముత్యాలమ్మ చనిపోవడం బాధాకరమన్నారు నియోజకవర్గంలో ఉన్నటువంటి పేద ప్రజల బాధలు చూసిన ముత్యాలమ్మ తన భర్తను పేద ప్రజల సేవకు అంకితం చేశారు తన భర్త సహజీవనంలో పేద ప్రజల కష్టాలని కండ్ల ముందు చూస్తూ బడుగు బలహీన వర్గాల బాధలను కూడా చవిచూసిన తల్లి ఈరోజు చనిపోవడం బాధాకరమని అన్నారు ముత్యాలమ్మ మరణం ఆ కుటుంబానికి తీరని లోటుగా నేను భావిస్తున్నాము సిపిఎం పార్టీలో రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా సేవలందించిన తన ఎమ్మెల్యే పదవిని పేద ప్రజలకు అంకితం చేసిన రాములు గారి సహచరి చనిపోవడం ఈరోజు ఇబ్రహీంపట్నం చింతిస్తుంది అని అన్నారు ఈ సందర్భంగా పార్థివ దేవానికి నివాళులర్పించిన కామ్రేడ్స్ మస్కు అరుణ బోడసామెల్ ఈ నరసింహ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుగ్గ రాములు ఎల్లేష్ పోచమని కృష్ణ తదితరులు నివాళులర్పించారు ఇబ్రాహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండి గారి రాములు సతీమణి కొండిగారి ముత్యాలమ్మ గారికి జోహార్లు

## దొడ్డి కొమరయ్య పోరాట స్పూర్తితో రైతాంగ ఉద్యమాలు నిర్మిద్దాం

**సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:జులై 4(నేటి శుభోదయ): తెలంగాణ సాయుధ రైతాంగపోరాట యోధుడు అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య పోరాట స్పూర్తితో రైతాంగ ఉద్యమాలను నిర్మిద్దామని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు.డిచ్పల్లి మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సభను జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అధ్యక్షతన జరిగింది,ఈ సభకు హాజరైన న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూస్వాముల పటేల్ పట్వారి దోపిడీకి,ఎట్టి చాకిరికి వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని పాపయ్య అన్నారు.తెలంగాణ లో కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో దొరల, భూస్వాముల,భూములను 10 లక్షల ఎకరాలను ప్రజలకు పంచడం జరిగిందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల దగ్గర ప్రజల దగ్గర ఉన్న భూములను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పుతున్నారు ఆవే వ్యవసాయ రంగంలో వచ్చిన మూడు నల్ల చట్టాలు పాపయ్యా అన్నారు.దేశంలో ఉన్న వనరులను పెట్టుబడిదారులకు మరి ముఖ్యంగా ఆదాని అంబానీలకు కట్టబెడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు.ఎంఎస్పి మద్దతురులకై రైతాంగం పోరాడుతున్నారని,దేశ సంపద దోచుకుంటున్న బడా బాబులకు లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేస్తున్న మోడీ ప్రభుత్వం రైతుల అప్పులను ఎందుకు మాఫీ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా బలమైన రైతాంగ పోరాటాలను నిర్మిద్దామని ఆయన అన్నారు.ఈ నెల 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గ్రామాలలో ఆ సమ్మెకు మద్దతుగా దానితోపాటు రైతాంగ సమస్యలను పరిష్కరించాలని రైతులు నిరసన తెలపాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య, ఇందూర్ డిచ్పల్లి ఎఫ్ఈఓ చైర్మన్ ఆగు చిన్నయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బి.గంగాధర్,కొట్ట గంగాధర్ పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మొద్దు సుప్రియ, సాయినాథ్,రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 4(నేటి శుభోదయ): జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు.దొడ్డి కొమురయ్య చిత్రపటానికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి,కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,ఇతర అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు,బీసీ కుల సంఘాల నాయకులు వర్ధంతి వేడుకలో పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కే.రోశయ్య జయంతి వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 4(నేటి శుభోదయ): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,తమిళనాడు,కర్ణాటక మాజీ గవర్నర్ గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి వేడుకలను జరిపారు.రోశయ్య చిత్రపటానికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ,కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, డి వై ఎస్ ఓ పవన్ కుమార్, ఇతర అధికారులు,కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మా, మమ్మేలమ్మ ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుక



తల్లాడ,(నేటి శుభోదయ):అమ్మా రేణుకా ఎల్లమ్మ.. మమ్మల్ని దీవించమ్మా..సిరులు పండాలే.. సుఖశాంతులతో వర్ధిల్లాలి.పాడికుండ నిండాలే.. ప్రజలందరూ చల్లగా ఉండాలే అంటూ అశేష జన వాహిని మధ్య శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుక ఘనంగా జరిగింది. వివరాల్లోకెళ్తే మండల పరిధి లోని కేశవాపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఏడవ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.గురువారం రాత్రి నుంచి మొదలైన ఈ వేడుకలలో కోరిన కోర్కెలు తీర్చిన తల్లికి భక్తులు మేళతాళల నడుమ ఆలయానికి చేరుకొని మొక్కిన మొక్కులను అమ్మకు సమర్పించుకున్నారు.శుక్రవారం ఉదయం ఆలయ అర్చకుడు భాస్కరాచార్యులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో అలంకరించి,అమ్మవారికి సుప్రభాతం అనంతరం పంచామృత అభిషేకం, సహస్రనామ అర్చన కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత భక్తులు బోనాలను అమ్మవారికి సమర్పించుకున్నారు.ఆలయ వార్షికోత్సవ వేడుక సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజానీకానికి ఆలయ కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.





## కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఆర్యవైశ్య ప్రముఖులు





నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్, ఉమ్మడి రాష్ట్రంలో పలు కీలకమైన శాఖలను రచించిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన పామూరు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ ఆర్యవైశ్య కులంలో జన్మించిన మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు మాదిరి కొనిజేటి రోశయ్యను యావత్ ఆర్యవైశ్య సామాజిక వర్గం మాత్రమే కాకుండా, యావత్ రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకుంటారని వారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 16 సార్లు బడ్జెట్ ను ప్రవేశపెట్టి రాష్ట్ర చరిత్రలో రోశయ్య నిలిచిపోయాడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ కోటా నరసింహారావు, పందిటి హరీష్, గురు నారాయణ, కోట అమర్ బాబు, కోట అజయ్ బాబు, దర్శి రాజేష్, విశ్వనాధుని రాజేంద్ర, కోట సురేష్ బాబు, రాచూరి సాయిబాబా, గాదంశెట్టి ఆంజనేయులు, సోమిశెట్టి శ్రీనివాసులు, ముప్పసాని మహేష్, తడికి మల్ల హరి తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మ తల్లికి సారే, ఓడి బియ్యం అందించిన భక్తులు




యాడికి జూలై 04 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని మెయిన్ బజార్లో వెలసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లికి ఆషాడ మాసం రెండవ శుక్రవారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నుండి మంగళ వాయిద్యాలతో మేళతాళాలతో ఊరంతా ఊరేగింపుగా తిరిగి సారే, ఒడిబియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చాలా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం జరిగింది. ప్రతి ఒక్కరూ వారి ఇంటి నుండి అమ్మవారికి సారే రకరకాల తీపి పదార్థాలు పసుపు , కుంకుమ , పూలు , పళ్ళు మొదలైన పిండి వంటలు అమ్మవారికి నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు తీసుకొని జరిగింది ఈ కార్యక్రమం అంతా కిట్టు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు...





## బాలిక మృతి కేసులో ముద్దాయి అరెస్టు



తాడేపల్లి **(నేటి శుభోదయ):** ఈనెల 2 వ తారీకు 100 కాల్ ఫిర్యాదు మేరకు బకింగ్ హమ్ కెనాల్ లో బాలికను విసిరిన ఘటనలో కూరపాటి మాధవరావును తాడేపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఐదు టీమ్స్ లతో కలసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. ఈ కేసులో మృతురాలు హేమ కేసును 24 గంటలలో కేసును ఛేదించారు. తాడేపల్లి పోలీసులు, సీసీటీవీలో ఆచూకీతో రంగంలోకి దిగిన పోలీసులు అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ముద్దాయి కూరపాటి మాధవ రావు బాలిక కూరగంటి హేమ తాతను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. కూరగంటి హేమ అనే బాలిక మానసిక వికాలాంగురాలని (హ్యాండీ కాప్) పోషించ లేక భార్య అనారోగ్యం ఇతర కారణాలుతో బాలికను కాలువలోకి తోసినట్టు ముద్దాయి మాధవరావు తమ దర్యాప్తులు వెల్లడించారని నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కేసును జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలతో కేసు ఛేదించటంలో కృషి చేసిన తాడేపల్లి, మంగళగిరి పట్టణ, రూరల్ సిఐలు వీరేంద్ర, వీరాస్వామి , శ్రీనివాసరావు, తాడేపల్లి, మంగళగిరి టౌన్, రూరల్, దుగ్గిరాల ఎస్ఐలను సిబ్బందిని అభినందించారు.

## బఫర్ జోన్ లో బరితెగింపు



ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం**(నేటి శుభోదయ):** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేంద్రంలోనూ అధికారుల పనితీరు అటకెక్కిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. అంగ బలం, ఆర్థిక బలం ఈ రెండు ఉంటే ఎంతటి అసాధ్యమైన పనైనా నిమిషాల వ్యవధిలో సాధ్యమవుతుందని ఖమ్మం , కొత్తగూడెం ప్రజలకు నిర్వచనం చూపెడుతున్నారు కొంతమంది ప్రముఖులు. రెండు గదుల ఇల్లు కట్టుకున్న అనుమతులు లేవు అంటూ హడావుడి చేసే పంచాయతీ, కార్పోరేషన్ అధికారులకు బఫర్ జోన్ లో బరితెగించి చేస్తున్న నిర్మాణాలు కంటికి కనబడటం లేదని, సామాన్య మధ్యతరగతి ప్రజలపై విరుచుకుపడే అధికారులు అనుమతులు లేని బహుళ అంతస్తుల మీద ప్రేమ కురిపిస్తున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

### అనుమతులు లేకున్నా అధికారులతో భయం లేదు

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేంద్రమైన ఖమ్మం , కొత్తగూడానికి కూతవేటు దూరంలో ఉన్న విద్యానగర్ పంచాయతీ అక్రమ కట్టడాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. గిరిజన చట్ట పరిధిలో ఉన్న స్థలాల్లో బహుళ అంతస్తుల నిర్మాణాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ కే టి అపార్ట్మెంట్స్ కి ఆనుకొని భారీ భవతి వెలుస్తుంది. రాజకీయ నాయకుల దీవెనలు, పంచాయతీ అధికారుల అండదండలు చూసుకొని శరవేగంగా బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేస్తున్నారు. అనుమతులు లేకపోవడంతోపాటు బఫర్ జోన్లో నిర్మాణం చేపట్టడం ఆ నిర్మాణాన్ని ఏ ఒక్కరు అడ్డుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని అంటున్నారు ప్రజలు. తిలాపాపం తలా పిడికెడు అన్న రీతిలో అధికారుల తీరు ఈ బహుళ అంతస్తుల నిర్మాణం వెనుక భారీగా ముడుపులు చేతులు మారాయని పంచాయతీ అధికారుల నుంచి ఉన్నతాధికారుల వరకు చేతులు తడిపిన తర్వాతనే భవంతి నిర్మాణం మొదలు పెట్టారని ప్రచారం లేకపోలేదు. నిన్న మొన్నటి వరకు వివాదంలో ఉన్న ఈ భూమిలో ఉన్నపలంగా భవంతి నిర్మాణం చేపట్టడం ఏ ఒక్క అధికారి అటువైపు కన్నెత్తి చూడకపోవడం వంటి అంశాలు భారీగా అధికారులు ముడుపులు పుచ్చుకున్నామన్న సంకేతాలు ఇస్తున్నారని విద్యానగర్ ప్రజలు ఇండైరెక్ట్ గా చెబుతున్నారు. అక్రమ కట్టడంపై ఉన్నతాధికారులు దృష్టిస్తారించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

## గుంటూరు వివాహిత ఆత్మహత్య కేసులో రౌడీ షీటర్ అరెస్ట్



గుంటూరు పట్టాపురం పోలీస్ స్టేషన్ క్రైమ్ న్యూస్ (నేటి శుభోదయం బ్యూరో వంశీ గుంటూరు కృష్ణా ప్రకాశం ): గుంటూరు పట్టణం, రాజీవ్ గాంధీ నగర్ కు చెందిన పాలిపోగు శ్రీను, . కుమార్, వయస్సు: 21 సంవత్సరాలు, కులము: మాదిగ అనే అతను అదే ఏరియా కు చెందిన కీర్తన అనే అమ్మాయిని ప్రేమించి ది. 20.09.2024 వ తేదీన ఆమెను తీసుకొని ఇంటిలో నుండి వెళ్ళిపోయి, తరువాత పెద్దల సమక్షంలో ది. 23.01.2025 వ తేదీన కీర్తనను పెళ్లి చేసుకుని బ్రాడీపేట 4/18-4/19 వ లైనుల మధ్యలో కాపురం పెట్టినట్లు, పెళ్లి అయినప్పటి నుండి పాలిపోగు శ్రీను తన భార్య కీర్తన ను శారీరకముగా, మానసికముగా వేదిస్తున్నట్లు, ది. 23.06.2025 వ తేదీన సాయంత్రం కూడా పాలిపోగు శ్రీను తన భార్య కీర్తన ను తిట్టి బయటకు వెళ్లిన తరువాత రాత్రి సుమారు 8 గంటల సమయములో కీర్తన తను నివాసం ఉండే ఇంటిలో ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని చనిపోగా కీర్తన తండ్రి గారు ఇచ్చిన రిపోర్ట్ మీద పట్టాభిపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం అయినది. ఈ కేసులో ముద్దాయి అయిన మృతురాలి భర్త పాలిపోగు శ్రీను మీద గతములో అరండల్ పేట పోలీస్ స్టేషన్ నందు 6 కేసులు నమోదు అయి ఉండి అరండల్ పేట స్టేషన్ లో రౌడీ షీటు ఉన్నది. ఈ రోజు ఉదయం పాలిపోగు శ్రీను ను పట్టాభిపురం సిఐ గంగా వెంకటేశ్వర్లు గారు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ గారు 14 రోజుల రిమాండ్ విదించినారు.

## నేడు రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్. బి చంద్రకుమార్ రాక

ఖమ్మం లీగల్,**(నేటి శుభోదయ):** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ ఏ ఎల్) ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జులై 5వ తేదీన మధిరలో నిర్వహించనున్న న్యాయవాద అవగాహన తరగతులకు హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ బి . చంద్రకుమార్ హాజరుకానున్నారని సీనియర్ న్యాయవాది వాసిరెడ్డి వెంకటేశ్వరరావు తెలియజేశారు. మధిరలో జరిగిన న్యాయవాదుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం న్యాయవ్యవస్థలో వచ్చిన మార్పులను న్యాయవాదులకు అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో ఈ తరగతులను ఏర్పాటు చేశామన్నారు. 2024జూలై 1వ తేదీ నుండి అమలవుతున్న నూతన చట్టాలైన భారతీయ నాగరిక సురక్ష సంహిత - 2023, భారతీయ న్యాయ సంహిత - 2023 , భారతీయ సాక్ష్య అధికారనియం - 2023 చట్టాలపై అవగాహన కల్పిస్తారన్నారు. న్యాయవాదిగా ఎంతో అనుభవం కలిగి అనంతరం న్యాయమూర్తిగా ఎంపికై విశేష సేవలు అందించిన రిటైర్డ్ జస్టిస్ బి చంద్రకుమార్ ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్ తోపాటు ప్రొఫెషనల్ ఎథిక్స్ అండ్ న్యూ క్రిమినల్ మేజర్ యాక్ట్స్ అను అంశములపై వివరణాత్మకంగా బోధించనున్నట్లు ఆయన తెలిపారు. జస్టిస్ చంద్రకుమార్ పదవి వివరణ తర్వాత కూడా సమాజంలో మార్పు తీసుకురావటానికి అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. మొదటిసారిగా మధిర ప్రాంతంలో నిర్వహిస్తున్న అత్యంత విలువైన ఈ తరగతులను మధిర పరిసర ప్రాంత న్యాయవాద సోదర సోదరీమణులు వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లారావు , ప్రధాన కార్యదర్శి జె రమేష్, ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షులు కావూరి రమేష్, తేలపోలు వెంకట్రావు, ప్రచార కార్యదర్శి జీవీ లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, న్యాయవాదులు డి జగన్మోహన్ రావు , కోట జ్ఞానేష్, సిహెచ్ రామరాజు , జి శ్రీనివాసరావు , తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్-మతోన్మాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా

### జూలై 9 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : తమ్మినేని వీరభద్రం




ఖమ్మం,**(నేటి శుభోదయ):** జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన ప్రజాసంఘాల ఐక్యవేదిక సమావేశం సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ మోడీ పాలనలో గత 10 ఏళ్ళుగా స్వదేశీ, విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్లను తెచ్చారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించేందుకు, పని భారం పెంచేందుకు శ్రీకారం చుట్టారని యూనియన్లు పెట్టుకునే హక్కును నిరాకరిస్తున్నారని కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనాలివ్వాలన్న చట్టబద్ధ ఆదేశాలను, న్యాయస్థానాల తీర్పులను బుట్టదాఖలు చేస్తున్నారని వారు విమర్శించారు. కార్మిక సంక్షేమం, సాంఘిక భద్రత, ఉపాధి,



ఉద్యోగ రక్షణ లేకుండా పోతున్నాయి. దేశంలో నయా ఉదారవాద విధానాలు, సంస్కరణల అమలు వల్ల ఆర్థిక అసమానతలు తీవ్రమౌతున్నాయి. ఆర్థిక మాంద్యం మరింత ఉధృతం అవుతుంది. ఉపాధి కల్పన స్థంబించి నిరుద్యోగం పెరిగింది. సంపద కొద్దిమంది సంపన్నుల వద్ద పోగుపడుతుంది. సంపద 40 శాతానికి పైగా 1శాతం సంపన్నుల వశం అవుతుంది. ఒక్క సంవత్సరంలోనే శతకోటీశ్వరుల సంఖ్య 102 మంది నుండి 166 మందికి పెరిగిందని వారు పేర్కొన్నారు. దీనికి భిన్నంగా 23 కోట్ల మంది ప్రజలు ఆకలి,దారిద్ర్యంలోకి దిగజారారు. కార్మికవర్గంతో పాటు రైతు - వ్యవసాయ కార్మికులు, సామాన్య ప్రజలు సైతం దోపిడీకి గురౌతున్నారు. దీంతోపాటు పాలక వర్గాలు కులం, మతం, ప్రాంతం, లింగం, జాతి, భాష తదితర భావోద్వేగాలను ఉపయోగించుకుంటూ కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ ఆర్థిక ప్రయోజనాలతో పాటు రాజకీయ ప్రయోజనం కూడా పొందుతున్నారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల వాటాల విక్రయంతో పాటు ఆ సంస్థల మిగులు భూములను అమ్మడానికి బరితెగించింది. ఉద్యోగుల భవిష్యనిధి (పి.ఎఫ్) పై వడ్డీ తగ్గించాలనే ప్రతిపాదనలు చేసింది. పి.ఎఫ్ నిధులతో సహాఇన్సూరెన్స్, బ్యాంకింగ్ లలో వాటాలను షేర్ మార్కెట్లో పెట్టి ఆదానీ లాంటి కార్పొరేట్కు లబ్ధిచేకూరేలా నిర్ణయించింది. విలువైన జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్లు, రైళ్ళు, స్టేషన్లు, గ్యాస్ పైపైన్లు తన అనుయాయులకు కట్టబెడుతూ దేశ సంపదను లూటీ చేస్తున్నది.మోడీ ప్రభుత్వ కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాల వల్ల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బ తింటున్నాయని దేశ రైతాంగం ఏడాదికి పైగా చేసిన సమరశీల పోరాట ధాటికి తలొగ్గి కేంద్ర ప్రభుత్వం 3 వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి సంవత్సరం దాటింది. అయినా దొడ్డి దారిన అవే విధానాలను ఏకపక్షంగా అమలు చేస్తున్నది. విదేశీ, స్వదేశీ బహుళజాతి సంస్థల ప్రయోజనాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నది. దేశంలో వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ మోడీ సర్కారుకు పట్టడం లేదు. పేదరికం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం తీవ్ర సమస్యలుగా దేశ ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. దేశంలో బిజెపి పాలన అధ్వాన్నంగా తయారైంది. ప్రపంచ దేశాల ముందు భారతదేశ ప్రతిష్ట మంటగలిసిపోతున్నా స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో మత విద్వేషాన్ని రెచ్చగొడుతున్నదని ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరావు ఐద్వారాష్ట్ర నాయకులు బుగ్గవీటి సరళ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు రమణ బండి పద్మవ్యసాయకార్మికసంఘం జిల్లా అధ్యక్షులు మెరుగుసత్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్. బషీరుద్దీన్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీ. ప్రవీణ్, పి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కుంచనపల్లి బ్రిడ్జ్ కెనాల్ పై నుంచి ఒక బాలికను నీళ్ళలోకి త్రోసి, ఆమె మరణానికి కారణం అయిన నిందితుడిని (సొంత తాత ం నాన్నకి నాన్న)అరెస్ట్ చేసిన తాడేపల్లి పోలీసులు



గుంటూరు జిల్లా పోలీస్... క్రైమ్ న్యూస్ (నేటి శుభోదయ బ్యూరో గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం ): ఈరోజు(04.07.2025) గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ది.01.07.2025 తేదీన తాడేపల్లి పోలీస్ స్టేషన్లో నమోదైన Cr.No.406/2025, U/S 103(1) BNS కేసులో కుంచనపల్లి బ్రిడ్జ కెనాల్ పై నుంచి ఒక బాలికను నీళ్ళలోకి త్రోసి, ఆమె మరణానికి కారణం అయిన నిందితుడిని (సొంత తాత ం నాన్నకి నాన్న)అరెస్ట్ చేసిన తాడేపల్లి పోలీసులు.

నిందితుడు ః కూరపాటి మాధవరావు ఏ బుల్లియ్య, తండ్రి: యోహాన్, వయస్సు: 60 సం రాలు, కులము: మాల, %=%/0 బడేపురం గ్రామము, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా. ది.01.07.2025 తేదీన రాత్రి సుమారు 07:30 గంటల సమయంలో తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంచనపల్లి బ్రిడ్జ్ కెనాల్ పైనుంచి గుర్తుతెలియని అమ్మాయిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తి నీళ్ళలోకి త్రోసి మరణానికి కారణం అయిన వ్యక్తిని పట్టుకొనుటకు కేసు దర్యాప్తులో భాగంగా గుంటూరు జిల్లా యస్.పి శ్రీ యస్. సతీష్ కుమార్ గారి ఆదేశాల మేరకు మంగళగిరి నార్త్ డి.యస్.పి శ్రీ సి. హెచ్ మురళి కృష్ణ గారి పర్యవేక్షణలో తాడేపల్లి సి.ఐ. వి. వీరేంద్ర బాబు గారు, తాడేపల్లి యస్.ఐ లు సిహెచ్ ప్రతాప్ కుమారు, షేక్ ఖాజావలి గార్లు వారి సిబ్బంది హెచ్సి.565, యం.సురేష్ కుమార్, పిసి. 4056, వి.ప్రసాద రావు. పిసి - 4440, డి.రమేష్ గారు కలిసి బృందాలు గా ఏర్పడి నిందితుడి గురించిన ఆనవాళ్లు సేకరించి ముద్దాయిను అరెస్టు చేయడమైనది. ఈ కేసులో మృతురాలు కూరపాటి.హేమగా గుర్తించడం అయినది. మృతురాలు కూరపాటి.హేమ స్వగ్రామం గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, బడేపురం గ్రామము. మృతురాలు పుట్టుకతోనే మూగ మరియు చెవిటి మరియు మానసిక వికలంగురాలు. ఆమె పుట్టగానే తల్లి అనారోగ్యంతో మరణించినది. మృతురాలకి 7 సంవత్సరాల వయస్సు వచ్చేటప్పటికి ఆమె తండ్రి కూరపాటి. రాజా కూడా అనారోగ్యంతో మరణించినాడు. అప్పటినుంచి మృతురాలు తాతయ్య అయిన కూరపాటి మాధవరావు ఏ బుల్లియ్య, మరియు నాయనమ్మ సుమతిలు మృతురాలు భాధ్యత తీసుకొని పెంచుతున్నారు. మృతురాలు తాతయ్య, మృతురాలును గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్లో చూపిస్తూ, వైద్యం చేపిస్తున్నారు. డాక్టర్ లు మృతురాలు మానసిక వ్యాది తగ్గదు అని చెప్పడం జరిగినది. అదే విధంగా 4 సం.రాల క్రితం మృతురాలి నాయనమ్మ అయిన సుమతికి కూడా గుండె ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ మధ్య కాలంలో సుమతి(మృతురాలి నాయనమ్మ)కి షుగరు వ్యాధి కూడా వచ్చి, కుడిచేయి పైన గడ్డలు రాగా వారం రోజుల క్రితం మృతురాలు తాతయ్య ఆమెని గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు చేర్పించి ఆపరేషన్ చేసి, వార్డులో జాయిన్ చేసినాడు. మృతురాలు నాయనమ్మ ప్రస్తుతం గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్లో ఉంటున్నారు. మృతురాలు తాతయ్య మాధవరావు ఏ బుల్లియ్య గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉంటూ తన భార్యని మరియు మానసిక స్థితి సరిగా లేని మృతురాలను చూసుకోలేక మరియు అతని భార్య మరియు అతని మానవరాలు వైద్య ఖర్చులు భరించలేక, మాధవరావు తన మానవరాలను కుంచనపల్లి బకింగ్ హాం కెనాల్ వద్దకు తీసుకొని వెళ్ళి బ్రిడ్జ్ పై నుండి త్రోసి హేమ మరణానికి కారణం అయినాడు. నేరం జరిగిన వెంటనే మృతురాలిని గుర్తిండంలో, నేరస్తుడును 24 గంటలలో గుర్తించి అరెస్ట్ చేయటంలో ప్రతిభ కనపరిచిన తాడేపల్లి సీఐ వీరేంద్ర బాబు , ఎస్ఐ లు ప్రతాప్ కుమార్ , కాజావలి గారిని,పోలీస్ సిబ్బందిని వారికి దిశానిర్దేశం చేసిన నార్త్ డిఎస్పీ శ్రీ మురళీ కృష్ణ గుంటూరు జిల్లా యస్.పి శ్రీ యస్.సతీష్ కుమార్ అభినందించినారు.

# దొరగారి పెత్తనంతో ప్రభుత్వ భూములు

### కలెక్టర్ ఫెన్సింగ్ ఏపిస్తే వీరు తీసి విక్రయాలు జరిపారు

### 59 జీవోతో సొంత వారికే పట్టం కట్టిన వైనం?

### తాసిల్దార్ పనితనంపై పలు ప్రదేశాలలో విమర్శలు

### సర్కార్ స్థలాలు అంటే సారు వారికి చులకనైనా



ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, **(నేటి శుభోదయ):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రెవెన్యూ సంబంధించిన ఆస్తులను కాపాడవలసిన మండల తాసిల్దార్లు అత్యుత్సాహం ప్రదర్శించి ప్రభుత్వ భూములను కనుమరుగయ్యే స్థితికి తీసుకురావటం నియోజకవర్గం లోను సంచలనం సృష్టిస్తుంది. కొందరు అధికారులు విధి నిర్వహణలో భాగంగా ఎక్కడ విధులు నిర్వహిస్తే అట్టి ప్రదేశంలో ఉన్న ప్రభుత్వం భూములపై పెత్తనం చెలాయించి ప్రభుత్వం భూములను విక్రయాలు జరిపించే సందర్భాలు సంతరించుకుంటున్నాయి. జిల్లా కలెక్టర్లు సైతం ఫెన్సింగ్ వంటి రక్షణ కవచాన్ని ఏర్పాటు చేస్తే తాసిల్దార్లు అట్టి ఫెన్సింగ్ ను తొలగించి దర్జాగా విక్రయాలు జరిపించుకున్నారన్న ప్రచారం సైతం నేటికీ అట్టి ప్రాంతాల్లో జోరుగా ప్రచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. కొందరి అధికారులు పాల్వంచ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర్లు కు 58. 59, జీవోతో ప్రభుత్వం భూమిని సైతం రెగ్యులేషన్స్ జరిపించి యదేచ్ఛగా రిజిస్ట్రేషన్ కొనసాగించి సొంత వారికి కట్టబెట్టిన సంఘటనలు లేకపోలేదు. ఇటువంటి తాసిల్దారు పనితనంపై ఆయా ప్రాంతంలో భారీ స్థాయిలో నేటికీ విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. సారువారికి సర్కారు భూములు అంటే చులకన ఎక్కువే అన్నట్లుగా ఉండటంతో ముడుపులు గట్టిగానే మూడుతున్నట్లు ప్రచారం సైతం భారీగానే కొనసాగినట్లు విశ్వసనీయ సమాచారం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని ఓ రెవెన్యూ కార్యాలయంలోని గిరిదావర్ కి బాస్ అయినవారు ఇటువంటి ఘనకారాలు చేశారంటే ఇప్పటికీ ఆయా ప్రాంతంలో వారి పేరు మారుపోవుతుందని ప్రచారం సైతం భారీగా కొనసాగుతుంది.

### గత కొంత కాలంలో పాల్వంచ, శ్రీనివాస కాలనీ భారీ కుంభకోణమేనా

నియోజకవర్గంలోని దమ్మపేట మండలంలో పనిచేస్తున్న సర్కార్ అధికారి గత కొంతకాలం క్రితం పాల్వంచ, శ్రీనివాసపురంలోని తాసిల్దార్ గా విధులు నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం అట్టు సందర్భంలో అప్పటి జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించిన రంజిత్ కుమార్ సమయంలో ఓ అధికారి అయిన స్వామి 444 సర్వే నెంబర్ భూమిలో కొంత భూమికి (ఫెన్సింగ్) రక్షణ కవచం ఏర్పాటు చేసినట్లు విశ్వసనీయ సమాచారం తదుపరి నవీన్ కుమార్ శర్మ అనే డిప్యూటీ తాసిల్దార్ అట్ట భూమిని కాపాడుతున్న సమయంలో దొరగారు తాసిల్దార్ బాధితులు రావటంతో పాల్వంచలో అడుగుపెట్టడం 444 సర్వే నెంబర్ లో అందరు అధికారులు కాపాడుతున్న భూమిని యదేచ్ఛగా విక్రయాలు జరిపి భారీ స్థాయిలో కాసులను కూడబెట్టుకున్నట్లు నేటికీ ఆ ప్రాంతంలో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతూనే ఉన్నాయి.

### 59 జీవోతో రెగ్యులేషన్స్ చేసి సొంత వారికే కట్టబెట్టిన ఘనత వారికే సొంతం

ప్రభుత్వం భూములపై బాధ్యత కలిగిన అధికారి 59 జీవోతో 444 సర్వే నెంబర్ లో సుమారు సొంతవారికి 500 గజాల భూమిని కొత్తగూడెం సబ్ రిజిస్టార్ కార్యాలయంలో క్రమబద్ధీకరణ జరిపించి సొంత బంధువులకు కట్టబెట్టిన ఘనత వారికే సొంతం అన్నట్లుగా నేటికీ పలు ప్రభుత్వ కార్యాలయాల్లో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి ప్రభుత్వం భూములపై బాధ్యత కలిగిన తాసిల్దార్ లే ఇటువంటి కబ్జాలకు పాల్పడితే సామాన్య ప్రజలు పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించే స్థాయికి ఉందని దొరవారి పనితనం అంత డొల్లే అన్నట్లుగా సారు వారు నడుచుకుంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి 2022- 23 సంవత్సరం నందు దొరవారు పనిచేసిన ప్రదేశాలలో భారీ అక్రమాలపై విచారణ చేపట్టాలని అలాగే పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస్ కాలనీ సమీపంలో 444 సర్వే నెంబర్ పై విచారణ కొనసాగిస్తే భారీ అక్రమాలు బయటపడే అవకాశం ఉంటుందని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.